Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 | సంచిక : 3 | గురువారం | ఏప్రిల్ 2, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 15 | Issue No : 3 | Thursday | 2 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# అమరావతిని అంగుళం కూడా కదల్చలేరు

- పార్లమెంటులో బిల్లుపై స్పందించిన సీఎం
- చేనేతలకు అండగా దండగా ప్రజా ప్రభుత్వం
- రాష్ట్రంలో 5 చోట్ల హ్యాండ్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు
- సుపరిపాలనా మహాయజ్ఞాన్ని అడ్డుకుంటే సహించేది లేదు
- రాష్ట్రంలో కొందరు చేసేవి హిట్ అండ్ రన్ నేర రాజకీయాలు
- నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక అమరావతే ఏకైక రాజధాని అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎవరూ అంగుళం కూడా రాజధానిని కదల్చలేరని ఆయన అన్నారు. అమ రావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి... ప్రజావేదిక సభలో ప్రసంగించారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని.. లోక్‌సభలో చట్టబద్ధత బిల్లుకు ఆమోదం పొందటం ఆంధ్రులకు దక్కిన గౌరవమని సీఎం అన్నారు.

2 పేజీలో..





## ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ : ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. ఈ కేసుకు సంబంధించి ఇడి సమన్లు జారీ చేసినా కేజ్రీవాల్ విచారణకు హాజరు కాలేదు. దీంతో ట్రయల్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. కేజ్రీవాల్‌ని నిర్దోషిగా ప్రకటించడాన్ని ఇడి సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. బుధవారం ఇడి పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీచేసింది.కాగా, ఇడి పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. న్యాయవాది జొహెబ్ హుస్సేన్ ఇడి తరపున వాదనలు వినిపించారు.

- మిగతా 2లో..

## అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా

**అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అసోంలో పర్యటించిన ప్రధాని మోదీ**

- తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ
- తేయాకు తోటను సందర్శించి మహిళా కార్మికులతో కలిసి ఆకులు కోసిన వైనం
- గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరు
- రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని వ్యాఖ్యలు



2 పేజీలో..

**గోగముఖ్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసోంలోని దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. పలువురు కార్మికులు మోదీతో సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. మోదీ రాక నేపథ్యంలో గిరిజన కార్మికులు సంప్రదాయ నృత్యంతో ఆయనకు స్వాగతం పలికారు.

**బహిరంగ సభలో రాహుల్ గాంధీపై విమర్శలు :** అసోం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

## ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. బుధవారం పార్లమెంట్ సమావేశంలో బిల్లుపై దాదాపు రెండు గంటల పాటు చర్చ జరిగింది.

- మిగతా 2లో..



## మూడుముక్కలాటతో అమరావతికి ద్రోహం

**జగన్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి పెమ్మసాని**

న్యూఢిల్లీ : అమరావతి అంటే తనకు ఎమోషన్ అని.. అందుకే తెలుగులో మాట్లాడతున్నాని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. లోక్‌సభలో అమరావతి బిల్లుపై చర్చలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. బిల్లుపై మాట్లాడటం అమరావతి బిడ్డగా గర్విస్తున్నట్లు తెలిపారు. అమరావతి రైతులకు, మహిళలకు కేంద్రమంత్రి అభినందనలు తెలియజేశారు. రూపాయి ఖర్చు లేకుండా వేల ఎకరాలు అమరావతి కోసం సమీకరించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబుపై ప్రజలు పెట్టుకున్న నమ్మకమే అమరావతి అని వెల్లడించారు. అధికార వికేంద్రీకరణ పేరుతో వైసీపీ మూడు ముక్కలాట ఆడిందని కేంద్ర మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల విలువైన కాలాన్ని వృథా చేసిందన్నారు.

- మిగతా 2లో..

## అమరావతిపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

**శాసనసభలో అమరావతిపై తీర్మానం ఒక డ్రామా**

- చంద్రబాబు దృష్టిలో పాలన అంటే దోపిడీ, అవినీతి
- బాబు సీఎంగా ఉండటం ఏపీ ప్రజల దురదృష్టం
- మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : అమరావతిపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని వైసిపి అధినేత జగన్ కోరారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో వైఎస్.జగన్ మీడియాతో మాట్లాడుతూ .. 'శాసనసభలో అమరావతిపై తీర్మానం ఒక డ్రామా. రాజధానిపై అసెంబ్లీలో తీర్మానం అవసరం లేదని స్వయంగా మంత్రి పార్థసారథి చెప్పారు. రాజ్యాంగంలో ఎక్కడా రాజధాని అనే పదం లేదు. చంద్రబాబు దృష్టిలో పాలన అంటే దోపిడీ, అవినీతి. చంద్రబాబు సీఎంగా ఉండటం ఏపీ ప్రజల దురదృష్టం. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాజధానులను కేంద్రం నిర్ణయించలేదు.

- మిగతా 2లో..





## ఒంటిమిట్టలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

**శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండరాముడు**

ప్రజాభూమి ప్రతినిధి, ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలం కారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి

- మిగతా 2లో..

## తమిళనాడులో కుల ఘర్షణలు లేవు..

**బిజెపి పాలిత రాష్ట్రాల్లోలాగా మత అల్లర్లు లేవు : స్టాలిన్**



తిరుచిరాపల్లి : తమిళనాడులో ఈ నెల 23న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారాలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా డిఎంకె, ఎన్‌డిఎ కూటమి మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో బుధవారం తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎం.కె స్టాలిన్ తిరుచిరాపల్లి జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో బిజెపిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

- మిగతా 2లో..

## చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం

- ఉచిత విద్యుత్‌తో తీరనున్న కష్టాలు
- ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పోస్ట్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిం చింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం కలిగిం చడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాల్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్ని స్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు.

2 లో..



## దేశవ్యాప్తంగా నేటి నుండి జనగణన

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అతిపెద్దదైన జనగణనను దేశవ్యాప్తంగా కేంద్రం బుధవారం ప్రారంభించింది. సుమారు 30లక్షలకు పైగా అధికారులు ఈ సర్వేలో పాల్గొననున్నారు. కొవిడ్ మహమ్మారి కారణంగా పాక్షికంగా వాయిదా పడిన జనగణన, బుధవారం ప్రారంభమై వచ్చే ఏడాది మార్చి 31నాటికి ముగియనుంది. జనగణనలో మొదటి దశలో సిబ్బంది సుమారు నెలరోజుల పాటు ఇంటింటి సర్వే ద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. గృహ లభ్యత, నివాసపరిస్థితులను నమోదు చేస్తారు. వ్యక్తిగత సర్వేల ద్వారా, ఆన్‌లైన్‌లో సమాచారాన్ని సేకరిస్తారు. నివాసితులు మొబైల్ అప్లికేషన్‌ను వినియోగించేందుకు అనుమతిస్తారు. సెప్టెంబర్‌లో రెండవ దశ జనగణన చేపట్టనున్నారు. ఈ దశలో మతం, కులం సహా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితికి సంబంధించి వివరణాత్మక సమాచారం సేకరించనున్నారు.



ప్రజాభూమి
గురువారం, ఏప్రిల్ 2, 2026


# సంపాదకీయం

## ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల !



పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి, అప్పడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమురు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా- ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావం తులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండడు.

# అమరావతిని అంగుళం కూడా కదల్చలేరు



బిల్లు ఆమోదంతో అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని తెలిపారు. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి.. ఈ బిల్లుకు మద్దతు పలికిన పార్టీలకు రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. గత పాలకులు మూడు ముక్కలాటతో విధ్వంసం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆక్షేపించారు. రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం పెడితే కనీసం శాసనసభ సమావేశాలకు కూడా ఆ పార్టీ హాజరు కాలేదన్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానమని, ఏడారి అని, ముంపు ప్రాంతమని ఎగతాళి చేసి ఆనందించారని సీఎం ఆరోపించారు.

**సంక్షేమానికి పెద్దపీట**

ప్రతీ నెలా మొదటి తేదీన పేదల సేవలో ద్వారా పెద్ద ఎత్తున సంక్షేమం చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతా పేదల సేవలో ఉంటున్నామని తెలిపారు. ప్రతీ నెలా రూ.2,750 కోట్లను పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్న ప్రభుత్వం ఏపీనే అని సీఎం వివరించారు. పొరుగున తమిళనాడులో కేవలం రూ. వెయ్యి మాత్రమే పెన్షన్ గా ఇస్తున్నారని అన్నారు. ప్రజలపై ఉన్న అభిమానం తోనే పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల్ని చేయగలుగుతున్నామని సీఎం వివరించారు. గత ఏడాది జూన్ లో తల్లికి వందనం కింద ఆర్ధిక సహకారం అందించామని.. ఈ ఏడాది జూన్ లోనూ తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. దీపం 2.0 కింద ఏడాదికి 3 ఉచిత సిలెండర్లను ఇస్తున్నామని త్వరలోనే ప్రతీ ఇంటికీ పైప్ ద్వారా గ్యాస్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. దీని కోసం ఏడాదికి రూ.2400 సబ్సీడిని కూడా వినియోగదారుల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్సుగా రూ.1300 కోట్లను ఇచ్చిందని గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 25 వేల కుటుంబాల్ని దత్తత తీసుకునేందుకు అదానీ ట్రస్టు కూడా ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

**జువ్వలదిన్నెపై దుష్ప్రచారం**

ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పాతచెరువుకు సోమశిల కాలువ నుంచి నీటిని తరలించేందుకు రూ.34 కోట్లతో పనులు చేపడతామని దీనిపై తక్షణం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ ఏడాది అక్టోబరు నాటికి చెరువును నింపుతామని భరోసా ఇచ్చారు. నీటి భద్రత కోసం స్థానిక వింజమూరు ప్రజలు వేసిన ఒక్క అడుగుకు ప్రజా ప్రభుత్వం వంద అడుగులు ముందుకు వేసి తోడుగా నిలబడుతుందన్నారు. రూ.70 లక్షల వ్యయంతో చెరువును పునరుద్ధరణకు తీసుకున్న చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. నీటి సంరక్షణ కోసం ప్రజలు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని .. రామాయపట్నం పోర్టు, దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ సెంటర్ తో పాటు రక్షణ పరికరాలు, మానవ రహిత విమానాలు తయారవుతాయని .. ఇఫ్కో సెజ్ లో ఏర్పాటు కానున్న సౌర ఫలకాల తయారీ సహా వేర్వేరు పరిశ్రమల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని 2018 లోనే కేంద్రానికి లేఖ రాసి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రూ.285 కోట్లతో దీని నిర్మాణం చేపట్టామని.. దీనిని వక్రీకరించి కొందరు హిట్ అండ్ రన్ నేరాల రాజకీయం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. 2019–24 మధ్య జరిగిన అరాచక, విధ్వంస పాలన కొనసాగిందని అలాంటి వ్యక్తిని తన జీవితంలో చూడలేదని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎవరూ మత్స్యకారులకు అన్యాయం చేసే పరిస్థితి ఉండదన్నారు. తమిళనాడు నుంచి వచ్చే మత్స్యకారులు ఎవరూ మన జలాల్లో చేపల వేట చేయకుండా నిఘా పెట్టాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లను సీఎం వేదిక నుంచి ఆదేశించారు.

**నేతన్నలకు వెన్నుదన్నుగా ఉచిత విద్యుత్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఇవాల్టి నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. 93 వేల చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకూ, 11,488 పవర్ లూమ్ లకు 500 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ అందిస్తామని తెలిపారు. దీని కోసం మొత్తం 153 కోట్లను వ్యయం చేస్తున్నామని.. ఉచిత విద్యుత్ పథకం వల్ల ఒక్కో చేనేత కుటుంబానికి వేల రూపాయల మేర ఆదా అవుతుందన్నారు. నేతన్న సంక్షేమానికి.. వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. చేనేతల సంక్షేమం కోసం రూ.5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేశామని.. 55 ఏళ్లకే పెన్షన్ కూడా అందిస్తున్నట్టు తెలిపారు. నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ పథకం కింద 5 చోట్ల హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభించబోతున్నట్టు సీఎం ప్రకటించారు. అనంతరం లబ్దిదారులకు ఉచిత విద్యుత్ సరఫరా ధృవపత్రాలను అందించారు. 21 నెలల్లో 5.5 లక్షల గృహప్రవేశాలు చేయించామని.. డిసెంబరు లోగా 4.5 లక్షల ఇళ్లలో ప్రవేశించేలా నిర్మాణాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజలందరికీ పౌరసేవలు మెరుగ్గా అందించటంతో పాటు వాటిపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్నామని తెలిపారు. పౌరసేవలు సరిగా అందకపోయినా.. మౌలిక సదుపాయాలు కల్పించకపోయినా ఆకస్మిక తనిఖీలు చేసి కఠినంగా వ్యవహరిస్తానని సీఎం స్పష్టం చేశారు. సుపరిపాలనా మహాయజ్ఞానికి ఎవరు నష్టం కలిగించినా సహించబోనని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రజావేదిక సమీపంలో సూక్ష్మసేద్యం సహా డ్రోన్ సహకారంతో సేద్యానికి సంబంధించిన స్టాళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదమస్తాన్ రావు, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేశ్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

# తమిళనాడులో కుల ఘర్షణలు లేవు..



ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ఆ జిల్లాలో డిఎంకె తరపున పోటీకి నిలిపిన తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులను ఆయన పరిచయం చేశారు. ఎన్నికల ర్యాలీలో ఓటర్లనుద్దేశించి స్టాలిన్ ప్రసంగించారు. 'తమిళనాడులో కుల ఘర్షణలు లేవు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోగా మత అల్లర్లు లేవు. ఉత్తరప్రదేశ్‌లోలాగా ఇక్కడ మూక హింస లేదు. మణిపూర్‌లోలా నిరంతర అశాంతి లేదు. ఇక్కడ కూడా అలాంటి పరిస్థితులను సృష్టించేందుకు బిజెపి పన్నిన కుట్రలను మేము భగం చేశాము. మా పాలనలో శాంతియుత వాతావరణం, సమర్థవంతమైన పరిపాలన కారణంగానే తమిళనాడులోకి పెట్టుబడులు నిరంతరాయంగా వస్తున్నాయి. దీనికి మద్దతుగా మేము ఒక వివరణాత్మక కార్యాచరణ ప్రణాళికను, ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశాము. నేను చేసిన ప్రకటనలన్నీ రాబోయే రోజుల్లో నేరవేరుస్తాను. మేము చెప్పినట్లే చేస్తాము. చేసేదే చెబుతాము. నేను కరుణానిధి కుమారుడిని.' అని అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న ఎఐఎడిఎంకె తమిళనాడును పతనంవైపు నెట్టింది. బిజెపి తమిళనాడుకు ఎలాంటి నిధులు అందించలేదు. ఎడప్పాడి పళనిస్వామి తన బంధువులకు కాంట్రాక్టులు ఇవ్వటానికే ప్రభుత్వాన్ని నడిపారు అని స్టాలిన్ విమర్శించారు. గత ఐదేళ్లుగా తిరుచిరాపల్లి ప్రజల ప్రయోజనం కోసం రూ. 26 వేల కోట్ల విలువైన సంక్షేమ పథకాలను అమలు చేశాము. అందుకే సముచితమైన విశ్వాసంతో మీ ఓటును అభ్యర్థిస్తున్నాను. మా పథకాన్ని చూసి ఇతర రాష్ట్రాలు కూడా మహిళా హక్కుల భత్యం వంటి పథకాలను అమలు చేయడం ప్రారంభించాయి. మేము విద్యార్థుల కోసం అల్పాహార పథకాన్ని కూడా అందిస్తున్నాము. విద్యార్థులకోసం ప్రవేశపెట్టిన నాన్ ముధల్వన్ పథకం కూడా విజయవంతంగా అమలవుతోంది. ఈ ఎన్నికల్లో డిఎంకె, దాని మిత్రపక్షాల అభ్యర్థులందరికీ మద్దతు ఇవ్వాలని ఆయన ఓటర్లను కోరారు. గత ఎన్నికల్లో తిరుచిరాపల్లిలో డిఎంకె క్లీన్‌స్వీప్ సాధించింది. ఈసారి కూడా ప్రజలు అదే తీర్పును పునరావృతం చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. మునుపటి విజయం వల్ల జిల్లాకు ఇద్దరు మంత్రులు లభించారని ఆయన ప్రస్తావించారు.

# అమరావతిపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

ఆయా రాష్ట్రాలే రాజధానులను నిర్ణయించుకున్నాయి. ఏడేళ్లు సీఎంగా ఉండి చంద్రబాబు అమరావతిలో చేసిందేమిటి ?. భూములిచ్చిన రైతుల హామీలు నెరవేర్చారా?. అమరావతిని ఎందుకు పెంచుకుంటూ పోతున్నారు ?. రోడ్లు, డ్రైనేజీలకే ఎకరానికి రూ.2 కోట్లు అవుతుందని చంద్రబాబు లెక్కలే చెబుతున్నాయి. ఆ లెక్కన లక్ష ఎకరాలకు 2 లక్షల కోట్లు రూపాయలు కావాలి. రూ. 2 లక్షల కోట్లు ఎక్కడి నుంచి వస్తాయి ?. ఈ 2 లక్షల కోట్లు రూపాయలు ఇంకా పెరుగుతూనే పోతాయి. 2019కి ముందు మాస్టర్ ప్లాన్‌ను ఎందుకు మారుస్తున్నారు. ఒకప్పుడు వరల్డ్ క్లాస్ సిటీ అని చంద్రబాబు ఊదరగొట్టారు. ఇప్పుడు మున్సిపాలిటీగా మిగిలిపోతుందని ఎందుకు అంటున్నారు. చదరపు అడుగుకు 11వేల నుంచి 14వేలు అవుతుందని చెబుతున్నారు. ఐదున్నర గంటల చర్చలో అమరావతిపై ఏం చెప్పారు ?. రాజధాని పేరుతో పట్టపగలే దోపిడీ చేస్తున్నారు. దోపిడీని డైవర్ట్ చేసేందుకు చంద్రబాబు డ్రామాలు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వైఎస్సార్‌సీపీ వ్యతిరేకం కాదు. చట్టసభల్లో భాగమైన కౌన్సిల్‌లో చర్చ లేదు. కౌన్సిల్ సభ్యులు అవినీతిని బయటపెడతారని బాబు భయం. సభలు చట్టాలు చేస్తాయి. సవరణలూ చేయగలుగుతాయి ' అని జగన్ అన్నారు.

# ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం

కూటమికి చెందిన టీడీపీ, బీజేపీ, జనసేన సభ్యులతోపాటు వైసీపీ సభ్యులు మినహా ఇతర పార్టీలకు చెందిన సభ్యులు మద్దతు పలికారు. దీంతో అత్యధిక సభ్యుల మద్దతు ప్రకారం చైర్మన్ ఆమోదం తెలుపడంతో సభ్యులు హర్షధ్వనాలు వ్యక్తం చేశారు. గురువారం రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టనున్నారు. ఈ సందర్భంగా వైసీపీ సభ్యులు ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రస్తుత స్థితిలో ఉన్న బిల్లుకు తాము వ్యతిరేకమని వైసీపీ పార్లమెంట్ సభ్యుడు మిథున్‌రెడ్డి తెలిపారు. రాజధానిని ఎప్పటివరకు నిర్మిస్తారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదని పేర్కొన్నారు. రైతుల వద్ద నుంచి సుమారు 54 వేల ఎకరాలు సేకరించారని వెల్లడించారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీకి కొత్త రాజధాని అవసరం ఏర్పడిందని బీజేపీ సభ్యురాలు పురందరేశ్వరి అన్నారు. రాజధాని నిర్మాణానికి నాడు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో రాజధాని అంశం అస్థిరత ఏర్పడిందని పేర్కొన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు తమ భూములను ఇచ్చేందుకు ముందుకు వచ్చారని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని స్పష్టం చేశారు.

# మూడుముక్కలాటతో అమరావతికి ద్రోహం



ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితిని వైసీపీ సృష్టించిందని మండిపడ్డారు. రైతుల కన్నీళ్లే ఈ చట్టానికి పునాదిగా మారాయన్నారు. రాష్ట్రంలో రాజకీయ అస్థిరత్వం ఉంటే పెట్టుబడులు రావని తెలిపారు. రాజధాని నిర్ణయం.. మార్పు.. కేంద్రం పరిధిలోనే ఉంటుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాజధాని లేకుండా ఇన్నేళ్లు రాష్ట్రం గడిపిందన్నారు. చంద్రబాబు ప్రతిపాదించిన అమరావతిని గత వైకాపా ప్రభుత్వం పక్కన పెట్టి మూడుముక్కలాట ఆడిందన్నారు. ఇందువల్ల వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. వారిని నిర్దాక్షిణ్యంగా అణచివేశారని అన్నారు. ఓ రకంగా ఇది సుదినమని అన్నారు.

# ఒంటిమిట్టలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేది శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఇకపోతే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం రాత్రి గరుడ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 నుండి వాహనసేవ వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారి ని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. గరుత్మంతుడు శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా,



వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడసేవ విశిష్టమైనది. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈఓలు ప్రశాంతి, శివప్రసాద్, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని నిపుణులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ తన సందేశంలో గతాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. 2017లో నేతన్నలు తమ సమస్యలు వివరించినప్పుడు తనకు తీవ్రంగా బాధ కలిగిందని తెలిపారు. అప్పటినుంచే చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు. వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన పిలుపు యువతలో మంచి స్పందన తెచ్చిందని పేర్కొన్నారు. అలాగే నివార్ తుపాను సమయంలో వెంకటగిరి ప్రాంతంలో చేనేత మగ్గాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి బాధపడ్డానని, అప్పుడు ఇచ్చిన భరోసాను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ది పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా

అసోంలో బీజేపీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని ఎద్దేవా చేశారు. అసోం మాజీ సీఎం శర్బానంద సోనోవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. అసోంలో ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చారు.

# ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చినా ఆయన తరఫున ఎవరూ హాజరుకాలేదని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించడం ద్వారా ట్రయల్ కోర్టు తీవ్రమైన తప్పిదం చేసిందని వాదించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద జారీ చేసిన సమన్లు ఆయనకు అందినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం.. కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. అలాగే ట్రయల్ కోర్టు రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. గతంలో పీఎంఎల్ఏ సెక్షన్ 50 కింద ఈడీ జారీ చేసిన ఐదు సమన్లను కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఈడీ రౌస్ అవెన్యూ కోర్టులో ఫిర్యాదు చేసింది. అయితే ఈ ఫిర్యాదులను విచారించిన అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పరాస్ దలాల్.. కేజ్రీవాల్‌పై విచారణ కొనసాగించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ ఆయనను నిర్దోషిగా ప్రకటించారు. ఈ తీర్పును ఇప్పుడు ఈడీ హైకోర్టులో సవాలు చేసింది.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

గురువారం, ఏప్రిల్ 02, 2026



# దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం

## మంత్రి కొల్లు రవీంద్ర


ప్రజాభూమి, మచిలీపట్నం జిల్లా బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోనీ 63 లక్షల మంది పేద ప్రజలకు 35 వేల కోట్ల రూపాయల మేరకు పింఛన్లు పంపిణీ చేసి ఏ ఒక్కరూ పస్తులు ఉండకుండా ఆదుకుంటుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర మంత్రి నగరంలోని 26 వ డివిజన్ జవహర్ పేట టెక్కీ లో పర్యటించి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.డివిజన్లోని ప్రజలతో మంత్రి మమేకమై వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో నడవలేని స్థితిలో ఉన్న ఎండి ముక్తియార్న్ (68) మంత్రి పరామర్శించగా తనకు పింఛను రావడంలేదని తెలియజేయగా దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కొందరు మహిళలు తమ ప్రాంతంలో ఉన్న బోరు పనిచేయక నీటికి ఇబ్బందిగా ఉందని మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే మంత్రి స్పందిస్తూ బోరును బాగు చేయించాలని మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా 63 లక్షల మంది పేద ప్రజలకు పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు. కృష్ణాజిల్లాలో 2.30 లక్షల మందికి, మచిలీపట్నం నియోజకవర్గంలో 30 వేల మంది పేద ప్రజలకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆ ప్రకారం సంవత్సరానికి రాష్ట్రంలో 35 వేల కోట్ల రూపాయలు కేవలం పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నామన్నారు. పింఛన్లు పంపిణీ చేస్తుంటే లబ్ధిదారుల కళ్ళల్లో ఎంతో ఆనందం కనిపిస్తుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీని క్రమం తప్పకుండా పింఛను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఒకటో తేదీన సెలవు దినం అయితే ఆ ముందు రోజే పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు పస్తులు ఉండరాదనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకుంటుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా 60 నుంచి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోందన్నారు.దేశంలో ఏ రాష్ట్రం చూసినా కేవలం



1000 రూపాయలు లోపు మాత్రమే పింఛను ఇస్తున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా లెక్క చేయక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతతో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం క్రమం తప్పకుండా ప్రతి నెల 1వ తేదీనే పెద్ద ఎత్తున పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్,, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు వెంకటస్వామి, సూరిబాబు, అనిల్, కాజా తదితర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# బాబా ప్రశాంతి నిలయంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు





### భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు ను పురస్కరించుకొని శ్రీ ఈశ్వర పుత్ర భక్త బృందం వారి ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట లో సాయిబాబా ప్రశాంత నిలయంలో అయ్యప్ప స్వామి వారి పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు ఈశ్వర పుత్ర భక్త బృందం గురుస్వామి కామరాజ్ హరీష్ కుమార్ ఆచారి మరియు బాబా ప్రశాంత నిలయం నిర్వాహకులు భోగవల్లి పృథ్వీ సాయి కుమార్ పూజ కైంకర్యాలు నిర్వహించగా అయ్యప్ప భక్తులు అభిషేక కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి నామస్మరణతో కనులవిందుగా అభిషేక కార్యక్రమం కొనసాగించారు.అనంతరం అష్టోత్తర పూజలునిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేసి భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరీష్ గురుస్వామి మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా సాయిబాబా ప్రశాంత నిలయంలో అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు అర్చన కార్యక్రమం నిర్వహించి భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల వితరణ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సత్తిరాజు,శ్రీనివాసన్,నాగోతి సాయి కుమార్,సాయి హర్ష,బబ్లు,పవన్ శ్రీ కళ్యాన్,జగదీష్,మరియు ఈశ్వర పుత్ర భక్త బృందం సభ్యులు,సాయిబాబా ప్రశాంత నిలయం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ ఉచిత విద్యుత్ పథకం నేతన్నలకు భరోసా

## మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్ పథకం నేతన్నల ఆర్థిక భరోసాకు ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం మంత్రివర్యులు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ లతో కలిసి నగరంలోని 29వ డివిజన్ చింతగుంటపాలెంలో పర్యటించి 5 మంది చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మంత్రి స్వయంగా మగ్గం గుంతలో కూర్చుని మగ్గం నేయడం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ధ్రువీకరణ పత్రాలు అందుకున్న వారిలో పృధ్వి వెంకటేశ్వరరావు, ఎర్ర రామలింగేశ్వర రావు, ఆకురాత సులోచన, భూసం లత, ఉమ్మటి మహేశ్వర రావు ఉన్నారు.మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.చేనేత, మరమగ్గాల రంగాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు,మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించిందన్నారు. 93 వేల చేనేత కార్మిక కుటుంబాలు, 11,488 మరమగ్గాల యూనిట్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోం దన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 150 కోట్ల రూపాయల మేరకు ఖర్చు భరిస్తోందన్నారు. ఒక్కో చేనేత కుటుంబానికి నెలకు 780 రూపాయల మేరకు విద్యుత్ శాఖ బిల్లు కలిసి వస్తోందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలోనీ చింతగుంటపాలెం, గొడుగుపేటలలో 122 చేనేత కుటుంబాలు ఉన్నాయని, చిన్నాపురంలో మరో 160 చేనేత కుటుంబాలు ఉన్నాయన్నారు.చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛను మంజూరు చేస్తున్నామన్నారుతమ ప్రభుత్వం 2014-19 లో 100 కోట్ల రూపాయల మేరకు రుణాలను మాఫీ చేసి చేనేత సంఘాల ఆర్థిక బలోపేతానికి కృషి చేసిందన్నారు.అంతేకాకుండా చేనేత వస్త్రాల నిల్వలు ఉండడంతో ప్రత్యేక తగ్గింపు ధరలతో ఆప్కో ద్వారా కొనుగోలు చేసి ఆదుకోవడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం రంగులు, వర్క్ షెడ్డు వంటి వాటికి ఆర్థిక సహాయం గతంలో అందించేదని, గత ప్రభుత్వ కాలంలో అవన్నీ కనుమరుగయ్యాయని,వాటిని దశలవారీగా పునరుద్ధరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనంతరం మంత్రి ప్రభుత్వం ఎలా ఉందని ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లు బస్సు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం తదితర పథకాల ఎలా ఉన్నాయని ప్రజలను కోరగా అందరూ బాగున్నాయని చెప్పడం చెప్పుకోదగ్గ విశేషం. ఒక మహిళ తనకు గ్యాస్ డబ్బులు రాలేదని చెప్పడంతో వెంటనే మంత్రి స్పందించి ఆమెకు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తూ వెంటనే వారి బ్యాంకు ఖాతాను అనుసంధానం అయ్యేలా చూడాలని మునిసిపల్ అధికారులకు సూచించారు.ఆర్ టి సి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ చేనేత వృత్తినే నమ్ముకుని చాలామంది కొనసాగుతున్నారన్నారు. వారి శ్రమను గౌరవించి వారి కుటుంబాలను బలోపేతం చేసి వస్త్ర రంగాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, చేనేత శాఖ అభివృద్ధి అధికారులు రామయ్య, లోకేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు వెంకటస్వామి, సత్యనారాయణ, నారాయణ, ఖాజా తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.



# నందిగామలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ 2026 కింద చలివేంద్రం ప్రారంభం

### ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సదుపాయం

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాభూమి నందిగామ :



నందిగామ పురపాలక సంఘం ఆధ్వర్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ 2026 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని , ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉండే నేపథ్యంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చలివేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రయాణికులు, కార్మికులు, సాధారణ ప్రజలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.పురపాలక సంఘం ద్వారా పట్టణంలోని ముఖ్య ప్రదేశాల్లో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, వార్డు సభ్యులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజా నాయకుడు నడకుదిటి నరసింహరావు

**ఘనంగా నడకుదుటి నరసింహారావు పంచమ వర్ధంతి**

**జీవితాంతం ప్రజలకు ఏదో ఒకటి చేయాలని తపించారు**

**మత్స్యకార పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఆయన ఘనతే**

**మచిలీపట్నం అభివృద్ధికి గుర్తుగా హార్బర్‌కు నరసింహ రావు పేరు హర్షణీయం**

**టీడీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నరసింహారావు వర్ధంతి కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

సామాన్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు నడకుదిటి నరసింహారావు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన నరసింహారావు వర్ధంతి కార్యక్రమంలో అంజలి ఘటించారు. ఎన్నో అవమానాలు, ఒడిదొడుకులు ఎదుర్కొని నిత్యం శ్రమించి ఎదిగారు. అర్బన్ బ్యాంకు ఛైర్మన్ స్థాయిలో నరసింహారావు గారు చేసిన నిస్వార్థ సేవలను గుర్తించి ఎమ్మెల్యేగా సీటు ఇచ్చి మంత్రిగా చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి మత్స్యకారుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారన్నారు. మత్స్యకార పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్స్, బీసీ రెసిడెన్సియల్ హాస్టల్స్ ఆయన ఘనతే అన్నారు .మత్స్యకారుల పడవలకు డీజిల్ సబ్సిడీ నరసింహారావు పోరాట ఫలితమన్నారు. అదే సమయంలో వేటకు వెళ్లే పడవలకు శాటిలైట్ అనుసంధానం చేయాలని ప్రతిపాదించారు.నియోజకవర్గంలో సీసీ రోడ్లు, భారత్ సాల్ట్ పరిశ్రమ, ఇళ్ల స్థలాలు కేటాయించి అభివృద్ధికి తోడుగా నిలిచారు. అదే సమయంలో డ్రైవర్స్ కాలనీ, రుద్రవరంలో అనేక కాలనీలు నిర్మించిన ఘనత నరసింహారావుదే అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మచిలీపట్నం హార్బర్‌కు నరసింహారావు పేరు పెట్టడం గర్వంగా ఉందన్నారు.వీలైనంత త్వరగా హార్బర్ పనులు పూర్తి చేసి అక్కడ నరసింహారావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామన్నారు.నరసింహారావు స్ఫూర్తితోనే నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్, బందరు పోర్టు వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. తీర ప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు పంపించామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపి నరసింహారావు ఆశయాలను సాకారం చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ మాట్లాడుతూ మనం సంపాదించిన ప్రతి రూపాయిలో కొంత ప్రజల కోసం కేటాయించాలని నాన్న నేర్పించారు. ఆయన స్ఫూర్తితోనే అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు .అందరికీగౌరవం కలిగేలా అభివృద్ధి పనులు చేయాలనే లక్ష్యంతో నిరంతరం పని చేస్తున్నామన్నారు.మన నాయకుడు చంద్రబాబు నాయుడు తో ఉంటున్నందుకు మనమంతా గర్వపడాలన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారంతా కూడా సీనియర్లతో కలిసి పని చేసినపుడే విజయం సాధించగలం అన్నారు.ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు , కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పామర్రు అయ్యప్పసన్నిధి లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు

పామర్రు, ప్రజా భూమి ప్రతినిధి

పామర్రు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ హరిహర పుత్రుడుఅయ్యప్ప స్వామి వారి కి జన్మదిన వేడుక ను పురస్కరించుకొని గురు స్వామి లు ప్రధాన అర్చకులు భీష్మ కుమార్, దివి నారాయణాచార్యులు, మాధవచార్యులు, ఆధ్వర్యంలో లోఅయ్యప్ప స్వామి వారి పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలునిర్వహించారు. ఉభయ దాతలతోపాటు,అయ్యప్ప భక్తులు ప్రత్యేక హోమం,అభిషేక కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి నామస్మరణతో కనులవిందుగా హోమఅభిషేక కార్యక్రమం కొనసాగించారు.అనంతరం అష్టోత్తరపూజలునిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణి చేశారు .ఈ సందర్భంగా సాయి బాబు గురుస్వామి మాట్లాడుతూ,అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు అర్చన కార్యక్రమం నిర్వహించి భక్తులకుతీర్థ ప్రసాదాలు వితరణ చేయడం జరిగు తు ందన్నారు.



పామర్రు లో అయ్యప్ప స్వామి వారి కి కేరళ సంప్రదాయ పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి గణపతి హోమం అభిషేకాలు నిర్వహిస్తున్న దంపతులు..



ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు తాడిశెట్టి సాంబశివరావు, కాకర్ల శివశంకర్, బొగ్గరపు శ్రీనివాసరావు రమాదేవి దంపతులు నారా శీను స్వామి,నిలయ నిర్మాణ దాతలైన తాడిశెట్టి పూర్ణయ్య వెంకటేశ్వరమ్మ గార్ల తనయుడు కీర్తిశేషులునాగేశ్వరరావు (పాము)కుటుంబ వంశస్తులుతో పాటు, అల్లం శెట్టి పవన్, తాడిశెట్టిటోని సౌమ్యప్రియ, చక్రీకవల్లి, సుధీర్ దంపతులు, హోమ నిర్వాహకులు ప్రత్యేక పూజలు జరిపించిన ప్రధానఉ భ యదాతలైన హోటల్ భరత్ కుటుంబ సభ్యులు, ఆలయ క్షేత్ర పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావు, రాజులపాటి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం నగరంలో పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లోని 7 మరియు 9వ డివిజన్ లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పింఛన్లు పంపిణీ అనంతరం అవే డివిజన్లోని పలు ప్రాంతాలకు వెళ్లి చెత్త సేకరణకు ప్రతిరోజు వస్తున్నారా లేదా డ్రైనేజీ పొడుగు తీస్తున్నారా లేదా అని పారిశుధ్య నిర్వహణ పై అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్.

# పేదల కళ్ళల్లో సంతోషం నింపటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ/ప్రజాభూమి ప్రతినిధి



పేదల కళ్ళల్లో సంతోషం నింపటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అవనిగడ్డలో గ్రామ సచివాలయం -4 పరిధిలోని ఎస్టీ కాలనీలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందచేశారు. ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధా న్యత ఇస్తూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని పెంచి అందిస్తోందని తెలిపారు. ఒకటో తేదీ సెలవు వస్తే ఒకరోజు ముందే పింఛన్ అందిస్తున్న ఘనత కూట మి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సమర్థవంతమైన అధికార యంత్రాంగంతో కూటమి ప్రభుత్వం ప్రతి నెల విజయవంతంగా పింఛన్లు అందిస్తోందని తెలిపారు. పలు రకాల అనారోగ్యాలతో మంచానికే పరి మి తమైన అభాగ్యులకు రూ.15వేలు పింఛన్ ఇవ్వ టం ద్వారా వారి జీవనానికి భరోసా ఇవ్వటమే కాకుండా, వారికి సపర్యలు చేసే కుటుంబ సభ్యులకు కూడా ఉపశ మనం కలిగేలా ప్రభుత్వం ఉత్తమ నిర్ణయం తీసుకుని పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం : జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్



పామర్రు,( ప్రజాభూమి ప్రతినిధి):

పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం కృష్ణా జిల్లా పామర్రు మండలం జుజ్జువరం గ్రామంలో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తో కలిసి పంపిణీ చేశారు. పేదల అవసరాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని అర్హత గల వారికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మంతను పింఛన్లు అందుకుంటున్న వారి అభిప్రాయాలను మంత్రి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి ఏఎంసీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ సృజన్ ఎమ్మెస్ కే ధనలత, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కొండంత అండ

కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ

మచిలీపట్నం ప్రజా భూమి జిల్లా బ్యూరో



ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కొండంత అండ అని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్య దర్శి గోపు సత్యనారాయణ అన్నారు.మచిలీపట్నం నార్త్ మండలం కానూరు గోకవరం చిరువెళ్ళపాలెం గ్రామాల్లో యన్ టి అర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమములో "గోపు" పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ఆయన ఐదు క్రొత్త పెన్షన్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్షనర్ చనిపోయిన తరువాత భార్యకు ఆధారం కోసం వితంతు పెన్షన్ మరుసటి నెలకే వచ్చేటట్టు కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలు ఇందుకు నిదర్శనమన్నారు. పంచాయతీ సెక్రెటరీ వర ప్రసాద్, రాము, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, సిద్దిరెడ్డి పాండురంగరావు,విజయ్, వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, యుగంధర్ రెడ్డి, చిరువెళ్ళ చిన్నారి, చిరువెళ్ళ సాంబశివరావు, స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

గురువారం 2, ఏప్రిల్ 2026


## సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం.

-ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. 13వ వార్డు, 15వ వార్డు, 24, 25 వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. పింఛనుదారులతో మాట్లాడి వారి ఆరోగ్య, క్షేమ, సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. దేశం మొత్తం మీద అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పరిపాలనకు నిదర్శనం అన్నారు. ప్రతి నెలా సమయానికి పింఛన్లు అందించడం ద్వారా ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగు నింపుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని సత్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, దంగేటి గౌరీ శంకర్, కంచుమర్తి బాబురావు, గడి గోవిందు, వాసంశెట్టి బాల, ఏసుదాసు, గుబ్బల వెంకటరమణ, పదంమూర్తి, వాసంశెట్టి చంద్రశేఖర్, ప్రకాష్, వార్డు నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన మందులతో వినియోగ దారులు మన్ననలు పొందాలి



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

నాణ్యమైన మందులు అమ్మకంతో వినియోగదారుల మన్ననలు పొందే విధంగా వ్యాపార సంస్థలను నిర్వహించాలని టీడీపీ నాయకులు, మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి అన్నారు. తాళ్లపూడి లో వేగేశ్వర పురం కు చెందిన యువకుడు నూతనంగా చేపట్టిన మెడికల్ షాప్ ప్రారంభోత్సవానికి ఆయన విచ్చేసారు. ఈ సందర్భన్గా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. చౌదరితో పాటు ప్రముఖులు స్థానిక నాయకులు కోటారు వెంకట్రావు, సిద్దా దుర్గారావు, యనమదల సుబ్రహ్మణ్యం, నామన పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా మెడికల్ షాప్ జిల్లా సంఘ నాయకులు దొరశ్రీ మెడికల షాప్ యజమాని గణపతి దంపతులు ముఖ్య అతిధులు గా హాజరయ్యారు.

## చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ సతీష్ రావుకు ఘన సత్కారం.

-సేవలను కొనియాడుతూ సన్మానం.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో చేనేత శ్రామికులు, నాయకులు ఆధ్వర్యంలో గ్రిమ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పదవీ కాలం ముగియనున్న సందర్భంగా ఆయనను హసన్ బాద చేనేత సహకార సంఘం కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు. గడిచిన ఐదేళ్లలో సతీష్ రావు గ్రామానికి చేసిన అనేక సేవలను కొనియాడారు . అలాగే అన్ని వర్గాల ప్రజల సమన్వయంతో గ్రామాన్ని ఐక్యంగా ఉంచడంలోను, ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, అనేక సమాజ హిత కార్యక్రమాలు, దేశభక్తి కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర వంటి అనేక కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి అందరికీ ఆదర్శవంతంగా నిలిచారని సర్పంచ్ ని కొనియాడారు. సర్పంచ్ తో పాటు అదే సామాజిక వర్గానికి చెందిన వార్డు సభ్యులు గోళ్ళ పల్లపు పద్మరాజును కూడా ఈసందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు దొంతంశెట్టి సత్యప్రకాశ్, బట్ట శ్రీనువాసు రావు, గొల్ల పల్లపు పద్మరాజు, బట్ట నాగేశ్వరరావు, కాలేపు సుబ్రహ్మణ్యం, గోరు బాబి, త్రిమూర్తులు, వి.వి.ఎస్, బట్ట సూర్యనారాయణ, నాగేశ్వరరావు, రాజు, జాన వీరభోగ వసంతరావు ఓం నమఃశివాయ, తదితర చేనేత నాయకులు, శ్రామికులు తదితరులు పాల్గొన్నారు. తొలుత చేనేత నాయకులు దివంగత దొంతంశెట్టి విరూపాక్షం చిత్ర పటానికి సర్పంచ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో తనకు అన్ని విధాలుగా సహకరించిన గ్రామస్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి సచివాలయం సిబ్బంది ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లం సత్తిరాజు, చోడిశెట్టి పాండురంగారావు, గొల్లపల్లి సుబ్బారాయుడు, ఇంటి వీరబాబు, నున్న మణికంఠ తదితర కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో న్యూ అడాప్షన్ ప్రోగ్రాం లో భాగంగా నిర్వహించిన హ్యాపీ క్లబ్, ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించగా, ముఖ్య అతిథిగా రీజనల్ ఇన్‌చార్జ్ ఎం.వి.ఎల్. నరేష్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ శ్రీ జగదీష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రమశిక్షణతో పాటు తల్లిదండ్రు




లు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని, అలా ఉంటేనే వారు ఉన్నత పౌరులుగా ఎదుగుతారని సూచించారు. అదేవిధంగా రీజనల్ ఇన్‌చార్జ్ ఎం.వి.ఎల్. నరేష్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విలువలను అలవర్చుకుని చదువుల్లో రాణిస్తూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి ఆశీస్సులు పొందడం సభలో భావోద్వేగాన్ని కలిగించింది. తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ పాఠశాల నిర్వహణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఇన్‌చార్జ్, ప్రైమరీ, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జిలతో పాటు ఆరో తరగతి ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

ఏలేశ్వరంలో సిఐటియు నాయకులడు పాకల పాటి సోమరాజు, పిల్ల రాంబాబు ల ఆధ్వర్యంలో ఏలేశ్వరం మరిడమ్మ గుడి వద్ద నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల ధర్నాచేసారు. తమ ఆరు సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా సంక్షేమ పథకాలు సాధించుకున్న భవన నిర్మాణ కార్మికులకు సిఐటియు ఇదే ఉత్సాహంతో పెండింగ్లో ఉన్న ఐదు కోట్ల పరిహారం కార్మికులకు



చెల్లించాలని డిమాండ్ చేసారు. 2020 నుండి తమ పథకాల అమలు కి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఏప్రిల్ ఒకటి రెండు మూడు తేదీలలో తమకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని మండల తాసిల్దార్ కుశరాజు కి బుధవారం వినతి పత్రం ఇచ్చారు. అనంతరం పాకాలపాటి మాట్లాడుతూ తాము దరఖాస్తులు పెట్టించిన తర్వాత వచ్చే మే నెల 6 వ తేది న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏలేశ్వరం తాసిల్దార్ కుశరాజు స్పందించి తనకి ఇచ్చిన వినతి పత్రం వివరాలు ప్రభుత్వం ఉన్నంతదికార్ల కు పంపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్సా దుర్గబాబ అడపా శివ ముప్పిడి సుశీలమ్మ కాళ్ల అజ్జమ్మ అచ్చియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

సెంట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా నూతన వేదిక మరియు గ్రంథాలయమును ఫాదర్ ఆరోగ్య సామి ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఫాదర్ బెంజిమెన్ కౌన్సిలర్ ఆఫ్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అతిథులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి




ప్రారంభించారు. పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఆరోన్, ప్రిన్సిపల్ ఫాదర్ జాన్ బ్రిట్టో, కరెస్పాండెంట్ ఫాదర్ కిషోర్ వార్షిక నివేదికను చదివి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు తల్లితండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## తాండవపల్లి సర్పంచ్, పాలకవర్గానికి ఘన సన్మానం

- అభివృద్ధి పథంలో గ్రామాన్ని నిలిపిన గంగుమళ్ళ ఏసుబాబు బృందం..
- ఐదేళ్ల పదవీ కాలం పూర్తి.. ప్రజల నీరాజనాలు..

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం విజయవంతంగా ముగియడంతో, బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు, ఉపసర్పంచ్ గుత్తాల సత్యనారాయణ మరియు వార్డు సభ్యులకు గ్రామస్తులు, సిబ్బంది ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ. గత ఐదేళ్ల కాలంలో తాండవపల్లి గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. గ్రామమంతటా సీసీ రోడ్లు, మురుగు నీటి పారుదల కోసం సీసీ డ్రైన్ల నిర్మాణం. ప్రజల చిరకాల కోరికైన తాగునీటి సమస్య పరిష్కారానికి నూతనంగా బోర్



ఏర్పాటు మరియు రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణం గ్రామంలో కీలక ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణం వంటి పనులతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని పాలకవర్గాన్ని అభినందించడం విశేషం. ఎంపీటీసీ సభ్యులు రేవు శ్రీను బాబు, మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు, మాజీ ఎంపీ టీసీ కైరం సత్తిబాబు మాట్లాడుతూ. సర్పంచ్ ఏసుబాబు నాయకత్వంలో పాలకవర్గం ఎంతో సమన్వయంతో పనిచేసిందని పేర్కొన్నా రు. ఈ సన్మాన కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు నంద్యాల దొరబాబు, జన సేన గ్రామ కమిటీ అధ్యక్షులు రంకిరెడ్డి రామ కృష్ణ, వైఎస్ఆర్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పరమట శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కైరం రాము, రంకిరెడ్డి శ్రీను తదిత రులు పాల్గొన్నారు. వీరితో పాటు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని సర్పంచ్ బృందాన్ని శాలువాలు, పూలమాల లతో ఘనంగా గౌరవించారు.

## చెల్లయ్య నాయుడుని సాలువతో సన్మానించిన పోలిశెట్టి హరిబాబు



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు నిమ్మ కాయల. చెల్లయ నాయుడు. టిడిపి ఉత్తమ కార్యకర్తగా నియమితులయ్యారు ఉండవల్లి సీఎం చంద్రబాబు నివాసంలో ఆత్మీయ విందు ఇచ్చి బట్టలు పెట్టి సాలువాతో సన్మానం చేసినారు. సీఎం చంద్రబాబు నాయుడు నారా లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఉప్పల గుప్తం మండలం చల్లపల్లిగ్రామస్తులు పోలిశెట్టి హరిబాబు చెల్లయ్య నాయుడు మీద అభిమానంతో బొకే ఇచ్చి సాలువతో సన్మానించారు.

## రెడ్డిపల్లిలో నూతన రోడ్లను పరిశీలించిన సర్పంచ్ ప్రసన్న ప్రవీణ్



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం రెడ్డిపల్లి లో 25 లక్షలతో కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు ను (బుధవారం) సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ పరిశీలించి పనులను వేగవంతం చెయ్యాలని అధికారులను, కాంట్రాక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె. గణపతి, కరాటం సూర్య భాస్కరరావు, కొలిశెట్టి జయప్రకాష్, నల్లా సతీష్ ,శివ, దోరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక**

మండల పరిధిలో చేన్నేంపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఐటీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రతినెల ఒకటో తారీఖున వికలాంగులకు 6000 వితంతువులకు ,4000 రూపాయలు , కిడ్నీ పేషెంట్లకు పది వేల రూపాయలు పూర్తిగా మంచం మీద ఉన్న వికలాంగులకు 15 వేల రూపాయలు మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ కృషితో రైతన్నల దశాబ్దాల కల సాకారం

- కాల్దరి చిలకపాడులో రూ.92.50 లక్షలతో 1.2 కి.మీల పుంత రోడ్డు నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు
- మంత్రి దుర్గేష్ చొరవపై రైతాంగం హర్షం
- నియోజకవర్గ వ్యాప్తంగా 42 పుంత రోడ్ల ఆధునీకరణ చేస్తామని వెల్లడి

**ప్రజాభూమి ప్రతినిధి-నిడదవోలు**

నిడదవోలు నియోజకవర్గ రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాల్దరి చిలకపాడు బీటీ రోడ్డు నుండి మొండి కాల్వ (రైల్వే ట్రాక్) వరకు 1.2 కిలోమీటర్ల మేర పుంత రోడ్డు నిర్మాణానికి రూ.92.50 లక్షల నిధులతో పరిపాలన అనుమతులు మంజూరు చేయించారు. గత ప్రభుత్వ హయాంలో సరైన మరమ్మతులు, నిర్వహణ లేక ఈ పుంత రోడ్లు ఛిద్రమై బురదమయంగా మారి, రైతులు పొలాలకు వెళ్లాలన్నా, కూలీలు పనులకు వెళ్లాలన్నా నరకయాతన అనుభవించేవారని, ముఖ్యంగా పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించే



సమయంలో ట్రాక్టర్లు కూరుకుపోయి ప్రమాదాలు జరుగుతుండేవని మంత్రి దుర్గేష్ తెలుసుకొని వెంటనే సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు వేశారు. ఈ క్రమంలో మంత్రి దుర్గేష్ యుద్ధప్రతిపాదికన నిధులు మంజూరు చేయించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న రైతుల కష్టాలను నేను స్వయంగా చూశాను. నియోజకవర్గంలో మొత్తం 42 పుంత రోడ్లను గుర్తించి వాటిని ఆధునీకరించాలని నిర్ణయించాం. ఇప్పటికే ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పనులు చేపడుతున్నాం. విత్తనం వేసే సమయం నుండి పంట చేతికి వచ్చే వరకు రైతులు సాఫీగా ప్రయాణించేలా మార్గం సుగమం చేయడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

## అండ్రంగి పంచాయతీ మందుబాబులకు అడ్డా!

- ఇరువైపుల దేవాలయాలు అయినా డోంట్ కేర్.
- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.
- తాగేసిన మందు, వాటర్ బాటిల్స్ చెల్లాచెదురు.
- దాతల సహకారంతో కట్టిన బెంచీలు వినియోగం.
- దేవాలయం లాంటి పంచాయతీకి ఇదేం గతి.
- గ్రామాల్లో బెల్టు షాపులను నియంత్రించాలి.

**ప్రజా భూమి ప్రతినిధి-కాజులూరు.**


గ్రామాల్లో అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా బెల్టు షాపులు నిర్వహణతో మందుబాబులు సమయం సందర్భం లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ , యదేచ్ఛగా మద్యం సేవించి ఆ బాటిల్లను తాగిన చోటే వదిలేసి వెళ్లడం పరిపాటి అవుతోంది. ఇందుకు నిదర్శనం తాజాగా కాజులూరు మండలం అండ్రంగి గ్రామపంచాయతీని మందుబాబులు ఎంచుకుని తమ అడ్డాగా చేసుకుని మద్యం సేవించి తాగిన మద్యం, వాటర్, బాటిల్లను చిందరవందరగా వదిలేసి వెళ్లడంతో గ్రామస్తులు ఇదేమి ఖర్మరా బాబు అంటూ ముక్కునివేలేసుకుంటున్నారు. పంచాయతీ ఎదురుగా దాతల సహకారంతో సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయడంతో పంచాయతీకి వచ్చిన వారితో పాటు నిత్యం ఆయా బెంచీలను వినియోగించుకుంటూ చెట్లు నీడన సేద తీరుతూ ఉంటారు. అయితే వీటినే మందు బాబులు వినియోగించుకుంటూ మద్యం సేవించి ఎక్కడపడితే అక్కడ బాటిల్లు వదిలి వేయడంతో గ్రామస్తులతోపాటు సంబంధిత అధికారులు సైతం అసహనానికి గురవుతున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ పంచాయతీ కార్యాలయానికి ఒకవైపు గ్రామ దేవతగా పిలవబడే గొల్లాలమ్మ తల్లి ఆలయం, మరోవైపు భారీ స్థాయిలో ఏర్పాటుచేసిన ఆంజనేయస్వామి విగ్రహం ఉంది. ఎక్కడ నిత్యం భక్తులు ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తూ ఉంటారు. అలాగే గొల్లాలమ్మ తల్లిని కూడా గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుండి అటువైపు వెళ్లే వారు దర్శించుకుంటూ ఉంటారు. ఇలాంటి పవిత్రమైన దేవాలయాలు ఉన్న మధ్యలో పంచాయతీ కార్యాలయాన్ని మందుబాబులు ఎంచుకొని విచ్చలవిడిగా మద్యం సేవించి చెత్తాచెదారం బాటిల్స్ వదిలేయడాన్ని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల గ్రామ సచివాలయాన్ని మరో చోటుకు మార్చడంతో ప్రస్తుతం ఈపంచాయతీ కార్యాలయాన్ని ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ గా ఉపయోగిస్తున్నారు. గ్రామంలో నేతలు ఉన్నప్పటికీ ఇలాంటి దుశ్చర్యలను ఖండించకపోవడంతో



మందుబాబులకు మరింతగా స్వేచ్ఛ లభిస్తుందనడంలో సందేహం లేదు. కాగా పవిత్రమైన దేవాలయం లాంటి పంచాయతీని ఇలా తమ అడ్డగా చేసుకొని మద్యం సేవిస్తున్న మందుబాబులకు చెక్ పెట్టాలని గొల్లపాలెం పోలీసులను కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పోలీస్ టికెట్ ఏర్పాటు చేసి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని, అలాగే గ్రామాల్లో విచ్చలవిడిగా యదేచ్చేయగా కొనసాగుతున్న బెల్టు షాపులను సైతం నియంత్రించాలని, గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- నియోజకవర్గ వ్యాప్తంగా లబ్ధిదారులకు రూ.18.29కోట్ల పంపిణీ
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.
పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీ నెలా ఒకటో తేదీన పింఛన్లను అందించడం, ఒకటో తేదీన సెలవు అయితే అంతకు ముందు రోజే పింఛన్లను అందించడం జరుగుతుందన్నారు. ఆలమూరు మండలం నర్సిపూడిలో బుధవారం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ ఏ విధమైన లోటు లేకుండా పింఛన్లను అందిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3వేల పింఛను రూ.4వేలకు, దివ్యాంగుల పింఛను రూ.6000, మిగిలిన వారికి సైతం రూ.10వేలు, రూ.15వేల వరకూ కూటమి ప్రభుత్వం పెన్షన్లను పెంచిందన్నారు. స్పౌజ్ పింఛన్లు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు వాలంటీర్లు లేకుండా పింఛన్లను లబ్ధిదారులకు అందించడం అసాధ్యం అంటూ దుష్ప్రచారం చేశారని, అయితే వాలంటీర్ల వ్యవస్థతో సంబంధం లేకుండా ఒకటవ తేదీ మధ్యాహ్నంలోపే లబ్ధిదారులందరికీ పింఛన్లను విజయవంతంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా 33 వేల కోట్ల రూపాయలను పింఛన్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. నాలుగు మండలాల్లో 57 గ్రామాలకు చెందిన 42వేల మందికి రూ.18.29కోట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీలో పాల్గొనడం అంటే పేదల సేవలో పాల్గొనడమే అని పేర్కొన్నారు. 60 ఏళ్లు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లను త్వరలోనే అందిస్తారని తెలిపారు. ప్రజల్ని కలుసుకొని పింఛన్లను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నందుకు వారందరినీ అభినందిస్తున్నానన్నారు. ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను పేదల కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు అభినందిస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాను అన్ని రంగాల్లోను అభివృద్ధి చేస్తాను

## జిల్లా నూతన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి బ్యూరో -కాకినాడ
ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరి సహకారం, సమిష్టి భాగస్వామ్యంతో కాకినాడ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. బుధవారం ఉదయం కాకినాడ జిల్లా నూతన కలెక్టరుగా ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తమ కార్యాలయ ఛాంబరులో పదవీ బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆయన విశాఖపట్టనం నుండి అన్నవరం చేరుకుని శ్రీ రమా సత్యన్నారాయణ స్వామి వారిని దర్శించి, అర్చన, ఆశీర్వాద కార్యక్రమాలలో పాల్గొన్నారు. తదుపరి ఉదయం 9-30 గంటలకు కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయాని చేరుకోగా ఆయనకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఓ డి.తిప్పే నాయక్, జిల్లా అధికారులు, వేదపండితుల పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. కలెక్టర్ ఛాంబరులో ఆయన పదవీ బాధ్యలు చేపడుతూ సంతకం చేసి, పండితుల వేద స్వస్తి, ఆశీర్వచనాలను స్వీకరించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో నూతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఘన చరిత్ర, ఎన్నో విశిష్టతలు కలిగిన కాకినాడ జిల్లాలో పనిచేయడం తనకు లభించిన అపూర్వ అవకాశమనిపేర్కొంటూ, ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖపట్నంలో కలెక్టర్ గాను, జివిఎంసి కమీషనర్ గాను పనిచేసిన అనుభవంతో కాకినాడ జిల్లాలో గ్రామీణ, పట్టన ప్రాంతాల సమగ్ర అబివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అందరికీ అందించేందుకు, అధికారుల సమన్వయం, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను ముందుకు నడిపిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణంగా పేదరిక నిర్మూలన, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధన ప్రాధాన్యతలుగా పనిచేస్తామని, ముందు పనిచేసిన కలెక్టర్లు చేపట్టిన వినూత్న కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కాకినాడ వ్యవసాయ ప్రధాన జిల్లా అయినందున, రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఉత్పాదనలు, ఆదాయం పొందేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా భౌగోళిక విశిష్టతలను గరిష్ట స్థాయిలో సద్వినియోగంలోకి తేవడం ద్వారా జిల్లా ఆర్ధిక ప్రగతికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిసి రమేష్ బాబు, ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, ఎన్.శ్రీధర్, సిపిఓ పి.త్రినాథ్, డ్వామా పిడి పి.వెంకట లక్ష్మి, సమాచారశాఖ డిడి పి.తిమ్మప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అమరావతి బిల్లుపై వైసీపీ వైఖరి దివాలా రాజకీయాలకు నిదర్శనం

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి ఘాటు వ్యాఖ్యలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
అమరావతి రాజధాని చట్టబద్ధత కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టుకుందని జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి తీవ్రంగా విమర్శించారు. దేశ వ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీలు అమరావతికి మద్దతు తెలుపుతున్న తరుణంలో, వైసీపీ మాత్రం వ్యతిరేకంగా నిలవడం ఆ పార్టీ దారిద్ర్య రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. అమరావతి రాజధాని అభివృద్ధి, పోలవరం పూర్తి, పారిశ్రామిక వృద్ధి వంటి అంశాల్లో నారా చంద్రబాబు నాయుడు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతుండగా, వైసీపీ నేతలు మాత్రం పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం విధ్వంసం నుండి కోలుకుంటున్న ఈ సమయంలో అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలపై ప్రజల దృష్టి మళ్లించడానికే వైసీపీ అవినీతి ఆరోపణలు చేస్తోందని బాబ్జి వ్యాఖ్యానించారు. ముఖ్యంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని మరిచి, ఇప్పుడు ఇతరులపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమాధానం చెప్పలేకపోతున్న వైసీపీ నేతలు, ప్రస్తుతం ఎమ్మెల్యే బండారు సత్యానందరావుపై ఆరోపణలు మోపడం రాజకీయ దివాలా చర్యగా పేర్కొన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, రహదారులు, సాగునీరు, టెంపుల్ టూరిజం వంటి అంశాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అయితే గత 20 నెలల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నేతృత్వంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని, ప్రజలు ప్రత్యక్షంగా మార్పును గమనిస్తున్నారని తెలిపారు. విద్వేషాలు రెచ్చగొట్టడం, కుల రాజకీయాలు ప్రోత్సహించడం తప్ప వైసీపీ సాధించిందేమీ లేదని, ప్రజల మద్దతు కోల్పోతున్న నేపథ్యంలో తప్పుడు ఆరోపణలతో గందరగోళం సృష్టించాలనే ప్రయత్నం చేస్తోందని ఘాటుగా విమర్శించారు. చివరగా, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి, అవకాశాలు కల్పిస్తున్నాయని, ఈ విషయాన్ని వైసీపీ కార్యకర్తలే లోలోపల అంగీకరిస్తున్నారని ముత్యాల బాబ్జి పేర్కొన్నారు.



## దేవస్థానం ఉద్యోగిగా పనిచేయడం పూర్వజన్మ సుకృతం- వెంకటేశ్వర రావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం
దేవస్థాన ఉద్యోగ పని చేయడం పూర్వజన్మ సుక్రతమని మాజీ దేవస్థానం సంఘం అధ్యక్షులు బొక్క వీర వెంకటేశ్వరరావు చెప్పారు.అల్లవరం గ్రూప్ దేవాలయాల రికార్డ్ అసిస్టెంట్ డివి వి సత్యనారాయణ.పదవి విరమణ సభ అమలాపురం మండలం పేరూరు సత్తెమ్మ గుడి వద్ద మంగళవారం సాయంత్రం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బొక్కా వెంకటేశ్వరావు దేవాదాయ ధర్మాదాయ శాఖలో సత్యనారాయణ సేవలు కొనియాడారు. అనంతరం డివివి సత్యనారాయణ మాట్లాడుతూ 35 ఏళ్లపాటు దేవస్థానం ఉద్యో గిగా పని చేయడం తను చేసుకున్న పూర్జన్మ పుణ్యమని అలాగే తాను పనిచేసిన సర్వీసులో ఉన్నత స్థాయి అధికారులు తనను మంచి మిత్రుడు గా భావించిచూసుకున్నారని అందరి మన్ననలతో తన సర్వీసు పూర్తి చేసుకోవడం జరిగిందని వారికి ఎన్నటికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు. అనంతరం ఆయన అభిమానులు అమలాపురం, అల్లవరం మండలం దేవస్థాన ఉద్యోగులు ఆయనకు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు అభినందించారు .ఈ కార్యక్రమంలో పలు దేవస్థానం ల ఉద్యోగులు కే గంగాధర్, కే కార్తిక, జే వెంకట దుర్గా, వి వి ఎస్ ఎన్ మూర్తి, తోపాటు పలువురు అర్చకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే... కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ యనమల దివ్య

ప్రజాభూమి ప్రతినిధి-తుని (లోవ కొత్తూరు)
కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ప్రభుత్వ విప్ మరియు తుని ఎమ్మెల్యే యనమల దివ్య స్పష్టం చేశారు. తుని మండలం లోవ కొత్తూరులో మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన జరిగిన వివిధ కార్యక్రమాల్లో సీనియర్ నేత యనమల రాజేష్‌తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో 50 ఏళ్లకే పెన్షన్లు, హౌసింగ్ సైట్లు వంటి మరిన్ని పథకాలను ప్రజల ముంగిటకు తీసుకొస్తామని ఆమె హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే, మండుటెండను సైతం లెక్కచేయకుండా లోవ కొత్తూరులో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్‌కు విచ్చేసిన ప్రజల నుంచి వినతులను స్వీకరించి, ప్రతి ఆర్జీని నిశితంగా పరిశీలించారు. అనేక సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపడమే కాకుండా, ప్రధాన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒక వికలాంగుడి అభ్యర్థన మేరకు తక్షణమే ట్రైసైకిల్ మంజూరు చేసి తన ఉదారతను చాటుకున్నారు. అనంతరం, ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన కుమమరిలోవ టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దూలం మాణిక్యం, పరవాడ తాతబాబు, చోడిశెట్టి గణేష్, తమరాన సత్యనారాయణ, తమరాన వరలక్ష్మీ రామకృష్ణ, జక్కాన రాము నాయుడు, పోతల రాంబాబు, సుర్ల బోడయ్య, మంతిన గంగాధ ర్, వంగలపూడి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ - పాలకొల్లులో మంత్రి నిమ్మల ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
చేనేత కార్మికుల సంక్షేమానికి మరో కీలక అడుగు వేస్తూ కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామంలో ఈ పథకాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు. స్వయంగా పథకం లబ్ధి చేకూరే చేనేత కార్మికుల ఇంటి వద్దకు వెళ్లి అమలు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నేటి నుంచి చేనేత మగ్గం ఉన్న కార్మిక కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు, హ్యాండ్లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత కుటుంబాలు, 12 వేల హ్యాండ్లూమ్ యూనిట్లు లబ్ధి పొందనున్నాయని చెప్పారు. చంద్రబాబు చేనేత కార్మికులపై విద్యుత్ భారాన్ని తగ్గించి, పరిశ్రమను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం సంవత్సరానికి రూ.150 కోట్లు వెచ్చించనుందని పేర్కొన్నారు. జగన్ పాలనలో విద్యుత్ ఛార్జీలు 11 సార్లు పెంచి ప్రజలపై భారాన్ని మోపారని ఆరోపించారు. ప్రస్తుతం "ట్రూ అప్" కాకుండా "ట్రూ డౌన్" అమలు చేసి యూనిట్‌కు 13 పైసలు తగ్గించామని వివరించారు.డిస్కమ్‌లు సూచించిన రూ.16 వేల కోట్ల ఆదాయ లోటును ప్రభుత్వమే భరిస్తోందని, రైతులకు 22 లక్షల కనెక్షన్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ రేటును రూ.3.50 పైసల నుంచి రూ.1.50 పైసలకు తగ్గించామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు ఎ ఎమ్ సి ఛైర్మన్ కోడి విజయ భాస్కర్, ఉన్నమట్ల కబరద్ది పాముల రజిని కుమారు కలిదిండి రామచంద్ర రాజు కాసకోటి వీరభద్రం, నిల వీరభద్రం, అందే లింగయ్య పెచ్చెట్టి నాని, దొంగ గణపతి, కోడి నారాయణస్వామి, కుక్కల రమదేవి, నలిని, పద్మ రాయి ప్రసాద్, నెక్కంటి ఆదినారాయణ పె నుమత్స శ్రీనివాసరాజు కౌరు సందీప్ కుమార్, అశీదే కోటి వీరభద్రరావు గ్రామ ప్రజలు తదితర నాయకులు పాలుగున్నారు.



## బడుగువానిలంకలో ఘనంగా అయ్యప్పస్వామి ఆరాట్టు వేడుకలు

-పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆలమూరు మండల పరిధిలోని బడుగువానిలంక గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తులు ఘనంగా నిర్వహించిన "ఆరాట్టు" వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరి తీరంలో నిర్వహించిన ఆరాట్టు, అలాగే ఆరవ ఉత్తర నక్షత్ర జన్మదిన వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో సాగాయి. ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి కార్యక్రమం విశేషాలను తెలుసుకున్నారు. ఆరాట్టు అంటే స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని నదిలో శుద్ధి చేసే పవిత్ర కార్యక్రమమని నిర్వాహకులు వివరించారు. కేరళ రాష్ట్రంలో ఈ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తూ, స్వామివారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి పంబా నదిలో ఆరాట్టు నిర్వహించే సంప్రదాయం ఉందన్నారు. అదే తరహాలో గోదావరి తీరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి కావడం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు హాజరై భక్తి పరవశంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి జనసేన సాయం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు
ఏలూరు నియోజకవర్గం తూర్పు వీధికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త కనకం విజయ్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచింది. రెండు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కనకం విజయ్ కుటుంబానికి పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రమాద భీమా ద్వారా రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కనకం విజయ్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి కుటుంబానికి జనసేన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, వాలంటీర్ జి. కిషోర్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులు, ముస్లింలకు ఎస్సీ హోదా ఇవ్వాలి

-దళిత సేన డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు
ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం అమ్మపాలెంలో బుధవారం జరిగిన దళిత సేన మహిళా కార్యకర్తల సమావేశంలో కీలక డిమాండ్లు వెలువడ్డాయి. ఈ సమా వేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభు త్వం 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేసి దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.దళిత క్రైస్తవులపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిలుపు దల చేసి పునఃసమీక్ష చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ అంశంపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని ఆచరించే, ప్రచారం చేసే స్వేచ్ఛ ఉందని ఆయన గుర్తు చేశారు. కులం వేరు, మతం వేరు అనే నేపథ్యంలో ఏ కులానికి చెందిన వారైనా తమ ఇష్టమ తాన్ని స్వేచ్ఛగా అనుసరించే హక్కు ఉందని పేర్కొన్నారు.దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని రవి ప్రకాష్ స్పష్టం చేశారు.ఈ సమా వేశంలో ఏలూరు జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ,జిల్లా కార్యదర్శి ముత్యాల ఝాన్సీ రాణి, దెందులూరు నియోజకవర్గం అధ్యక్షురాలు రేమల్లె స్వర్ణకమలం, అమ్మపాలెం గ్రామ అధ్యక్షురాలు పానమాల మల్లేశ్వరి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## డీమ్డ్ యూనివర్సిటీ హోదాతో ఎన్.ఆర్.ఐ. విద్యాసంస్థలకు వీసీ, రిజిస్ట్రార్ నియామకం

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి సమీపంలోని ఎన్.ఆర్.ఐ. విద్యాసంస్థలకు కేంద్ర ప్రభుత్వం, యూజీసీ న్యూఢిల్లీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ హోదా కల్పించిన నేపథ్యంలో బుధవారం (01-04-2026) వైస్ ఛాన్సలర్‌గా డా. కె.ఆర్.యస్. సాంబశివరావు, రిజిస్ట్రార్‌గా డా. బి. రాఘవరావు బాధ్యతలు స్వీకరించారు. సాంబశివరావు గతంలో మిజోరామ్, మంగళాయన్ విశ్వవిద్యాల యాల్లో వీసీగా పనిచేసిన అనుభవం కలిగి ఉండగా, రాఘవరావు వి.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో 35 ఏళ్ల సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ, కృష్ణ యూనివర్సిటీ, జేఎన్టీయూ, విజయనగరం, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వీసీలు, నలంద విద్యాసంస్థల అధినేత విజయబాబు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎన్.ఆర్.ఐ. సంస్థల చాన్సలర్ డా. రావి వెంకట్రావు ఆహ్వానితులకు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం 02 ఏప్రిల్ 2025


# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

**- బొమ్మనహాల్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్..**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో, సిబ్బందితో మాట్లాడి వైద్య సేవలు, పనితీరుపై ఆరా**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం





బొమ్మనహాల్ మండల కేంద్రంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో పెన్షన్ వల్ల ఉపయోగం ఉందా, ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, అందులో భాగంగా ఈరోజు పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో, సిబ్బందితో మాట్లాడి వైద్య సేవలు, పనితీరుపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక హైస్కూలులో పదవ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆ తరువాత బొమ్మనహాల్ మండలంలోని కురువల్లి గ్రామంలోని 1, 2 అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్ వాడి కేంద్రం 2లో పిల్లల వయసుకు తగ్గ బరువు నమోదులో ఆన్లైన్లో తక్కువగా చేయగా, రికార్డులు సక్రమంగా నమోదు చేయడం లేదని సంబంధిత అంగన్వాడి వర్కర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తరువాత గ్రామ సచివాలయంలో రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలు, జాయింట్ ఎల్పియంల సమస్యలను రైతులు తెలుపగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునివేలు, ఎంపిడిఓ విజయభాస్కర్, సర్వేయర్ రవితేజ, సిహెచ్ఓ నాగమల్లేష్, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి కేశవ్

**మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి భోజనం చేసిన మంత్రి**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



లత్తవరంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి కేశవ్ ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారికి స్వయంగా పెన్షన్లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా వారితో పలు సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అంతకుముందు మంత్రి గ్రామంలోని రామాలయంలో పూజలు చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి భోజనం చేశారు. లత్తవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు.

## రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడం ప్రతి ఆంధ్రుడికి గర్వకారణం అన్నారు. అమరావతి కోసం ఎన్నో సంవత్సరాలుగా సాగిన రైతుల త్యాగం, ప్రజల ఆకాంక్షలు బుధవారం పార్లమెంట్ వేదికగా న్యాయం పొందాయి అన్నారు. పార్లమెంట్‌లో జరిగిన ఈ చర్చలో సహచర ఎన్డీఏ ఎంపీలతో కలిసి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అమరావతి చరిత్ర, సంస్కృతి, రాష్ట్ర భవిష్యత్తు గురించి సభ్యులు వివరించారు. ఈ బిల్లుకు పలు పార్టీల ఎంపీలు మద్దతు ఇవ్వడం ఐదుకోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షకు ప్రతిబింబంగా నిలిచిందన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు పార్లమెంటు సభ్యులు తెలిపారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమరావతిని రాజధానిగా నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పమే ఈ విజయానికి కారణం అన్నారు. ఈ బిల్లు తీసుకురావడంలో కీలక పాత్ర వహించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే అమరావతి బిల్లుకు మద్దతుగా నిలిచిన అన్ని పార్టీల ఎంపీలు అందరికీ అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి కోసం తమ భూములను ఇచ్చి త్యాగం చేసిన రైతులందరికీ నా వందనాలు. వారి ఆశయాలు ఈ రోజు నిజమయ్యాయిన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయంగా, ఇకపై ఎవరూ అమరావతిని కదిలించలేరు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో ఇది ఒక చారిత్రాత్మక అధ్యాయం అన్నారు.

## పారిశుధ్యం మెరుగుకు అందరూ కృషి చేద్దాం

**-పంచాయతీలకు పుష్ కార్టులు, డస్ట్ బిన్ల పంపిణీ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం మెరుగుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో పంచాయతీలకు మంజూరైన పుష్ కార్టులు, డస్ట్ బిన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం రూరల్ మండలం పరిధిలోని వివిధ పంచాయతీలకు 27 పుష్ కార్టులు, 108 డస్ట్ బిన్ల మంజూరైనట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్య మెరుగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు సైతం చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ కార్మికులకు అందించాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో తడి, పొడి చెత్తలను వేరువేరుగా నిలువ ఉంచి అందజేయాలన్నారు. ప్రజల చైతన్యంతోని ఏదైనా సాధ్యమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, ఇందుకు ప్రజలందరూ సహకార అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ, వివిధ పంచాయతీల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## “నాడు దేవతల రాజధాని , నేడు తెలుగు ప్రజల రాజధాని అమరావతి “

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం:



తెలుగు ప్రజల రాజధానిగా అమరావతి కి లోకసభలో చట్టబద్ధతకు కృషిచేసిన ప్రధాని నరేంద్ర మోడీకి , పార్లమెంట్ సభ్యులకు , అమరావతి సృష్టికర్త. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , నారా లోకేష్ కి తెలుగు ప్రజల తరుపున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి , మైదుకూరు నియోజకవర్గ పరిశీలకులు , అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ డా ,జే ఎల్ . మురళీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీపి కబురు. కూటమి ప్రభుత్వం విజయం. లోక్ సభలో ఈ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తే వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి వైసీపీ పార్లమెంట్ సభ్యులు మాత్రం బిల్లును వ్యతిరేకించి చాలా పెద్ద తప్పు చేసింది. అంటే వైసీపీ పార్టీ కి అమరావతి రాజధానిగా ఉండటం ఇష్టం లేదనే విషయం మరొక్కసారి ఈ రోజు పార్లమెంట్ సాక్షిగా రుజువు అయ్యింది. 2019 -2024 వైసీపీ ప్రభుత్వం ,3 రాజధానులు అని నాటకం ఆడి ఆంధ్ర ప్రజలను మోసం చేసింది. భూములు ఇచ్చిన అమరావతి రైతులును వైసీపీ ప్రభుత్వం ఆనాడు పెట్టిన బాధలు అంతా ఇంతా కాదు. మహిళా రైతులు అని చూడకుండా చాలా దారుణంగా బాధపెట్టిన సంఘటనలకు వారి కన్నీటి దారల శాపమే 11 సీట్లు. అని జే ఎల్ తెలిపారు ,అమరావతి దేవతల రాజధాని. రేపు రాజ్యసభలో పాస్ అయ్యి ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధాని అమరావతి గా నామకరణం అవుతుంది. అని ఇకపై వైసీపీ కి రాజధాని పేరుతో నాటకాలు ఆడటానికి అవకాశం లేకుండా చేశామని జే ఎల్. తెలియజేశారు

# అమరావతికి చట్టబద్ధతపై అనంతలో అంబరాన్నంటిన సంబరాలు

- **ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేడుకలు**
- **టవర్ క్లాక్ వద్ద బాణాసంచా పేలుస్తూ కేక్ కట్ చేసి సంబరాలు**
- **ఇక అమరావతిని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరు కదిలించలేరన్న అర్బన్ ఎమ్మెల్యే**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అమరావతి రాజధానిగా పార్లమెంటులో 11 గంటల 11 నిమిషాలకు దివ్యమైన ముహూర్తంలో చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టారని, ఈ బిల్లుకు 11 పార్టీలు మద్దతు తెలిపాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఏపీకి అమరావతి రాజధానిగా పార్లమెంటులో చట్టబద్ధత లభించిన నేపథ్యంలో బుధవారం అనంతపురం నగరంలో భారీ స్థాయిలో సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద ఈ సంబరాలు జరిగాయి. బాణాసంచా కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి నగరవాసులకు అందజేస్తూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆరోజు రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధానిని లేని రాష్ట్రాన్ని ఒక రూపుకు తెచ్చారన్నారు. బస్సులో నుంచే పాలన సాగిస్తూ అమరావతి నిర్మాణానికి రూపకల్పన చేశారన్నారు. భవిష్యత్తులో ఎవరు అధికారంలోకి వచ్చినా అమరావతి నుంచి ఇటుక కూడా కదిలించకూడదన్న ఉద్దేశంతోనే అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో వేలాదిమంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారన్నారు. అలాంటి రైతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు. బుధవారం రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుందన్నారు. భవిష్యత్తులో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా.. ఏపీకి రాజధాని మాత్రం అమరావతిగా మాత్రమే ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడా కాంస్య పతక విజేతకు కళాశాలలో అభినందనలు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం (గుంతకల్లు)



థాయిలాండ్ లోని పాథుమ్ థానిలో, మార్చ్ 25 నుంచి 30వ తేదీ వరకు జరిగిన రెండవ ఏషియన్ యూనివర్సిటీ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ 2026 అంతర్జాతీయ పోటీలో తమ కళాశాల బీ.సీ.ఏ విద్యార్థి ఆరోన్ రోనాల్డ్ హో పురుషుల సింగిల్స్ విభాగంలో కాంస్య పథకం పొందడం తమ కళాశాలకు గర్వకారణం అని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కే.సీ. హరికుమార్ అన్నారు. బుధవారం కళాశాలలో అ క్రీడాకారుడని అభినందించి మాట్లాడారు. ఆసియా ఖండానికి చెందిన వివిధ దేశాలకు చెందిన 32 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో విజయం సాధించడం క్రీడలో అతని నైపుణ్యానికి, పట్టుదలకు నిదర్శనం అన్నారు. ఆసియా సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కాంస్య పథకం గెలవడం ఒక ముఖ్యమైన విజయం అన్నారు. అతని విజయం భారత దేశంలోని ఎంతో మంది యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందన్నారు. క్రీడలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు చదువులతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. కళాశాల స్థాయిని అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించినందుకు ఆ క్రీడాకారునికి 20,000 రూపాయలు నగదు ప్రోత్సాహం ప్రకటించారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై భారతదేశానికి మరిన్ని పథకాలను అందించడమే లక్ష్యంగా భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఆరోన్ రోనాల్డ్ హెు యొక్క అంకితభావం, కఠోర శ్రమ, అతని క్రీడా స్ఫూర్తి తో ఈ విజయం సాధ్యమైందని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అన్నారు. క్రీడాకారునికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, దేశానికి, రాష్ట్రానికి, మన ప్రాంతానికి గౌరవం తీసుకురావాలన్నారు. గుంతకల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా కాంస్య పథక విజేతను కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సురేష్ బాబు, అధ్యాపకులు టి. వెంకటరమణ, బసెట్టి క్రిష్టయ్య, ఖాజావలి, కోచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి -సిఐటియూ ధర్నా

**-కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కార్మికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉన్న లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియూ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం సిఐటియూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలంలోనే పూర్వ కార్మిక నాయకులు 8 గంటల పని విధానం, సమ్మె చేసే హక్కు, వేతనాల చట్టం, ఈఎస్ఐ, పిఎఫ్ చట్టాలు, బోనస్, విఆర్ఎస్ అనేక రకాల చట్టం ప్రాణ త్యాగంతో అప్పట్లో తీసుకురావడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఈ చట్టాలు కార్మికులకు కొంతవరకు భద్రత కల్పించడంతోపాటు చట్టాల వల్ల కొంత ఉపశమనం కలిగిందన్నారు. అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల హక్కులను అరెస్టు పని భారాన్ని పెంచుతూ కార్మికులను బడా కార్పొరేటర్ కొరకు బానిసలుగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. అందులో భాగంగా కరోనా విపత్కర సమయంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమైన విషయంగా పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఏప్రిల్ 1 తేదీన బ్లాక్ డేగా పాటిస్తూ నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, ఉపాధ్యక్షులు రామాంజనప్ప, మంజు, సహాయ కార్యదర్శులు శ్రీరాములు, చంద్ర, వినోద్, మూర్తి, మహిళ నాయకురాళ్లు ఈశ్వరమ్మ, గంగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్, ఫళనీ నగర్ లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం వైకాపా నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్థానిక తమిళ భక్తుల ఆహ్వా నం మేరకు నియోజకవర్గ వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి తదితరులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళ భక్తులు వైకాపా నాయకులకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసిన అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్ ,రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా, రాష్ట్ర బూత్ కమిటీల విభాగం సంయుక్త కార్యదర్శి వరుణ్ రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు,18 వ వార్డు ఇంచార్జ్ మనోజ్, 17 వ వార్డు అధ్యక్షులు పేరస్వామి , టౌన్ బి బ్లాక్ అధ్యక్షులు శ్రీరాములు, వార్డు ఇన్చార్జులు తిమ్మారెడ్డి, ఎరుకల శంకరయ్య , అంబేద్కర్ నవీన్, నరసింహులు, నాయకులు జంగం చందు మోహన్, వెంకటేష్, హనుమంతప్ప, బండి రాము,లక్ష్మిరెడ్డి, మనోజ్ గౌడ్, మేళాపురం రవి, శ్రీనాథ్, బాలరాజు, సంధన్ కుమార్, శివ, కుట్టి, సత్తి, సూరి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## సిడ్నీ నుండి భారతదేశం కి వచ్చిన నాశిరబాను

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



సోమందేపల్లి (మండలం) గ్రామంలో ఆడపిల్ల అంటే ఆడ పులి ల ఉండాలన్నారు యు డి కుళ్లాయప్ప నాసిరబాను పెదనాన్న అన్నారు. సోమందేపల్లి మైనారిటీ నాయకులు, జామియా మజీద్ కార్యదర్శి యు. డి. కుళ్లాయప్ప, సోమందేపల్లి లోని క్రీస్తు జ్యోతి పాఠశాల లో చదివి త్రిబుల్ ఐటీ, బీటెక్, చేసి ఉద్యోగం సిడ్నీలో సాధించిందన్నారు. ఇందులో భాగంగా సోమందేపల్లి కి చెందిన యు డి బాబు కుమార్తె నాశిరబాను ఆస్ట్రేలియా లోని సిడ్ని నగరానికి 3 నెలల క్రిందట ఉద్యోగం రీత్యా వెళ్లి బుధవారం తిరిగి సోమందేపల్లి కి వచ్చిన సందర్భంగా యు. డి. కుళ్లాయప్ప తన కుటుంబం సభ్యులు నాశిరబాను ను సన్మానించారు, ప్రతి ఒక్కరు తమ ఆడ బిడ్డలను పులి ల పెంచాలని, నేటి సమాజం లో ఆడపిల్లకు రక్షణ తో పాటు, స్వేచ్ఛ ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ కుళ్లాయప్ప కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు ఈ నెల 10 వరకు గడువు పెంపు-ఎంఈఓ శ్రీదేవి.

ప్రజాభూమి, పుట్లూరు.

రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2026 -- 27 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరణ ఏప్రిల్ 1వ తేదీతో ముగిసిందని, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈ నెల 10 వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు సమగ్రశిక్ష ఎస్పీడీ శ్బి.శ్రీనివాసరావు ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేయనివాళ్లు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తున్నట్లు తెలిపారు. వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 7993329115, 70750 39990 నంబర్లు పని వేళల్లో సంప్రదించాలని కోరారు. సంప్రదించు వేళలు: 10.00 గా.వీ -- 5.00 ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

# దళితులు క్రైస్తవ మతం లోకి చేరితే కులం మారుతుందా....?

## మాల మాదిగలను అనగా తొక్కడనికే కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తున్నది.. - మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమల సుదర్శన్



మదనపల్లి ఏప్రిల్ 1, ప్రజాభూమి :- దళిత జాతికి చెందిన మాల మాదిగలు క్రైస్తవంలోకి వెళితే కులం మారుతుందా....బ్రాహ్మణుల , రెడ్డిల , కమ్మల, వెలమ కులస్తుల సామాజిక హోదా మారనప్పుడు దళితుల ఎస్సీ హోదా ఎందుకు మారుతుందని అయన ప్రశ్నించారు. మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి క్రాస్ సమీపంలోని మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యమాల సుదర్శనం మాట్లాడుతూ కుల వ్యవస్థ అన్ని మతాలను ప్రభావితం చేస్తుందన్నారు. కుల వ్యవస్థ వల్లనే హిందూ మతం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించలేకపోయిందని క్రైస్తవం , ఇస్లాం ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపుతుంటే హిందూ మతం ఎందుకు ప్రభావం చుపెట్టలేకపోతుందో ఆలోచించి లోపాలు సరి చేసుకోవాలని అయన చూచించారు. అఖండ భారత్ నుండి ప్రస్తుత భారత్ మిగిలింది, కుల వ్యవస్థ ఇలాగే కొనసాగితే ప్రస్తుత భారత్ కూడా మిగలదేమో అని ఆందోళనగా ఉందన్నారు. అందుకే కుల వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలు అందరివి అయినప్పుడు బ్రాహ్మణులు మాత్రమే పూజారులుగా ఎందుకు ఉండాలి.? హిందూ దేవాలయాలలో పూజలు బ్రాహ్మణులు మాత్రమే చేయాలని రాజ్యాంగంలో గాని, దేవతలు గాని చెప్పారా ? సుప్రీం కోట్లు కూడా భారత రాజ్యాంగాన్ని అనుసరించకుండా బిజెపి ప్రభుత్వం చెప్పిన విధంగానే చట్టాలు అమలు చేయడం చాలా బాధాకరం విషయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దళితులు క్రైస్తవ మతములను అవమానాలకు గురవుతున్నారు తప్ప వారిని గుర్తించడం లేదని సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో సువార్తలు చెపుతున్న పాస్టర్స్ అందురూ అగ్ర కులుస్తులే...ఒక్క దళితుడు కూడా లేడు.. బ్రదర్ అనిల్ కుమార్(ఓసీ, బ్రాహ్మణ ) బ్రదర్ సతీష్ కుమార్ (ఓసి, కాపు ),కేఏ పాల్ (బిసి, కాపు ), జాన్ వెస్లీ (మంగళ, బిసి ), విజయ పాల్ రెడ్డి(రెడ్డి ), జయ ప్రకాష్ పాల్ (బ్రాహ్మణ), శ్యాం కిషోర్ (ఓసి, కమ్మ), స్టీఫెన్ పాల్ (ఓసి, బ్రాహ్మణ), స్టాలిన్ రాజ్ (బిసి), హోసన్న మినిస్ట్రీ జాన్ వెస్లీ (కాపు), ఇందులో అందరూ అగ్రకులాలకు చెందిన వారే ఉన్నారు తప్ప ఏ ఒక్క దళితుడు కూడా లేడు.. కానీ దళితులను హిందూమతంలో అంటరానివాళుగా చూస్తున్నారని క్రైస్తవ మతం లేక చేరితే అక్కడ కూడా వివక్షత చూపుతుంటే ఇంకా వారు ఎక్కడికి వెళ్లాలి. ఆర్టికల్ 250 ప్రకారం భారతదేశంలో ప్రతి పౌరుడు ఏ మతానైనా స్వీకరించవచ్చునని, ప్రచారాలు, సమస్యలను స్థాపించుకోవచ్చున్నారు. కానీ ప్రభుత్వ ఆ కార్యాలయంలో మత ప్రచారం మాత్రమే చేయకూడదని ఆర్టికల్ 14 15 18 ప్రకారం ఈ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దళితుల వర్గాలపై టార్గెట్ చేస్తూన్నారని ఆరోపణలు వస్తున్నాయి.

దళితులు చైతన్యం కావడం తప్పా....? : దళితులుగా పిలవబడే మాల మాదిగలను ఇటు క్రైస్తవ సంఘాల్లో తగిన ప్రధాననిత్య లేదు.... అటు హిందూమతమును అవమానిస్తుంటే వారు ఏ మతం లోకి వెళ్లాలి...? దళితులుగా పిలవబడే కులాలు ఏ మతం లోకి వెళ్లిన అంటరాని వాళ్ళగానే చూస్తున్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో కూడా పక్షపాతం చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వీరనాల మాణిక్యం, యమాల చంద్రయ్య,గుండా మనోహర్, నటరాజు, శ్రీనివాసులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విలేఖరులకు చెక్..

## క్యూఆర్ కోడ్ "ప్రెస్" స్టిక్కర్లను ఆవిష్కరించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లి, ప్రజాభూమి,ఏప్రిల్ 01: నకిలీ విలేఖరుల అడ్డుకట్టకు జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని నిజమైన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్ధన మేరకు,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక 'ప్రెస్' స్టిక్కర్లను సిద్ధం చేయించి, బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. కీలక అంశాలను వెల్లడించారు.. "జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయంతో ఈ ప్రెస్ స్టిక్కర్లను రూపొందించాం. స్టిక్కర్ పై విలేఖరి అక్రిడిటేషన్ నెంబర్ వాహన నెంబర్ స్పష్టంగా కనిపిస్తాయి. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే సదరు ప్రతినిధి పేరు, సంస్థ, హోదా, చిరునామా మరియు కలెక్టర్ గారు జారీ చేసిన అక్రిడిటేషన్ నెంబర్ స్పష్టంగా కనిపిస్తాయి." "ఈ స్టిక్కర్ల ద్వారా నిజమైన విలేఖరులెవరో, నకిలీలెవరో పోలీసులకు మరియు ప్రజలకు సులభంగా అర్ధమవుతుంది." మొదటి విడత అక్రిడిటేషన్లు ఉన్న వారికి స్టిక్కర్లు నేడు పంపిణీ చేశాం. రెండో విడతలో అక్రిడిటేషన్లు పొందనున్న మిగిలిన వారికి కూడా అందజేస్తామని స్పష్టం చేశారు. "పోలీసులకు అనుమానం వస్తే స్టిక్కర్ స్కాన్ చేసి వివరాలు సరిచూసుకుంటారు. ఎవరైనా నకిలీ క్యూఆర్ కోడ్ ఉపయోగిస్తున్నట్లు తేలితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం." "పోలీస్ శాఖ అనుమతి లేకుండా ఇటువంటి స్టిక్కర్లను ఎవరైనా సొంతంగా ముద్రించినా లేదా విక్రయించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం." తమ సమస్యను గుర్తించి, త్వరితగతిన స్పందించి ఈ వినూత్న వ్యవస్థను తీసుకువచ్చినందుకు జిల్లా ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల వృత్తిపరమైన విలువలు పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి , ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పరిష్కారం ఎప్పుడు?

- దళిత క్రైస్తవుల పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం
- దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పురస్కారం ఎప్పుడు అని, దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూన్యాయస్థానాలు చట్టాన్ని చదువుతాయి కానీ చట్టాన్ని మార్చే సర్వాధికారాలు పార్లమెంటుకే ఉంటాయి అని ఆయన అన్నారు. కావున సిక్కులకు బౌద్ధులకు ఇచ్చిన ఎస్సీ హోదా ఎస్సీ దళిత క్రైస్తవులకు ఎందుకు ఎవరని ఆయన ప్రశ్నించారు. రంగనా థన్ మిశ్రా కమిషన్ నివేదిక ను అమలు చేసి దళిత క్రైస్తవ జాతిని సంరక్షించాలని, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తక్షణమే తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవుల పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. దళిత క్రైస్తవుల అంశంపై ఎలువడిన తాజా సుప్రీంకోర్టు తీర్పు పై తీవ్రంగా ఖండించారు .ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ ,15, ఆర్టికల్, 25, లను నేరుగా ఉల్లంఘి స్తున్నద నీ ఆయన పేర్కొన్నారు, ఈ విషయాన్ని ఆర్టికల్ 15 ప్రకారం, మతం, కులం, ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుం ది ఆయన అన్నారు. ఆర్టికల్ 25, ప్రకారం ప్రతి మనిషికి తమ మతం, దైవంగా కొలుచుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది ఆ హక్కు మతం మారిన మారక పోయినా ఇష్ట దైవాన్ని పూజించుకునే స్వేచ్ఛ ప్రతి భారతీయునికి పౌరునికి రాజ్యాంగం ప్రకారం, (25,28)25, నిబంధనలో ప్రవేశకలో ఆరాధన లో స్వేచ్ఛ అనే పదములో చాలా స్పష్టము గా లిఖించబడి ఉంది అన్నారు. కోర్టులో రాజ్యాంగం స్ఫూర్తిని వదిలి అధికార మత రాజకీయ స్ఫూర్తితో తీర్పులిస్తున్నాయని, ఎస్సీలు మతం మారడం ఉండదు అన్నారు.రాజ్యాంగం సాధన అయితే ఇటీవల వెలబడుతున్న సుప్రీంకోర్టు తీర్పును మారుతున్న రాజకీయ పరిమాణాలు వివిధ కమిషన్ నివేదికల నేపథ్యంలో, షెడ్యూల్ కులాల రిజర్వేషన్, మనుగడపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు.ముఖ్యంగా రిజర్వేషన్



విషయంలో వినిపించే క్రిమి లేయర్, అనే అంశాన్ని ఎస్సీ సామాజిక వర్గాలన కు వర్తింప చేయడం అనేది వాస్తవ విరుద్ధమని చక్కగా కనిపి స్తుంది అన్నారు. క్షేత్రస్థాయిలో గమనిస్తే, దళిత కుటుంబాలలో మొదట తరం పొందిన ఉద్యోగాలు మెజారిటీగా చిన్న స్థాయి వే తప్ప, నిర్ణయాధికరాలు కలిగిన ఉన్నత పదవులు కావు అన్నారు. ఆర్థికంగా స్వల్పంగా కుదుటపడినంత మాత్రాన సమాజంలో ఆ వ్యక్తికి ఎదుర్కొనే కుల వికక్ష అంతరించిపోదు అన్నారు.ఆర్థిక అభివృద్ధి అంటే సామాజిక ఎదుగుదల కాదని, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాన్ని గమనిస్తే అది కేవలం పార్టీ మధ్య పోరాటంలో కాకుండా, లోతైన సామాజిక పునాదులను కదిలించి ఒక వ్యూహంగా కనిపిస్తుంది అన్నారు.దళిత క్రైస్తవ వర్గాలే లక్ష్యంగా సాగుతున్న ఈ సామాజిక చదరంగం, ద్వారా స్వచ్ఛంద సంస్థల ఆర్థిక మామూలు దెబ్బ తీయడం ద్వారా, వాటి ద్వారా లబ్ధి పొందే లక్షలాదిమంది పేదల దళిత, క్రైస్తవ విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బ కొట్టే ప్రయత్నం జరుగుతుంది అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కేవలం మతంతో ముడి పెట్టడం ద్వారా, దళిత సమాజంలో హిందూ దళిత, క్రైస్తవ దళిత, అనే విభజన రేఖను గీసి, వారి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని లోతైన రాజకీయ ఎత్తుగడ అని ఆయ న అన్నారు.దళిత క్రైస్తవ ఐక్యతను విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకెళు తున్నదని, దళిత క్రైస్తవ ఓటు బ్యాంకులను అయోమయం సృష్టించి, వారి రాజకీయ ప్రాబల్యా న్ని తగ్గించే వ్యూహమే ఇందులో దాగి ఉందని ఆయన అన్నారు.ప్రభుత్వం అన్ని మతాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సామాజిక పెన్షన్ల పంపిణీ లో దేశానికి ఆదర్శం

## దేశంలోనే అతిపెద్ద సామాజిక భద్రత కార్యక్రమం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా

ప్రజా భూమి బ్యూర అన్నమయ్య

సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగోల రెడ్డయ్య యాదవ్ మరియు మాజీ డిసిసిబి సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అసెంబ్లీ షఫీ నాయక్ పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి టౌన్ పరిధిలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆత్మ గౌరవం, సాధికారత, ఆర్థిక భద్రతను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లపై భారీగా ఖర్చు ఖర్చు చేస్తోందని పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సహాయపడే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు మంత్రులు గ్రామస్థాయి కార్యకర్తల వరకు ప్రతి నెలా వ్యక్తిగతంగా పాల్గొంటున్నారని ఈ విధంగా పేదలకు సేవ చేయడంలో రాష్ట్రస్థాయి నాయకులనుండి గ్రామస్థాయి కార్యకర్తల వరకు పాల్గొంటున్నారని ఈ విషయం ఎంతో సంతృప్తకరమైనదని అప్పట్లో ఎన్టీఆర్ పెన్షన్లను 30తో ప్రారంభించగా ఈ రోజు కూటమి ప్రభుత్వం ?4,000కి పెంచి, ప్రతిఒక్కరికీ భరోసా కల్పిస్తోందని అన్నారు. దివ్యాంగులకు 6,000 ఇస్తున్నారని అందుకే పింఛను పంపిణీ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమంగా కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు విజయ భాస్కర్ పఠాన్ సాదుల ఘోర మైనార్టీ నాయకులు అరి పుల్ల చీరల సుధాకర్ యాదవ్ మాజీ ఎంపిటీసీ భాస్కర్ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ భాస్కర్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకే చల్లటి మినరల్ వాటర్ ఏర్పాటు

## మినరల్ వాటర్ ను ప్రారంభించిన టిడిపి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న బస్ స్టాప్ లో కూటమి నాయకు లు ఘనంగా చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కూటమి నాయకులు అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా,నల్లగారి భాస్కర్ రెడ్డి , గంగాధర్ రెడ్డి ,పులివెందుల మండల వైస్ ఎంపిపి విశ్వనాథ రెడ్డి , ఖాసీం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని పులివెందుల ప్రజలు, ప్రయాణి కుల దాహార్తిని తీర్చాలన్నదే మా లక్ష్యం అన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు, వారి స్ఫూర్తితో ఈ చల్లటి నీటి చలివేంద్రా న్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.?ముఖ్యంగా బస్టాండ్‌కు వచ్చే పేద ప్రజలు, ప్రయాణికులు ఈ వేసవి తాపానికి ఇబ్బంది పడకూడదని ఈ నిర్ణ యం తీసుకున్నాం అన్నారు.ప్రజా సేవ చేయడం లో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుంది అన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి, వాటికి పరిష్కారం చూపే దిశగా బీటెక్ రవి నాయకత్వం లో మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాం అన్నారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ కూడా ఇక్కడి ఏర్పాట్లను పరిశీలించి మా ప్రయత్నాన్ని అభినందించడం సంతోషకరం అన్నారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలందరూ వినియో గించుకోవాలని వారు తెలిపారు.?ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.



# కళా--రాజకీయాల కలయికలో ఆసక్తికర భేటీ: భానుచందర్‌ను కలిసిన వైస్సార్సీపీ నాయకుడు శశికాంత్ రెడ్డి



ప్రజా భూమి తొండూరు : సమాజంపై ప్రభావం చూపే రెండు శక్తివంతమైన రంగాలు --- కళలు మరియు రాజకీయాలు. ఈ రెండు రంగాలకు చెందిన ప్రముఖులు ఒకే చోట కలిసినప్పుడు ఆ భేటీకి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఏర్పడుతుంది. అలాంటి ఆసక్తికర సందర్భమే ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు భానుచందర్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన వేళ కనిపించింది.

## సమాజం, యువత, కళా రంగంపై విస్తృత చర్చ

ఈ భేటీ కేవలం మర్యాదపూర్వక పరిచయానికి మాత్రమే పరిమితం కాలేదు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, యువతకు మార్గదర్శకత్వం అవసరం, అలాగే కళా రంగం భవిష్యత్తు వంటి కీలక అంశాలపై ఇద్దరూ విశదంగా చర్చించారు.భానుచందర్ తన అనుభవాలను పంచుకుంటూ, సినీ రంగం కేవలం వినోదానికి మాత్రమే కాకుండా సమాజాన్ని ప్రభావితం చేసే శక్తిగా కూడా పనిచేస్తుందని పేర్కొన్నారు. మంచి కథలు, స్ఫూర్తిదాయక పాత్రల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.డి.వి. శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ, భానుచందర్ వంటి కళాకారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. యువతకు ప్రేరణనిచ్చే వ్యక్తిత్వం ఆయనదని, ఆయన నటనలో కనిపించే నిజాయితీ ఆయన వ్యక్తిగత జీవన విధానంలోనూ ప్రతిబింబిస్తుందని ప్రశంసించారు. ఇలాంటి వ్యక్తులతో చర్చలు జరగడం ద్వారా సమాజానికి ఉపయోగపడే ఆలోచనలు వెలుగులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. భానుచందర్ కూడా నాయకత్వంపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, ప్రజల కోసం పనిచేసే నాయకులు సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన శక్తిగా ఉంటారని తెలిపారు. రాజకీయాలు, కళలు వేర్వేరు మార్గాల్లో ఉన్నప్పటికీ, వాటి లక్ష్యం మాత్రం ఒకటే --- సమాజ అభివృద్ధి సాధించడం అని ఆయన స్పష్టం చేశారు.

# స్వచ్ఛ రథంతో పరిశుభ్రత



ప్రజాభూమి పోరుమామిళ్ల : గ్రామాలలో స్వచ్ఛత పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా స్వచ్ఛ రథాన్ని ఏర్పాటు చేసింది అని ఎంపీడీవో కార్యాలయ ఏవో రమణయ్య పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయావరణలో స్వచ్ఛ రథము ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యర్థ ప్లాస్టిక్, ఇనుము స్టీలు గాజు సీసాలు వంటి వాటిని ఈ వాహనం దగ్గర అందచేస్తే వాటి విలువకు సమానమైన నిత్యవసరాలు అందజేస్తారని చెప్పారు. మండలంలోని అన్ని పంచాయతీలలో తిరుగుతూ వ్యర్థాలను సేకరిస్తుంది అని చెప్పారు. పంచాయతీ అభివృద్ధి అధికారులు, పారిశుధ్య సిబ్బంది ఈ రథం నిర్వాహకులకు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ వలి, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.


# సర్పంచ్ ఆర్ ఎల్లయ్య సేవలు ప్రశంసినీయం-ఈవో జి. అశోక్



ప్రజాభూమి :కలికిరి: కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ఆర్ ఎల్లయ్య సేవలు ప్రశంసనీయం అని ఈవో అశోక్, ఎంపీడీవో భానుమూర్తి రావు కొనియాడారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ గా కాలపరిమితి ముగిసిన సందర్భంగా సర్పంచ్ లకు వార్డు మెంబర్లకు ఈవో అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గా తన పదవి కాలంలో కలికిరి మేజర్ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. అనంతరం సర్పంచ్ యల్లయ్యకు, వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానించి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్ ఎల్లయ్య మాట్లాడుతూ సర్పంచ్ గా కలికిరి గ్రామపంచాయతీ అభివృద్ధిలో నా పాత్ర ఉన్నందుకు గర్వపడుతున్నానని, నాకు సహకరించిన ఎంపీడీవో భాను మూర్తిరావు, డిప్యూటీ ఎంపీడీవో ఎండి రియాజుద్దీన్, ఈవో అశోక్, పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రెడ్డివారి యోగేష్ రెడ్డికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దివంగత సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వేంపల్లి ఖాదర్ బాషా, పి నశ్రీన్, ఎస్ చాంద్ బాషా, వి నూరున్నీసా, జి షాహినా, జే రమాదేవి, కె అల్లా బక్షు, ఎస్ బషీరున్నీసా, శాంతమ్మ, రఘు, ప్రవీణ్ కుమార్, మమత, రాజేశ్వరి, చంద్రకళ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచుల సేవలు అభినందనీయం

## - పదవీకాలం ముగియనున్న సందర్భంగా ఘన సత్కారం - జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె మండలంలోని అన్ని గ్రామాల సర్పంచుల సేవలు అభినందనీయమని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 2తో సర్పంచుల పదవీ కాలం ముగియనున్న సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని వైఎస్సార్ సభాభవనంలో వారికి ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు చేపట్టారని, పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు వారు నిరంతరం శ్రమించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ముందుండి, తమ అనుభవంతో గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళాయమ్మ, పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని సర్పంచులను అభినందించారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
గురువారం 02 ఏప్రిల్ 2025

# రాష్ట్ర ప్రజల బాగోగులు గురించి ఆలోచించేది మన కూటమి ప్రభుత్వం

: ఎమ్మెల్యే పులివర్తి నాని

### గణేష్ పురం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



చంద్రగిరినియోజకవర్గరామచంద్రాపురం మండలం గణేష పురం పంచాయతీ శాఖమూరి కండ్రిగ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని. పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి



నానికి ఘన స్వాగతం పలికిన అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎలా ఉన్నప్పటికీ ... ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నెల 1వ తేదీ క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేసి..... గ్రామ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా1వ తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా రామచంద్రాపురం మండలం గణేష్ పురం పంచాయతీలోని శాఖమూరి కండ్రిగ గ్రామంలో అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లను ఎమ్మెల్యే స్వయంగా పంపిణీచేశారు.పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అధికారుల సహాయ సహకారాలతో నియోజకవర్గ వ్యాప్తంగా 100% పింఛను పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల చేతుల మీదుగా సామాజిక పెన్షన్ పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. రేణిగుంట అన్నదాన సత్రం వీధి రెండవ వార్డులో సచివాలయం సిబ్బందితో కలిసి, టిడిపి నాయకులు, ఎన్టీఆర్ భరోసాసామాజిక పెన్షన్ను, వయోవృద్ధులకు , దివ్యాంగులకు, తెల్లవారకముందే పెన్షన్ ను, నెలమొదటి రోజు ఒకటవ తేదీటచన్గా అందజేశారు. పెన్షన్ అందుకున్న అవ్వతాతలు ,వికలాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాభాష, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాధన్, 169 బూత్ ఇంచార్జ్ మైనార్టీ నాయకుడు నవాబ్, ఎలుమలై రెడ్డి, విద్యాసాగర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### -మండల అధ్యక్షుడు ఎం సుధాకర్ నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని కాటూరు గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లు అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. బుచ్చినాయుడు కండ్రిగ మండల అభివృద్ధి అధికారిణి వెంకటరత్నమ్మ మాట్లాడుతూ మండలంలో ప్రతి నెల 5,022 మంది లబ్ధిదారులకు మొత్తం ?2,14,51,000 పింఛన్లు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు పింఛన్ వివరాలు ఇలా ఉన్నాయి

వృద్ధాప్య పింఛన్ -- 1476, వికలాంగుల పింఛన్ -- 876, విధవ పింఛన్ -- 1000 అభయహస్తం -- 126, సికెడియూ -- 14, డీయూపీ -- 33, కుష్టు వ్యాధిగ్రస్తులు -- 2 పీహెచ్ -- 9, ఒంటరి మహిళలు -- 74, తాటి తాపీలు -- 5, సంప్రదాయ మోచీలు -- 7 మండల అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే అసలైన విజయమని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజల నమ్మకమే ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## ప్రజల సంక్షేమమే లక్ష్యం -- ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి 1వ వార్డు, తిరుమల రెడ్డి నగర్‌లో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



కార్యక్రమంలో తుడా ఛైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పెన్షన్లు అందించడం ప్రభుత్వ నిబద్ధతకునిదర్శనమని పేర్కొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### రేణిగుంట మండలం గురవరాజుపల్లి గ్రామ పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగాఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం రేణిగుంట మండలం గురవరాజుపల్లి గ్రామ పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ,శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ బానుప్రకాష్ రెడ్డిలతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో మార్చి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,63,368 మంది ఫించన్ దారులకు సుమారు 113.59 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్ కు తెలిపారు. రేణిగుంట మండలం గురవరాజ పల్లి గ్రామ పంచాయితీ నందు ఫిజికల్ హ్యాండీ క్రాఫ్ట్ కింద ఎస్. విజయకుమార్ రూ 15,000, దేవణమ్మ రూ, 6,000, వృద్ధాప్య పెన్షన్ కింద మునెమ్మ రూ.4000, వితంతు పెన్షన్ కింద చిత్ర రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. అనంతరం పెన్షన్ దారులతో మాట్లాడతూ వారి ఆరోగ్య సమస్యలు సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్తే సంబందిత మందులను సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే తెచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినపుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, ఎంపిడిఓ రవిచంద్ర, ప్రభురావు,పంచాయతీ సెక్రటరీ రేవతి, వి ఆర్ ఓ శంకరయ్య,సచివాలయం సిబ్బంది తదితర అధికారులతో పాటు,టిడిపి నేతలు, ముని చంద్రారెడ్డి, నారాయణ, వెంకట ముని రెడ్డి, టీ మునికృష్ణ, కన్నా రెడ్డి, మునికృష్ణ, నిరంజన్, పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది సారు..... ప్రభుత్వాల వైఫల్యమా....... (లేక) స్థానిక అధికారుల నిర్లక్ష్యమా......?

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

ఆధార్ లేదు... రేషన్ లేదు... ఓటర్ కార్డు లేదు... పక్కా ఇల్లు లేదు... వర్షం వస్తే గుడిసెల్లో కాదు... బడిలోనే జీవనం! సత్యవేడు నియోజకవర్గం – పిచ్చాటూరు మండలం – రెప్పం పట్టు యానాది కాలనీ. ప్రభుత్వాలు గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి పెద్ద ఎత్తున ప్రకటనలు చేస్తున్నా... పిచ్చాటూరు మండలంలోని రెప్పం పట్టు యానాది కాలనీ పరిస్థితి మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా కనిపిస్తోంది. ఈ కాలనీలో నివసిస్తున్న 22 నిరుపేద కుటుంబాలకు ఇప్పటికీ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు లేవు. పక్కా ఇళ్లు లేక శిధిలమవడానికి సిద్ధంగా ఉన్న పూరి గుడిసెల్లో నాలుగు, ఐదుగురు సభ్యులు గుంపుగా జీవనం సాగిస్తున్నారు. ఎప్పుడు కూలిపోతాయో తెలియని గుడిసెల్లో పిల్లలు, వృద్ధులు రోజులు గడుపుతున్నారు. కాలనీలో విద్యుత్ సౌకర్యం కూడా అంతంత మాత్రమే, డ్రైనేజీ వ్యవస్థ లేదు, మౌలిక వసతులు కనిపించవు. ప్రభుత్వ పథకాలు పేపర్లలో మాత్రమే ఉన్నాయా? అనే అనుమానం కలిగించేలా ఈ కాలనీ పరిస్థితి ఉంది.అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే...వర్షం కురిస్తే గుడిసెల్లో ఉండలేని పరిస్థితి.అప్పుడు ఈ కుటుంబాలు దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో తలదాచుకొని రోజులు గడుపుతున్నారు. కాలనీలో 15--



20 మంది చిన్నారులు పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నారు. చదువు, గుర్తింపు పత్రాలు, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన లేకపోవడంతో వారి భవిష్యత్తు చీకట్లో పడుతోంది. కాలనీ మహిళలు మల్లీశ్వరి, లక్ష్మి, జయపురి లక్ష్మి, రాణి, లక్ష్మమ్మ, రాజ్యలక్ష్మి, జయమ్మ, నాగమ్మలు మీడియాతో మాట్లాడుతూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. "మాకు పెన్షన్ లేదు, రేషన్ కార్డు లేదు, ఓటర్ కార్డు లేదు... ఇళ్ల స్థలం ఉన్నా కొత్త ఇళ్లు మంజూరు కాలేదు. 25--30 సంవత్సరాలుగా ఇదే గుడిసెల్లో జీవిస్తున్నాం" అంటూ కన్నీరు పెట్టుకున్నారు.ఇన్ని సంవత్సరాలుగా అధికారులు ఎందుకు పట్టించుకోలేదు? ఎమ్మా ర్వో, ఎంపీడీవోలకు ఈ కాలనీ కనిపించలేదా?అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికుల్లో వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రెప్పం పట్టు యానాది కాలనీని సందర్శించి ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు,ఓటర్ కార్డులు,పక్కా గృహాలు విద్యుత్, మౌలిక వసతులు కల్పించి పిల్లలను పాఠశాలల్లో చేర్పించి ఈ నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

# సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సభ - ముఖ్యఅతిథిగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్





తిరుపతి రూరల్ మండల వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు.వీడ్కోలు సభకు ముఖ్యతిథులుగా హాజరైన రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు విడుదల మాదవ రెడ్డి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునీశ్వర రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భానుకుమార్ రెడ్డి. పాల్గొన్నారు. పంచాయతీ సర్పంచ్ కేవీ నాగభూషణమ్మతో పాటు వార్డు సభ్యులు దీపశ్రీ, మంజుల, కవిత, మహేశ్వర్రెడ్డి, పృధ్వీ, శాంతమ్మ, సుధ, మురుగ, వెంకట సుబ్బమ్మలను గ్రామస్తుల సమక్షంలో ఘనంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సత్కరించారు. వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు



అందరి సహకారంతో నభూతో నభవిష్యతి అన్న చందంగా పంచాయతీని అభివృద్ధి చేశారు. రాజకీయ పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీనికి ప్రగతి పథంలో నడిపించారు. అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల సహాయ, సహాకారలతో గ్రామ పంచాయతీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. గ్రామ అభివృద్ధిలో ఎంపీపీ, ఎంపీటీసీల సహకారం కూడా మరువలేనిది, గ్రామస్తుల సమక్షంలో గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులకు





సత్కారం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. పాలకవర్గంవున్నా, లేకున్నా ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు. ఏప్రిల్ 2వ తేదీ తరువాత సర్పంచ్లు, వార్డు సభ్యులు అందరూ మాజీలవుతారు. పదవీ కాలం ముగుస్తుందే తప్ప ప్రజలకు సేవచేయడానికి మీరు ఎప్పుడు ముందుండాలి అన్నారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన వైఎస్ఆర్ సీపీ స్థానిక నేతలు నారాయణరెడ్డి, శివశంకర్ రాజు, బత్తల గోపి, రమేష్, మహమ్మద్ ఖాసీమ్ లు వున్నారు.

# రాష్ట్ర కిషన్ మోర్చా సభ్యులుగా అమ్మపాలెం రమణారెడ్డి

### రాష్ట్ర కిషన్ మోర్చా నూతన సభ్యులను ఘనంగా సత్కరించిన కోలా ఆనంద్

### పార్టీకి కష్టపడిన కార్యకర్తలకే పదవులు...కోలా ఆనంద్

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర సభ్యులుగా అమ్మపాలెం రమణారెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సూచనలుతో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నియమించడం జరిగినది. నూతన సభ్యులు అమ్మపాలెం రమణారెడ్డిని శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి దేవస్థానం శేషావస్త్రం, పూలమాలతో కోలా ఆనంద్ సత్కరించి, అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలుపుతూ... శ్రీకాళహస్తిలో పార్టీ అభివృద్ధి కోసం శక్తీవంచన లేకుండా కృషిచేయాలని రమణారెడ్డికి సూచనలు చేశారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు మునస్వామీ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలను నూతన సభ్యులు అమ్మపాలెం రమణారెడ్డి తెలియజేస్తూ.. గతంలో కూడా జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేశానని, ఇప్పుడు కూడా పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని రమణారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడి బాలాజీ, కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు బాగీతి వెంకటేష్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుర్రకాల్వ వేణు గోపాల్, అర్బన్ మండలం ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, ఇరబోయిన లోకేష్ యాదవ్, దళిత మోర్చా అధ్యక్షుడు గదిపాకుల యతీష్, బీజేపీ నేతలు మద్దు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, ఆముదాల మునిరాజా, ఈమ్మిడిశెట్టి మోహన్, హుకీం సింగ్, రాజా రాయల్, పిలుసు బాల, శ్రీకర్ నాయుడు, పోలి రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పెనగలూరు మండలం, నారాయణ నెల్లూరు గ్రామశీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్


### మ్యుటేషన్, 22 ఏ, రీ--సర్వే, రెవెన్యూ, పి జి ఆర్ ఎస్, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర , ఐ వి ఆర్ ఎస్ ల ప్రత్యేక దృష్టి పెట్టాలి

### సచివాలయ సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావులి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

పెనగలూరు మండలం, నారాయణ నెల్లూరు గ్రామశీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్. బుధవారం తిరుపతి డివిజన్, పెనగలూరు మండలం, ఎమ్మార్వో కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ఆకస్మికంగా తనిఖీ చేసి మ్యుటేషన్లు, పాస్‌బుక్ పంపిణీ, పీజీఆర్ఎస్, ఐవీఆర్ఎస్



మరియు రీసర్వే ప్రక్రియ పురోగతి గురించి ఆరా తీసి, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. పెనగలూరు మండలం, నారాయణ నెల్లూరు గ్రామాన్ని సందర్శించి, మండల ఎంపీడీఓ, ఎమ్మార్వో మరియు సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీలో పాల్గొని లబ్ధిదారులతో పెన్షన్ పంపిణీ చేసే విధానాన్ని గురించి అడిగారు.. అనంతరం నారాయణ నెల్లూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి సచివాలయ సిబ్బంది వారు ప్రజలకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. మ్యుటేషన్, 22 ఏ, రీ--సర్వే, రెవెన్యూ, పి జి ఆర్ ఎస్, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర , ఐ వి ఆర్ ఎస్ ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సచివాల సిబ్బందికి కేటాయించిన విధులను అంకితభావంతో పూర్తి చేయాలన్నారు. అలా చేయని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అమరేశ్వరి, ఎంపీడీవో విజయరావు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు

గురువారం 02 ఏప్రిల్ 2025

# అభివృద్ధి, సంక్షేమం అన్ని గ్రామాలకు విస్తరిస్తాంకంబాక్కంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పెన్షన్ పంపిణీ, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి :వరదయ్యపాలెం

వరదయ్యపాలెం మండలం కంబాకం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛన్ పంపిణీ చేశారు. అనంతరం వరదయ్యపాలెం నుండి కంబాకం వరకు రూ.33 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. తదుపరి మెయిన్ రోడ్డు నుండి గోవర్ధనపురం హైస్కూల్ వరకు రూ.7.00 లక్షల తో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా హైస్కూల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే పాఠశాల కు ప్రహరీ గోడ లేకపోవడం, కిచెన్ షెడ్ కొరత ఉండడం గుర్తించారు. వెంటనే జిల్లా కలెక్టర్, డిపిఓ లకు ఎమ్మెల్యే ఫోన్ చేసి పాఠశాలకు ప్రహరి గోడ, కిచెన్ షెడ్ ఆవశ్యకతను వివరించి, వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.వరదయ్యపాలెం లో తుడా నిధులు రూ.40 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సందర్శించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు.




**ఎంపీడీవో గైర్హాజరుపై ఎమ్మెల్యే ఫిర్యాదు**

బుధవారం ఉదయం వరదయ్యపాలెంలో జరిగిన పెన్షన్ పంపిణీ, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎంపీడీఓ గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసహనం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్, డీపీఓ లకు ఫోన్ చేసి ఎంపీడీఓ పెన్షన్ పంపిణీ, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరుకాక పోవడం పై ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓ పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా అధికారులను కోరారు.

టిడిపి నేత శ్రీనివాసులకు ఎమ్మెల్యే పరామర్శ గుండె సమస్యతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వరదయ్యపాలెం తెలుగుదేశం పార్టీ నేత శ్రీనివాసులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం పరామర్శించారు.శ్రీనివాసులు తాజా ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజా జీవితంలోకి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కంబాకం సర్పంచ్ దీప, టీడీపీ నాయకులు మురళి నాయుడు, ఎస్సీ సెల్ రమణయ్య, చెంగయ్య, కోటేశ్వరరావు, హరిప్రసాద్ చౌదరి,బాలరాజు,బీజేపీ మండల అధ్యక్షుడు ఢిల్లీ రాయల్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తడ శ్రీను, అన్నీ శాఖల డీఈ లు, ఏఈ లు, అధికారులు అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా గర్వించేలా అమరావతి రాజధాని

- 34 వేల ఎకరాల భూములిచ్చిన రైతుల త్యాగాన్ని రాష్ట్రం మరిచిపోదు
- అద్భుత రాజధానిగా అమరావతి నిర్మాణంతో చంద్రబాబు నాయుడు మరోసారి తన బ్రాండ్ చాటడం ఖాయం
- మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడిన జగన్ రెడ్డి డ్రామాలకు ఇక చెల్లు
- రాష్ట్రాలకు రాజధానులే ఉండవంటూ ఈ రోజు మరో కొత్త రాగం అందుకున్నారు
- శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

రాష్ట్ర రాజదానిగా అమరావతిని చట్టబద్ధం చేస్తూ లోక్ సభలో బిల్లు పెట్టడం చాలా సంతోషకర పరిణామం అని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బుధవారం నాడు పాత్రికేయులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిని రాజధానిగా ఏపీ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కేంద్రం అంగీకరించడం మరింత శుభపరిణామం అని అన్నారు.దేశంలోనే మొదటిసారిగా ల్యాండ్ పూలింగ్ విధానాన్ని అంగీకరించి చంద్రబాబునాయుడు మీద నమ్మకంతో 34 వేల ఎకరాలు ఇచ్చిన అమరావతి రైతులు మేలును రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని తెలిపారు. లోకసభలో అమరావతికి చట్టబద్ధత లభించడంతో భూముల విలువ పెరగడంతో పాటు మరిన్ని పెట్టుబడులు వస్తాయని అన్నారు. అలాగే రాజధాని పరిధిలో నిర్మాణం రంగం కూడా మరింత జోరందుకుంటుందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి సృష్టించిన గందగోళ వాతావరణానికి ఈ రోజుతో తెరపడిపోయిందని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు రాజధాని అమరావతిలో తాను ఇల్లు కట్టుకుంటున్నానని ప్రజలను నమ్మించి అధికారంలోకి రాగానే సౌత్ ఆఫ్రికా దేశం తరహాలో మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి రాజధాని పై కుట్రపురితంగా రాజధాని నిర్మాణ పనులను ఆలస్యం చెయ్యడం జరిగింది. అలాగే సీఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అని కూడా సెలవిచ్చారు..అంటే యల్లహంకలోని 29 ఎకరాల ప్యాలెస్,హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో ఉంటే వాటిని రాజధాని అనుకోవాలేమో అని వాపోయారు.అసలు రాజ్యాంగంలో రాజధాని అనే పదమే లేదంటూ ఈ రోజు మరో కొత్తరాగం అందుకుని రేపు మేము అధికారం లోకి వస్తే నేడు మీరు చేసిన శాసనసభ చట్టం మార్చడం మాకు ఎంత పని అనడం చుస్తే ఇప్పటికీ రాజధానిగా అమరావతి ఉండకూడదు అనే విక్రతబుద్ధి బయట పెట్టుకున్నాడు అని తెలిపారు.. ఇటువంటి వ్యక్తి పార్టీని ఆంధ్రప్రదేశ్ లో లేకుండా ఉండేలా ప్రజలు చూడాలని కోరారు. అలాగే ఇప్పుడు కొత్తగా రాజధాని కాదు మావిగన్ అని పేరుతో మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా ఏర్పాటు చెయ్యలని అనడం చూస్తే జగన్ మానసిక పరిస్థితి ఎంటో తెలియడం లేదు. ఆయన ఎప్పుడు ఏ మాట్లాడుతారో తెలియదు..ఇలాంటి వ్యక్తి



ముఖ్యమంత్రిగా ఎలా ఉన్నారో రాష్ట్ర ప్రజలకు కూడా అర్థం కావడం లేదు అన్నారు. రాష్ట్ర ప్రజల కుడా ఇలాంటి వ్యక్తిని రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని పరిస్థితి అని వాపోయారు.

**రెండు నాల్కుల దోరణి వైకాపా పార్టీ ది.బొజ్జల**

ఏప్రిల్ ఒకటిన పార్లమెంటు లో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి ని చట్టం చేస్తు నేడు బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే వైకాపా పార్టీ పార్లమెంటు బయట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అమరావతిని వ్యతిరేకించడం లేదంటారు..లోపల కెళ్లాక బిల్లును వ్యతిరేకిస్తున్నామని బయటకొస్తారు. రాష్ట్రానికి రాజధాని అనేది ఆషామాషీ విషయం కాదు..అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం...ఇలాంటి కీలక విషయంపై వైసీపీకి ఒక స్పష్టత లేదని ఎద్దేవా చేశారు.

**రాష్ట్రానికి నడిబొడ్డున అమరావతి ఉంది..బొజ్జల**

రాజధానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులను సర్వనాశనం చేయాలని జగన్ రెడ్డి ప్రయత్నించారు. కులాల పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు...వైసీపీ డ్రామాలు, కుట్రలన్నింటికి ఈ రోజుతో ఫుల్ స్టాప్ పడినట్టే ఇప్పటి వరకు మనకు రాజధాని లేదనే బాధ రాష్ట్ర ప్రజలను కలచివేస్తుండేది...పొరుగు రాష్ట్రాల ప్రజలు మన రాజధాని గురించి అడిగితే సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రజలు ఉండేవారు.ఇప్పటి నుంచి ఆ బాధ లేదు ఇకపై అమరావతి అద్భుత నగరంగా ఆవిష్కరించబడబోతోంది..అమరావతి మా రాజధాని అని తల ఎత్తుకుని చెప్పడం జరుగుతుందని తెలిపారు. అలాగే చంద్రబాబు నాయుడి బ్రాండ్ అంటే ఏంటో మరోసారి దేశం మొత్తం ఇకపై చుస్తుంది అని, రాజధాని అమరావతికి ఇప్పటికే 66 జాతీయ సంస్థలు వచ్చాయి..60కి పైగా హైరేజ్ టవర్ల నిర్మాణం జరుగుతోంది,జాతీయ క్వాంటమ్ మిషన్ చేపట్టిన దేశంలోని మొదటి క్వాంటమ్ వ్యాలీ కూడా అమరావతిలోనే కావడం ప్రజలందరూ ఆనందించే విషయం అని ఇకపై భవిష్యత్తులో రాష్ట్రమంతా గర్వించేలా అమరావతిని చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దడం ఖాయమని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు.

# సంక్షేమానికి పర్యాయపదంగా నిలిచిన టిడిపి

**-డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

సంక్షేమం మరియు సామాజిక న్యాయానికి అధిక ప్రాధాన్యతనిస్తూ గడచిన నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి పర్యాయపదంగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా "పేదల సేవలో... ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి పట్టణం, 18 వ వార్డు పరిధిలోని లబ్ధిదారుల వద్దకు కెళ్లి పింఛన్ సొమ్మును అందించడం జరిగింది. సంక్షేమంతో పాటు పేదల సర్వతోముఖాభివృద్ధి సాధనే లక్ష్యంగా చేసుకున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ప్రజారంజక పాలన అందించడంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తూ, గత వైసిపి ప్రభుత్వంలో దివ్యాంగుల పెన్షన్ ను ఒక్క రూపాయి కూడా పెంచకుండా నిరాదరణకు గురి చేస్తే, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు పెంచి అందిస్తోందని కొనియాడారు. "పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం" అన్న ఎన్టీఆర్ ఆలోచనలను తుచ తప్పకుండా ఆచరణలో పెడుతూ, కేవలం సామాజిక భద్రతా పింఛను పంపిణీకి మాత్రమే నెలకు సుమారు రెండు వేల ఏడు వందల కోట్ల రూపాయలు వెచ్చించి ఆర్తులను అందుకుంటున్న గొప్ప ప్రజా ప్రభుత్వం మనది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడు,సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ అధ్యక్షుడు డి.వి.నారాయణ,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, మైనారిటీ నాయకుడు సయ్యద్ చాంద్ బాషా,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ మరియు స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పెత్తందారులపై చర్యలు తీసుకోండి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

గిరిజనుల భూములను ఆక్రమించి, వారిపైనే దౌర్జన్యానికి దిగుతున్న పూడి గ్రామానికి చెందిన పెత్తందారులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయం వద్ద పూడి గిరిజనులకు సంఘీభావంగా కేవీపీఎస్, ఏపీ గిరిజన సంఘం, ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రతిఘటన- రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ కొన్ని అగ్రకులాల పెత్తనం వల్ల సామాజిక అంతరాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయని వాపోయారు. పూడిలో ఎరుకుల తెగకు చెందిన కంపా గోపాల్ కుటుంబాన్ని అక్కడి పెత్తందారులైన నరసింహులు నాయుడు మాధవ నాయుడు, రత్నయ్య నాయుడు వేధిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమన్నారు. మంగళవారం గోపాల్ భూమిలో కొబ్బరి చెట్లు నాటి వస్తే బుధవారం వాటిని పెత్తందారులు తొలగించారని మండిపడ్డారు. వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో స్పందించి బాధితులకు న్యాయం చేసే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, కేవీపీఎస్ నాయకులు గంధం మణి, బాధితులు పాల్గొన్నారు.



# కావలివారిపల్లి పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

పాకాల మండలం కావలి వారి పల్లి పంచాయతీలో బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటించారు. ఆయన పంచాయతీకి చేరుకోగానే ఎమ్మెల్యేకిమహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సుమారు రెండు సంవత్సరాల కాలంలో పాకాల మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో పాకాల మండలం కావలివారిపల్లి పంచాయతీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తున్నా అన్నారు. కావలివారిపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని కావలివారిపల్లి పంచాయతీలో మూడు త్రాగునీటి బోర్లు ,ఇతర అభివృద్ధి పనులు చేశామని తెలిపిన తెలిపారు. పంచాయతీలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమాలు అందుతున్న తీరును వారిని అడిగి తెలుసుకొని ... గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రజల వద్ద నుంచిఅర్జీలు స్వీకరించారు. తదుపరి గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఇకపై కార్మికులకు చీకటి రోజులు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తున్న నేపథ్యంలో ఇకపై కార్మికులకు చీకటి రోజులు తప్పవని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను కార్పొరేట్ల చేతుల్లో కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని కార్మిక సంఘాలు ఘోషిస్తున్నా మోడీ ముందుకే వెళ్లడం శోచనీయమన్నారు. లేబర్ కోడ్లు అమలయితే కార్మికులు పూర్తిగా వారి హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ మనసు మారి, పాత కార్మిక చట్టాలను అమలు చేసే వరకు కార్మికులు బ్లాక్ డే నిరసనలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు. సీఐటీయూ నాయకులు గంధం మణి, మణి, ఐఎఫ్టీయూ నాయకులు కల్పన, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.




# డక్కిలి రైతు భరోసా కేంద్రాన్ని, సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

వెంకటగిరి /డక్కిలి ఏప్రిల్ 01: డక్కిలి మండలం నాగోలు, చావలపల్లి సచివాలయంలను ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, శ్రీకాళహస్తి ఆర్డీఓ బానుప్రకాష్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేసారు. బుధవారం మధ్యాహ్నం డక్కిలి మండలం నాగోలు,చావలపల్లి సచివాలయంల నందు సిబ్బంది, వారి పని తీరు, పి 3 పై ప్రజలతో కలసి మెలసి మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. మ్యుటేషన్, 22 ఏ, రీ--సర్వే, రెవెన్యూ, పి జి ఆర్ ఎస్, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర , ఐ వి ఆర్ ఎస్ లపై సచివాలయ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది, వారి పని తీరు, పి 3 పై ప్రజలతో కలసి మెలసి మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. మ్యుటేషన్, 22 ఏ, రీ--సర్వే, రెవెన్యూ, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, ప్రత్యేక దృష్టి పెట్టి త్వరతగతిన పరిష్కరం చూపాలన్నారు. మీకు కేటాయించిన విధులను అంకితభావంతో చేయాలని తెలిపారు అలా చేయని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్,ఎమ్ పి డి ఓ రవీంద్ర బాబు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# పుత్తూరు లోని పరమేశ్వర మంగళం గ్రామం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి పనులను పరిశీలించిన తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

ఈరోజు తిరుపతి రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ పుత్తూరు లోని పరమేశ్వర మంగళం గ్రామం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి పనులను పర్యవేక్షించారు. జాతీయ రహదారి విస్తరణ పనులలో కొన్ని సమస్యలు ఉన్నందున, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్కడి నివాస గృహాల యజమానులతో మాట్లాడి, రహదారి విస్తరణ పనులకు ఆటంకం కలిగించకుండా అధికారులకు సహకరించమని అక్కడి గృహ యజమానులతో చర్చించారు. ఎవరికైనా నష్టపరిహారం విషయం లో అసంతృప్తి ఉంటే జిల్లా కలెక్టరు వద్ద ఆర్బిట్రేషన్ వేసుకొమ్మని సూచించారు. అలాగే జాతీయ రహదారి విస్తరణ కు సంబంధించిన అధికారులకు, సదరు సమస్యలను పరిష్కారం చేసి, పనులను పూర్తి చేయవలసింది గా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చిన్న వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ తరపున రాజరావు మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.



# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ -- భోజన నాణ్యత, విద్యా ప్రమాణాలపై సంతృప్తి : జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

వెంకటగిరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య కూర్చొని వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ ఆప్యాయంగా వారితో ముచ్చటించారు.విద్యార్థుల ఆంగ్ల భాషా ప్రావీణ్యం, ఆత్మవిశ్వాస స్థాయిని అంచనా వేయడానికి వివిధ ప్రశ్నలు అడిగి వారిని ప్రోత్సహించారు. విద్యార్థులతో సాన్నిహిత్యంగా మాట్లాడుతూ, వారి అభిరుచులు, లక్ష్యాలు తెలుసుకొని ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి ప్రతిభను గుర్తించి, ప్రత్యేకంగా పెన్నును బహుమతిగా అందజేసి "శభాష్" అంటూ అభినందించడం అందరి దృష్టిని ఆకర్షించింది.మధ్యాహ్న భోజనం రుచికరంగా, పోషకాహారంతో సమృద్ధిగా ఉండటంపై కలెక్టర్ గారు సంతృప్తి వ్యక్తం చేశారు. భోజన తయారీ, పంపిణీ విధానం, పరిశుభ్రత ప్రమాణాలు,మరియు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో జిల్లా విద్యాశాఖ తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 02 ఏప్రిల్ 2025

## వెంకటగిరి మండలం గుండ్లసముద్రం ఎస్టీ కాలనీలో ఘనంగా గృహాల సముదాయం ప్రారంభం

### పి-4 కార్యక్రమం భాగంగా టీవీఎస్ శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గృహప్రవేశాలు.

### గ్రామీణ పేదలకు గృహ వసతి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

గ్రామీణ పేదలకు గృహ వసతి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగా పి-4 కార్యక్రమం ద్వారా గృహ సముదాయాలను నిర్మించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం వెంకటగిరి మండలం చింతగుంట పంచాయతీ పరిధిలోని గుండ్లసముద్రం ఎస్టీ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం మరియు టి వి ఎస్ శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్మించిన నూతన గృహ సముదాయాలను జిల్లా కలెక్టర్ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణలు ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ పేదలకు గృహ వసతి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంవత్సరం క్రితం ఈ గ్రామాన్ని సందర్శించినప్పుడు ప్రజలు గుడిసెల్లో నివసిస్తున్న దుస్థితి తనను కలచివేసిందని, ఆ పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు సమగ్ర ప్రణాళికతో రూ.2.74 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టును అమలు చేసినట్లు చెప్పారు. గుండ్లసముద్రం గ్రామంలో మొత్తం 25 కుటుంబాలు, 91 మంది జనాభా ఉన్నారని, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా త్రాగునీటి ప్లాంట్, బోరు బావులు, చేతి పంపులు, పైపు కల్వర్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి 3 సెంట్ల ఇంటి స్థలం, ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా త్రాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, గ్రామానికి రోడ్డు సదుపాయం ఏర్పాటు చేయడం జరుగిందన్నారు. 25 కుటుంబాలకు 520 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2 బి హెచ్ కె గృహాలు, ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి, స్నాన గది సౌకర్యాలు, 750 లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను తొలగించడం, స్థలాన్ని శుభ్రపరచడం, చదును చేయడం, కొత్త ఇళ్లకు క్యూరింగ్ చేయడం వంటి పనుల్లో గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. టీవీఎస్ సంస్థ మరియు డిఆర్డిఏ సహకారంతో ప్రతి కుటుంబానికి సుమారు 10 గొర్రెలు అందించి స్థిరమైన ఆదాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధిగా ఎదగాలని ప్రజలకు సూచించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హులైన వారు గృహ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం--ప్రైవేట్ భాగస్వామ్యంతో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. టీవీఎస్ శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ మేనేజర్ పలని స్వామి మాట్లాడుతూ 2011 నుండి 5 రాష్ట్రాల్లో 2500 గ్రామాల్లో సేవలు అందించినట్లు తెలిపారు. వెంకటగిరి పరిధిలో 100 గ్రామాల్లో 21,000 కుటుంబాలకు సేవలు అందించామని, రాష్ట్రంలో రూ. 6.5 కోట్లతో విద్య, ఆరోగ్యం, తాగునీరు, మౌలిక వసతుల రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 9 పాఠశాలల్లో 1,000 మందికి పైగా విద్యార్థులకు విద్యా నైపుణ్యాలు, 15 గిరిజన గ్రామాల్లో శుద్ధి చేసిన తాగునీటి సదుపాయం కల్పించామన్నారు. టి వి ఎస్ శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ ప్రతినిధి జై సింగ్ మాట్లాడుతూ, ఈ గృహప్రవేశం గ్రామ ప్రజల జీవితాల్లో ఒక మలుపు అని తెలిపారు. గుండ్లసముద్రాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, టీవీఎస్ ట్రస్ట్ కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన సుబ్బమ్మ మాట్లాడుతూ, సంవత్సరాలుగా గృహాలు లేక ఇబ్బందులు పడుతున్న తమకు నూతన గృహాలు కల్పించినందుకు టీవీఎస్ ట్రస్ట్, ప్రభుత్వం, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజా సోము, సీపీఓ రాజశేఖర్, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, టీవీఎస్ సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడవాడలా ప్రభుత్వ పెన్షన్ పంపిణీ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం , ఎలమండ్యం గ్రామంలో, ప్రభుత్వ సామాజిక పంపిణీలో భాగంగా సచివాలయం సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు, ప్రభుత్వపెన్షన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని, విజయవంతంగా నిర్వహిస్తోందని, అందులో భాగంగా, ప్రతినెల 1వ తేదీ అవ్వ ,తాతలకు, వికలాంగులకు ప్రభుత్వ సామాజిక పెన్షన్ను పంపిణీ చేశామని అన్నారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి,186 బూత్ కన్వీనర్ బాలకృష్ణ, సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చమ్మ అగ్రహారంలోని మోడల్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

నియోజకవర్గ పరిధిలోనిపాకాల మండలం, అచ్చమ్మ అగ్రహారం పంచాయతీ పర్యటనలో భాగంగా మోడల్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే పులివర్తి నాని సందర్శించారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న వినాయక స్వామి వారికి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాలలోని వసతులు, పరికరాలు గురించి తెలుసుకొని ఇంకా ఏమైనా వసతులు కల్పనకు తనవంతు సహాయం కావాలా అని పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిన యువనాయకుడు మంత్రి నారా లోకేష్ అని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బోధన అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం.పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసి తన ప్లేటును తానే స్వయంగా కడిగిన ఎమ్మెల్యే ప్రతి రోజూ వడ్డిస్తున్నా మేనును... ఉపాధ్యాయులు బోధన తీరు గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా తుంబురు తీర్థ ముక్కోటి..!

### -- తీర్థ స్నానమాచరించిన 12, 235 మంది భక్తులు..



ప్రజా భూమి ప్రతినిధి, తిరుమల:
(చంద్రగిరి)

తిరుమలలోని శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థంగా భాసిల్లుతున్న తుంబురు తీర్థ ముక్కోటిలో మార్చి 31 మరియు ఏప్రిల్ 01 తారీఖుల్లో 12 వేల మందికి పైగా భక్తులు పాల్గొని తీర్థ స్నానమాచరించారు. ఈ క్రమంలో టీటీడీ విస్తృత ఏర్పాట్లు:– టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు అధికారులు తుంబురు తీర్థానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా మార్చి 31వ తేదీ ఉదయం 6 గంటల నుండి నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు భక్తులకు శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు.ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులు భోజనం చేసేందుకు వీలుగా అవసరమైన షెడ్లు, మార్గమధ్యంలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్తమా, స్థూల కాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని, 12 ఏళ్ల లోపు పిల్లలను తీర్థానికి అనుమతించలేదు. పాపనాశం వద్ద పార్కింగ్ సమస్య కారణంగా భక్తులను ఆర్టీసీ బస్సులలో మాత్రమే అనుమతించారు. తుంబురు తీర్థానికి అటవీ మార్గంలో వెళ్ళే సమయంలో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రేడియో మరియు బ్రాడ్కాస్టింగ్ విభాగం ఆధ్వర్యంలో నిరంతరాయంగా ప్రకటనలు చేశారు.ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తుంబురు తీర్థం, పాపనాశం వద్ద పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ అదనపు సిబ్బందిని నియమించారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు సేవలందించేందుకు అంబులెన్స్లను, పారామెడికల్ సిబ్బందిని అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. మరోవైపు టీటీడీ భద్రతా విభాగం, పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కలసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.టీటీడీ కల్పించిన అన్నప్రసాదాలు, తాగునీరు, ఇతర ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.టీటీడీ చేసిన ఏర్పాట్లను వివిధ విభాగాధిపతులు పర్యవేక్షించారు.



## తుంగా కాంతమ్మకు ఘన నివాళులు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని గణేష్ పురం పంచాయతీ కందులవారి పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు టి.భాస్కర్ నాయుడు తల్లి తుంగా కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం టిడిపి నాయకుడు టి భాస్కర్ నాయుడు స్వగృహంలో నిర్వహించిన తుంగా కాంతమ్మ కర్మక్రియలకు ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. తుంగా కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భాస్కర్ నాయుడు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పులివర్తి నాని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరి లీలా మోహన్ నాయుడు, ఎం తిరుమలరెడ్డి, సి .జనార్దన్ చౌదరి, మాజీ సర్పంచ్ ఈ మురళి నాయుడు,జయచంద్ర నాయుడు, వసంత కుమార్, భాస్కర్ నాయుడు, రామ్మూర్తి నాయుడు, బాబు నాయుడులు పాల్గొన్నారు



## అనధికార లోన్ యాప్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి

### తెలియని లోన్ యాప్స్ ద్వారా రుణాలు తీసుకోవడం అంటే మీ వ్యక్తిగత జీవితాన్ని ప్రమాదంలో పెట్టినట్టే.

### లోన్ యాప్ వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించండి.

ప్రజా భూమి ప్రతినిధి :చిత్తూరు



చిత్తూరు జిల్లా ప్రజలకు లోన్ యాప్స్ పై చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ముఖ్యమైన సూచనలు జారీ చేశారు. ఇటీవల కాలంలో అనధికార లోన్ యాప్స్ ద్వారా ప్రజలను మోసం చేసే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రుణం అవసరమై, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న యాప్స్‌ను వినియోగించే సమయంలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ లోన్ యాప్స్ మొదట తక్కువ డాక్యుమెంట్స్‌తో, త్వరగా రుణం ఇస్తామని ఆకర్షిస్తాయి. కానీ తరువాత అధిక వడ్డీలు, దుర్వినియోగ పద్ధతులు, బెదిరింపులు, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు గుర్తించబడింది. కొంతమంది బాధితులు మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతూ, కుటుంబ సమస్యలు కూడా ఎదుర్కొంటున్నారు. "తెలియని లోన్ యాప్స్ ద్వారా రుణాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. ప్రజలు ఎప్పుడూ అధికారికంగా గుర్తింపు పొందిన బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల నుంచే రుణాలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. అదేవిధంగా, "లోన్ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకునే ముందు వాటి విశ్వసనీయతను తప్పనిసరిగా పరిశీలించాలి. ఎటువంటి యాప్ అయినా మీ కాంటాక్ట్స్, ఫోటోలు, వ్యక్తిగత డేటా యాక్సెస్ కోరితే జాగ్రత్తగా ఉండాలి" అని హెచ్చరించారు.

తెలియని లేదా అనుమానాస్పద లోన్ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దు. వ్యక్తిగత సమాచారాన్ని (ఫోటోలు, కాంటాక్ట్స్, ఆధార్, బ్యాంక్ వివరాలు) అపరిచిత యాప్స్‌కు ఇవ్వవద్దు. అధిక వడ్డీ రేట్లు, వేధింపులు ఉంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అధికారిక బ్యాంకులు, ద్వారా మాత్రమే రుణాలు తీసుకోవాలి. సోషల్ మీడియాలో వచ్చే లోన్ ప్రకటనలను నమ్మకూడదు. 'ప్రజల భద్రతే మా ముఖ్య లక్ష్యం. ఎవరైనా లోన్ యాప్స్ ద్వారా వేధింపులకు గురైతే వెంటనే డయల్ 1930 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి. మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది" అని ఎస్పీ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తూ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎవరైనా ఇటువంటి మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## రోడ్డు భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించాలి - అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు

ప్రజా భూమి ప్రతినిధి :నాయుడుపేట



వాహన వినియోగదారులు రోడ్డు భద్రతా నిభందనలు తప్పకుండా పాటించాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు కోరారు. నాయుడుపేట పోలీస్ స్టేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ, తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు సూచనల మేరకు ఇటీవల రోడ్డు పై వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసినప్పుడు ఎక్కువ శాతం ఆటో డ్రైవర్ల వద్ద లైసెన్స్, ఇన్సూరెన్స్ రికార్డులు లేకుండా తిరుగుతున్న వాహనదారులకు ఎటువంటి లైసెన్స్ ఇన్సూరెన్స్ లేకుండా తిరిగితే జరిమాన వెయ్యబడుతుంది అని ఇకపై నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపే వాహన దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జరిచేశారు.

## ఉపాధి హామీ పనులకు భూమి పూజ.. ప్రారంభించిన నాగరాజు నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం అమందూరు పంచాయతీలో ఉపాధి హామీ (కొత్త) పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు పాల్గొని పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నాగరాజు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ, కుటుంబాలకు ఆర్థిక భరోసా అందిస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.అలాగే అమందూరు పంచాయతీలో చేపట్టిన ఈ పనులు త్వరగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కేకే రమణ, కేశినేని సుబ్రహ్మణ్యం, గుణా యాదవ్, రాచటి సుబ్రహ్మణ్యం, నవీన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.



## కుటుంబ సభ్యుల ఆరోగ్య పాలన నిర్వహణ కర్తలు మహిళ్లే

**- వెండితెర వ్యాఖ్యత కనకాల సుమ.**

**-బందు గణంతో సంబంధం, బాంధవ్యాలు నిర్వహించడంలో మహిళదే ప్రధాన పాత్ర.**

**- వెండి తెర వ్యాఖ్యత కనకాల సుమాకు శ్రీ శక్తి పుష్కరం ప్రధానం.**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



నేటి సమాజంలో మహిళలే కుటుంబంలోని సభ్యుల ఆరోగ్య పాలనా నిర్వహణ కర్తలగా వ్యవహరించాలని వెండితెర వ్యాఖ్యత కనకాల సుమ అభి వర్ణించారు. బుధవారం రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు ఈశాన్య సరిహద్దులో సద్దుల పర్వత పాదపీఠంలో "నారీ ఏవ నారాయణీ" నినాదంతో నిర్వహిస్తూ ఉన్న శ్రీ శక్తి పీఠంలో ఆరవ వార్షిక బ్రహ్మోత్సవ కుంభాభిషేక మహోత్సవాలలో సుమకు శ్రీ శక్తి పురస్కార అవార్డును అందజేశారు. కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహా స్వాముల వారి ఆశీస్సులతో, శ్రీ శక్తి పీఠాధిపతి మాతాజీ రమ్యానంద భారతి స్వామిణి వారి ఆధ్వర్యంలో శ్రీ శక్తి పీఠం బ్రహ్మోత్సవ కుంభాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు . వివిధ రంగాలలో తమదైన శైలిలో రాణిస్తూ ఉన్న మహిళలకు శ్రీ శక్తి పీఠం ద్వారా "శ్రీ శక్తి మహిళా "అవార్డు అందించడం ఆనవాయితీగా వస్తున్నది. అందులో భాగంగా సుమ కనకాలకు బుధవారం అవార్డును ప్రధానం చేశారు. అర్చక స్వాములు వేకువ జామున శ్రీ శక్తి పీఠం లోని శ్వేత వారాహి దేవి,మరకత కాళికాదేవి ,సపరివార దేవతలను సుప్రభాత సేవతో మేల్కొలిపి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుత్విక్కులు వేదమంత్రాలతో నవగ్రహ శాంతి హోమం నిర్వహించారు.శ్రీ శక్తి పీఠానికి చేరుకున్న సుమా కనకాలకు పీఠం నిర్వాహకులు అర్చకులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం సుమ పీఠంలోని దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. సుమ పీఠం ఆవరణలో నిర్వహించిన సువాసిని పూజలో పాల్గొన్నారు. కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద మహా భారతి స్వామి,శ్రీ శక్తి పీఠాధిపతి మాతాజీ రమ్యానంద భారతి స్వామిణీ లు శ్రీ శక్తి పుష్కర అవార్డును సుమా కనకాలకు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ భగవంతుడు ఉంటాడన్నది వాస్తవం అన్నారు. మహిళలు జగతికే మూలమని చెప్పారు. మహిళ తాను సమయపాలన పాటిస్తూ కుటుంబ సభ్యులను కూడా సమయపాలన పాటించే విధంగా బాధ్యతలు నిర్వహిస్తుందని తెలిపారు. సంబంధ బాంధవ్యాల నిర్వహణలో మహిళ నిర్వహించే పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళ ఓ పెద్ద ఆర్థిక వేత్త అని, కుటుంబ నిర్వహణలో ఎంతో గొప్పగా పనిచేస్తుందని మహిళా శక్తిని ఆమె కొనియాడారు. నిత్యజీవితంలో కుటుంబ సభ్యులందరికీ మానసిక ఒత్తిడిని తగ్గించటంలో గొప్ప మానసిక సంరక్షకురాలుగా మహిళ పనిచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మన ధర్మంలో చెప్పిన విధంగా మహిళలందరూ తమ తమ కర్తవ్యాలను నిర్వహిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంతటి ప్రశాంత వాతావరణంలో శ్రీ శక్తి పీఠాన్ని నిర్వహించటం అభినందనీయ మన్నారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠ కార్యదర్శి చంద్రశేఖర్, పరిపాలనాధికారి శ్రీకాంత్, కార్యనిర్వాహకులు ప్రసాద్, పెద్ద ఎత్తున మహిళ భక్తులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

**జనరల్** 11

గురువారం 02 ఏప్రిల్ 2025


# చదువు విషయంలో జాగ్రత్త వహించండి

- రాత్రి వేళల్లో వసతి గృహాలలో భద్రతపై తగు చర్యలు చేపట్టండి
- అసిస్టెంట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు విధిగా వారానికి నాలుగు హాస్టల్స్ ను తనిఖీ చేయాలి..
- వసతి గృహాలలో పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించండి : జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వారి పిల్లలను వసతి గృహాల సంరక్షణలో ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, మౌలిక వసతుల కల్పనపై అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో వసతి గృహాల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శంకర్, సాంఘిక సంక్షేమ అధికారిరబ్బానీ భాష, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వసతి గృహాల సంరక్షణలో వారి పిల్లలను ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రతి నెలా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, పి హెచ్ సి పరిధిలోని బాలికలు వసతి గృహాలను మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు తరచుగా పరిశీలించి బాలికలకు అవసరమైన వైద్య సేవలు అందించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఆ దిశగా వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరుని అందించేలా తాగునీటి ట్యాంకర్లను పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకొని శుభ్రం చేయించాలన్నారు. వసతి గృహాలలో పిల్లల భద్రతకు సంబంధించి నిర్లక్ష్యానికి తావివ్వరాదని అన్ని వసతి గృహాలలో వార్డెన్ లు రాత్రిపూట ఎంతవరకు ఉన్నది నిర్ధారించేలా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. బంగారు పాళ్యం, పలమనేరు మరియు కార్వేటినగరం ప్రాంతాలలో ఉన్న కొన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లను స్వయంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించనున్నట్లు కలెక్టర్ గారు తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, చిత్తూరు, పలమనేరు మరియు కార్వేటినగరం ప్రాంతాలలో ఉన్న హాస్టళ్లను సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతీ రాజ్ వెంటనే పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు మరియు నిర్వహణ పనులను అత్యవసర ప్రాధాన్యతతో చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్, కుప్పంలో తగిన సౌకర్యాలు లేని దృష్ట్యా, హాస్టల్ను సజావుగా నిర్వహించేందుకు మరియు విద్యార్థులకు మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రాజెక్టు డైరెక్టర్, కడా, కుప్పం వారి సహకారంతో అనుకూలమైన అద్దె భవనాన్ని గుర్తించాలని సహాయ సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ గారు ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ సంక్షేమ వసతి గృహాల అధికారులు బాధ్యతగా పనిచేయాలి, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదు, బాధ్యతగా మీ విధులు నిర్వర్తించాలి. జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలకు ఎల్పిజి గ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా సివిల్ సప్లై అధికారికే ఆదేశాలు జారీ చేశారు, జిల్లాలో వివిధ అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులు భర్తీ కొరకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ఐ సి డి ఎస్ పి డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంక్షేమ వసతి గృహాల వార్డును తదితరులు పాల్గొన్నారు

# హరిహరసుతుడి కి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని పార్నపల్లి రోడ్ కోతి సమాధి వద్ద ఉన్న శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప జన్మదిన వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటరామిరెడ్డి ఆలయ అర్చకులు సాయి శర్మ, మధు శర్మలు తెల్లవారుజాము నుంచి స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూలతో అలంక రించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామి వారికి మహా మంగళ హారతిని అర్పించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి గురు స్వామి వెంకట రామిరెడ్డి రుద్ర నమక క్షమకంతో అన్నాభిషేకాన్ని వేడుకగా నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తులు శరణాలు పలుకుతూ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఓం హరిహర పుత్రాయ బీజ మంత్రం తో హోమం కార్యక్రమాలను నిర్వహించా రు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సాయంత్రం మహా పడిపూ జ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించా రు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు భజన గీతాలతో అయ్యప్పను స్మరించుకున్నారు. రాత్రి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుక లను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో స్వామి శరణుఘోష చేస్తూ స్వామియే శరణమ య్యప్ప అంటూ స్వామిని స్మరించడం ద్వారా సర్వ విఘ్నాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతార న్నారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు

## అయ్యప్ప స్వామికి విశేష పూజలు - భక్తులకు అన్నదానం



**అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం**

పట్టణంలోని పార్నపల్లె రోడ్డు లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నూతన ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించా రు. 15 మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గత 11 సంవత్సరాల నుంచి గురు స్వామి వెంకటరామిరెడ్డి ఆలయ చైర్మన్ గా పనిచేస్తూ భక్తులు అందించిన దాదాపు 60 లక్షల రూపాయల విరాళాలతో ఆలయ అభివృద్ధి పనులను చేపట్టిన విషయం విధితమే. ఆయనకు వయసు మీద పడుతుండడంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు 15 మంది కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు ఖాతాలో నిలువ ఉన్న స్వామివారి 11 లక్షల పైచిలుకు నగదును కమిటీ సభ్యులకు గురు స్వామి వెంకటరామిరెడ్డి అప్పజెప్పారు. కమిటీ సభ్యులుగా చైర్మన్ వెంకట రామిరెడ్డి, వైస్ చైర్మన్ నాగ మల్లారెడ్డి, సలహాదారులుగా శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ విశ్వనాథరెడ్డి, ట్రెజరర్ భాస్కర్,అకౌంట్ సెక్రెటరీ గంగిశెట్టి లతో పాటు జయరామిరెడ్డి, ప్రతాపరెడ్డి,గోపాల్,నారాయణరెడ్డి, వసుదేవరెడ్డి, శివారెడ్డి, వీరనారాయణరెడ్డి, సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి,ఉపేంద్ర లు కార్యవర్గ సభ్యులుగా ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు.

# వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలి : మాదాసు మురగయ్య



## వార్డు సభ్యులకు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో రాయలచెరువు పేటలో వార్డు సభ్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాయలచెరువు పేట సర్పంచ్ మాదాసు మురగయ్య, శ్రీమతి హేమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధికి కృషి చేసిన వార్డు సభ్యులను బుధవారం ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులకు పసుపు, కుంకుమ, చీరలు, స్టీల్ తట్టలు బహూకరించడంతో పాటు సాలువాలతో సన్మానించారు. పంచాయతీ అభివృద్ధి, ప్రజాసేవలో భాగస్వాములైన సభ్యులకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాదాసు మురగయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు, 2029 సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉదన్నారు. "మనందరం కలిసికట్టుగా పనిచేస్తేనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో మరింత బలపడుతుంది" అని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలకు అందించిన సేవలు, సహకారం గుర్తుంచుకుంటూ వార్డు సభ్యులను సత్కరించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాయలచెరువు పేట పంచాయతీ కన్వీనర్ మధు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# హనుమంతు వాహనము పై ఊరేగిన శ్రీ కోదండ రామస్వామి..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీ కోదండ రామస్వామి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం 6 గంటలకు హనుమంతు వాహనము పైచంద్రగిరి పట్టణంలో శ్రీ కోదండరామ స్వామి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపులో కేళీ విలాసాలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాలు మరియు కోలాట భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హనుమంత వాహనంపై కొలువుదీరిన కోదండరామయ్యను, చంద్రగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి రాకను పురస్కరించుకుని పట్టణ వీధులను నీటి ట్యాంకర్లతో శుభ్రపరిచి, ముగ్గులు వేసి సాంప్రదాయబద్ధంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అత్యంత శుభప్రదమైన వాతావరణంలో జరిగిన ఈ ఊరేగింపును తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దినేష్ కుమార్, ఆలయ అర్చకులు కంకణాభట్టార్ శ్రీనివాస భట్టార్ తో పాటుఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లీలాయాదవ్ కుటుంబానికి హర్షిత్ రెడ్డి పరామర్శ



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

రణధీరపురం పంచాయతీ బీటీఆర్ కాలనీ 6వ లైనులో నివాసముంటున్న వైఎస్ఆర్‌సీపీ నేత తుంటి లీలాయాదవ్ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు. లీలాయాదవ్ సతీమణి లక్ష్మీతో పాటు అతని సోదరుడు సుధాయాదవ్‌లకు ధైర్యం చెప్పారు. లీలాయాదవ్ కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ మాదవరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు మునీశ్వర రెడ్డి, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి భానుకుమార్‌రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు వున్నారు.

## ఒంటిమిట్టలో అయోధ్యను తలపించేలా కల్యాణ వేదిక..



భక్తులను విశేషంగా ఆకట్టుకున్న వైభవం!

ప్రజాభూమి, ఒంటిమిట్ట: కడప జిల్లా ఒంటిమిట్టలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యానవన శాఖ అత్యద్భుతమైన ఏర్పాట్లు చేసింది. త్రేతాయుగపు అయోధ్యను తలపించేలా కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా వేదికపై దశావతారాల సెట్టింగ్‌లు, రామాయణ ఘట్టాలతో కూడిన అక్రిలిక్ పెయింటింగ్స్ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కల్యాణ వేదిక కోసం 5 టన్నుల సంప్రదాయ పూలు, 50 వేల కట్ ఫ్లవర్స్‌ను ఉపయోగించారు. అలాగే కోదండరామ స్వామి ఆలయాన్ని 4 టన్నుల పూలు, 30 వేల కట్ ఫ్లవర్స్‌తో శోభాయమానంగా అలంకరించారు. చెరకు గడలు, కొబ్బరి గెలలు, అరటి ఆకులు, మామిడి తోరణాలతో పాటు హెలికోనియా, బ్లూ ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం వంటి విదేశీ పుష్పాలు వేదికకు మరింత నిండుదనాన్ని ఇచ్చాయి. టీటీడీ ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో 100 మంది నిపుణులు, మరో 100 మంది సిబ్బంది అహర్నిశలు శ్రమించి ఈ దివ్యమైన వేదికను సిద్ధం చేశారు. ఆలయ అలంకరణ విద్యుత్ దీపాల వెలుగులను చూసిన భక్త జనం భక్తిభావంతో పులకించి సంతోషం వ్యక్తం చేశారు.

# వాడవాడలా ప్రభుత్వ పెన్షన్ పంపిణీ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం , ఎలమండ్యం గ్రామంలో, ప్రభుత్వ సామాజిక పంపిణీలో భాగంగా సచివాలయం సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు, ప్రభుత్వపెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని, విజయవంతంగా నిర్వహిస్తోందని, అందులో భాగంగా, ప్రతినెల 1వ తేదీ అవ్వ ,తాతలకు, వికలాంగులకు ప్రభుత్వ సామాజిక పెన్షన్ను పంపిణీ చేశామని అన్నారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి,186 బూత్ కన్వీనర్ బాలకృష్ణ, సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి భక్తులకు అడుగడుగునా అన్నదానం



ప్రజాభూమి, సిద్ధవటం: ఒంటిమిట్ట కోదండరామయ్య బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగే సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు వెళ్తున్న భక్తుల కోసం సిద్ధవటం మండలంలోని మాధవరం, ఉప్పరపల్లి గ్రామాల్లో ఘనంగా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత 12 ఏళ్లుగా గ్రామ పెద్దలు, గ్రామస్తుల, దాతల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామివారి కళ్యాణానికి తరలివెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈ ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మా గ్రామంలో నెలకొన్న నీటి కష్టాలను పరిష్కరించండి

**-అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి లను కలిసిన గ్రామ ప్రజలు**

**-నేటి నుండి మీ గ్రామానికి నీటి కష్టాలు లేకుండా చేస్తాం హామీ ఇచ్చిన నాయకులు**



ప్రజాభూమి,పులివెందుల

వేంపల్లె మండలంలోని ముసల్ రెడ్డి గారి పల్లె గ్రామానికి చెందిన పలువురు కూటమి నాయకులు గ్రామ ప్రజలు బుధవారంపులివెందుల టీడీపీ కార్యాలయంలో వేంపల్లె టీడీపీ ఇన్చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ని, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ని మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న తీవ్రమైన సాగు , తాగునీటి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. నీటి కొరత కారణంగా పడుతున్న ఇబ్బందులను వివరించి, తక్షణమే తమ గ్రామానికి నీటిని విడుదల చేయాలని విన్నవించారు. ?గ్రామస్తుల విన్నపంపై వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందు లను అర్థం చేసుకున్నామని , సమస్య పరిష్కారం కోసం నేటి నుంచే నీటిని విడుదల చేసేలా కృషి చేస్తామని వారికి గట్టి హామీ ఇచ్చారు. ఇందుకు గ్రామ ప్రజలుతమ విన్నపాన్ని ఆలకించి, తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతామని మాట ఇచ్చినందుకు గాను గ్రామ ప్రజలు , కూటమి నాయకులు రఘునాథరెడ్డి , మారెడ్డి జోగిరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిద్ధవటం మండలంలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ పించన్ భరోసా కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా మాధవరం-1 గ్రామంలో జరిగిన కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు, యూనిట్ ఇన్చార్జి నాగూర్ బషీర్ భాష తదితరులు పాల్గొని లబ్ధిదారులకు పించన్లు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా వికలాంగులకు రూ. 6,000, డయాలసిస్ రోగులకు రూ. 10,000, వితంతువులకు రూ. 4,000 పింఛన్ అందిస్తూ పేదల పక్షాన నిలుస్తోందని కొనియాడారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు చంద్రబాబు, నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రామకృష్ణ, షేక్ ఖాదర్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జయచంద్రా రెడ్డికి అభిమానుల పరామర్శ

ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్, టిడిపి నాయకుడు సింగారెడ్డి జయచంద్రా రెడ్డిని ఆయన అభిమానులు పరామర్శించారు. ఇటీవల కాలు నొప్పితో బాధపడుతున్న ఆయన కడపలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వేంపల్లెలోని స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు బుధవారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వేంపల్లె మాజీ మండలాధ్యక్షుడు మల్లంగి భాస్కర్ రెడ్డి, పోతిరెడ్డి చంద్రాయుడు, చంటి, రవిశేఖర్ రెడ్డి, నాగసుబ్బా రెడ్డి, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



## పంచాయతీరాజ్ శాఖ దేశంలో అగ్రస్థానంలో నిలిచింది


-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

-రేమాలవారిపాలెంలో నూతన డ్రైనేజీ ప్రారంభించిన ఎమ్మెల్యే



అవనిగడ్డ/ నాగాయలంక ప్రజాభూమి ప్రతినిధి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం నాగాయలంక మం డలం రేమాలవారిపాలెంలో నూతన డ్రైనేజీ ప్రారంభోత్సవం జరిగింది. గ్రామ పంచాయతీ, మండ ల పరిషత్ నిధులు రూ.22.50 లక్షలతో 470 మీటర్లు పొడవైన సిమెంట్ కాంక్రీట్ డ్రైనేజీని ఎమ్మె ల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే స్థానిక



సంస్థలకు గౌరవం, ప్రజాప్రతినిధులకు విలువ, నిధులు సక్రమంగా వచ్చా యన్నారు. ఎన్నికల ముందు కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా కీలక శాఖ తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ పల్లె సీమల ప్రగతిని కాంక్షించి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖను తీసుకోవటం గ్రామాలకు వరంగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, అన్ని రహదారులు గుంతలమయంగా మారిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చలవతో నియోజకవర్గంలో అనేక రహదారులు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పల్లె పండుగ మొదటి విడతలో రూ.33.59 కోట్లు, రెండో విడతలో రూ.61.20 కోట్లతో సిమెంటు రోడ్లు, తారు రోడ్లు, గోకులాలు, నీటి తొట్టెలు నిర్మించటంతో పాటు, నీటి కుంటల ఏర్పాటు, పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం ఇచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాన ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా ద్వారా 42,330 మందికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా రేమాలవారిపాలెంలో 124 మంది విద్యార్థులకు రూ.18,60,000లు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం పూర్తి చేసేందుకు రూ.తొమ్మిది లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చక్కని పాటలు, పద్యాలు పాడిన చిన్నారిని ఎమ్మెల్యే అభినం దించారు. సభ అనంతరం ఎమ్మెల్యేను జనసేన మండల నాయకులు భోగాది శివ విష్ణు, వార్డ్ సభ్యులు యర్రంశెట్టి నాగ పవన్ మిత్రబృందం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, సర్పంచ్ చోడిశెట్టి బుజ్జిమ్మ, ఎంపీటీసీ పుట్టి సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి తోట జాహ్నవి, నాయకులు చోడిశెట్టి మాణిక్యాలరావు, భోగాది అనురాధ, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జీవన్ జ్యోతి క్లెయిమ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధిఅవనిగడ్డ:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాఖ లబ్ధిదారు లింగం చిన్నారికి రూ.రెండు లక్షల బీమా క్లెయిమ్ చెక్కును బ్యాంక్ అధికారులు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఈ పథకంలో కేవలం సంవత్స రానికి రూ.436 ప్రీమియం చెల్లించి చేరవచ్చని తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల వయస్సు లోపు వారు ఏ విధంగా మరణించినా, వారి కుటుంబానికి రూ.రెండు లక్షలు తక్షణ ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అవనిగడ్డ బ్రాంచ్ మేనేజర్ భూపతి ప్రదీప్ కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగ వికాసం కార్యదర్శి లంకె యుగంధర్, జనసేన పార్టీ అవని గడ్డ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, సొసైటీ అధ్యక్షులు యలవర్తి చిన్నా, జనసేన పార్టీ మోదుముడి గ్రామ ఉపాధ్యక్షులు పెనుమాక రమేష్, పెనుమాక పసి, బడే సుబ్బారావు, గరికిపాటి హరిబాబు బ్యాంకు ఆఫీసర్ దాసరి నరేంద్ర, బ్రాంచ్ అసిస్టెంట్ ఎస్.శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగామలో ఇంటింటికి సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

లబ్ధిదారుల ఆనందం – ప్రజలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రజా భూమి నందిగామ :



సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు నందిగామ పట్టణం ఏడవ వార్డు పాత హరిజనవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారు లకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన వ్యక్తికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఈ పెన్షన్ల ద్వారా ఎంతో భరోసా పొందుతున్నారని పేర్కొన్నారు.పెన్షన్లు నేరుగా వారి ఇంటి వద్దకే అందించడం వల్ల లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా పారదర్శకంగా పంపిణీ జరుగుతోందని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ బాలశౌరి

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



అమరావతి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంట్లో జరిగిన చర్చలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వల్లభనేని బాలశౌరి తెలుగు భాషలో మాట్లాడి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుకు పూర్తి మద్దతు ఇస్తున్నామని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజధాని అమరావతే అని నమ్మారు కాబట్టే గత ఎన్నికలలో తమ కూటమికి ఇంతటి ఘన విజయాన్ని అందించారన్నారు.విశా ఖపట్నం ప్రజలే అమరావతిని రాజధానిగా కోరుకున్నారు అనడానికి తమ కూటమి అభ్యర్థికి 5 లక్షల మెజారిటీ ఇవ్వడమే సాక్ష్యం అని బాలశౌరి అన్నారు.అమరావతి రాజధానికోసం రైతులు చేసిన త్యాగం, పోరాట ఉద్యమం అభినందనీయమన్నారు. అమరావతికి అతి దగ్గరలో ఉన్న మచిలీపట్నం పోర్టును ఇండస్ట్రియల్ కారిడార్ గా కేంద్రప్రభుత్వం అభివృద్ధి చేయాలన్నారు.

## స్వర్ణాంధ్ర నిర్మాణంలో కీలక మైలురాయి..

**విశ్వనగరంగా అవతరించనున్న అమరావతి:మంత్రి కందుల దుర్గేష్**

**అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఏకగ్రీవ ఆమోదం చారిత్రాత్మకం..**

**హర్షం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్**

**బిల్లును వ్యతిరేకించి వైసీపీ తన అహంకారాన్ని చాటుకుందని మంత్రి దుర్గేష్ మండిపాటు**

**లోక్ సభలో బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు కృతజ్ఞతలు...సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టి, పట్టుదల వల్లే ఇది సాధ్యమైందన్న మంత్రి దుర్గేష్**




అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదొక చారిత్రాత్మక రోజని ఆయన అభివర్ణించారు. చట్టబద్ధతతో ఇక అమరావతి శాశ్వతం:రాష్ట్రాభివృద్ధిలో రాజధాని పాత్ర కీలకమని భావించి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతిని ఏకైక రాజధానిగా ఇటీవల ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం నిర్వహించి తీర్మానం చేశామని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. దీనికి చట్టబద్ధత కల్పించేలా విభజన చట్టంలోని సెక్షన్ 5(2)కు సవరణ బిల్లును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించిందని తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించి కేంద్ర గెజిట్ వెలువడనుందని, 2024 జూన్ 2 నుంచి అమరావతి ఏపీ రాజధానిగా అమల్లోకి రానుందని ఆయన వివరించారు.

ఈ బిల్లుతో అమరావతిని ఇక ఎవరూ అంగుళం కూడా కదల్చలేరని స్పష్టం చేశారు.వైసీపీ తీరుపై ఆగ్రహం:అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్ సభలో వైసీపీ వ్యతిరేకించడంపై మంత్రి దుర్గేష్ మండిపడ్డారు. "నాడు ప్రతిపక్ష నేతగా అమరావతికి మద్దతు తెలిపిన జగన్ మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడు ముక్కలాట ఆడి రాజధాని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు. అందుకే ప్రజలు వారిని ఛీత్కరించారు" అని విమర్శించారు. నేడు లోక్‌సభలో బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేయడం వైసీపీ అహంకారానికి నిదర్శనమని, ఇది సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు.రైతులు, మహిళల త్యాగాలకు దక్కిన గౌరవం:రాజధాని కోసం భూములిచ్చిన రైతులు, పోరాటం చేసిన మహిళల త్యాగాలకు ఈ ఆమోదం ఊపిరి పోసిందని మంత్రి దుర్గేష్ అన్నారు.రేపు రాజ్యసభలో కూడా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజధానులు మారకూడదనే ఉద్దేశంతో అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించడంలో సీఎం చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పం విజయం సాధించిందన్నారు.

## చలపల్లి ఎస్సై దుర్గాంజనేయులు, డ్రైవర్ నాగరాజులను పరామర్శించిన కనపర్తి శ్రీనివాసరావు

ప్రజాభూమి ప్రతినిధి మంగళగిరి:



చల్లపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్సై దుర్గాంజనేయులు మరియు జీప్ డ్రైవర్ నాగరాజులను బుధవారం టీడీపీ నేత కనపర్తి శ్రీనివాస రావు పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కనపర్తి మాట్లాడుతూ.. బాధితుల ఆరోగ్య వివరాలపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేకంగా ఆరా తీశారని వెల్లడిం చారు. ప్రభుత్వం తరపున క్షతగాత్రులకు అన్ని విధాలా అండగా ఉంటామని, డాక్టర్లు మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు .బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఆయన, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





## యువ పురోహితులు క్రీడల్లో రాణించటం ప్రశంసనీయం

-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**ఉభయ తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణ అర్చక పురోహిత క్రికెట్ టోర్నమెంట్ విజేత మోపిదేవి మహావీర్ జట్టుకు ఎమ్మెల్యే అభినందన**

**మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా క్రీడాకారులకు క్రికెట్ జెర్సీలు బహుకరణ**



అవనిగడ్డ/ప్రజాభూమి ప్రతినిధి

యువ పురోహితులు క్రీడల్లో రాణించటం ప్రశంస నీయం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నా రు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణ అర్చక పురోహిత క్రికెట్ టోర్నమెంట్ విజేతలు మోపిదేవి మహావీర్ జట్టును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అభినందించారు. జట్టు కెప్టెన్ పన్నాల సాయి మహేష్ ను, జట్టును ప్రోత్సహించిన మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం వేద పండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజ కవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. జట్టులో భాగస్వాములైన మోపిదేవి, నాగాయలంక, రేపల్లె, పెదప్రోలు, చోడాయపాలెం గ్రామాల యువ పురోహితులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల స్థాయిలో మోపిదేవి మహావీర్ యువ పురోహిత జట్టు విజయం సాధించటం గర్వకారణం అన్నారు. నౌడూరి విశ్వనాధ సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ గత నెలలో తెలంగాణ రాష్ట్రం భద్రాచలంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన "సీతారామ భద్రగిరి ఉభయ తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణ అర్చక పురోహిత క్రికెట్ టోర్నమెంటు"లో మోపిదేవి మహావీర్ జట్టు క్రీడాకారులు విజేతలుగా నిలిచారని తెలిపారు. గతంలోనూ ఈ జట్టు క్రీడాకారులు రెండుసార్లు ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి పురస్క రించుకొని మోపిదేవి మహావీర్ క్రికెట్ జట్టు క్రీడాకారులకు వేద పండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతులమీదుగా క్రికెట్ జెర్సీలు బహుకరించారు. అనంతరం జట్టు క్రీడాకారులైన యువ పురోహితులు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ లను ఘనంగా సత్కరించి ధన్యవాదములు తెలిపారు.

## నియోజకవర్గంలో విస్తృతంగా రహదారుల అభివృద్ధి

**ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కు ధన్యవాదములు**

**భావదేవరపల్లి రోడ్డు నిర్మాణం పూర్తి..పరిశీలించిన సర్పంచ్, డీఈఈ**



అవనిగడ్డ/ నాగాయలంక ప్రజాభూమి ప్రతినిధి

నాగాయలంకఅవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో ప్రధాన రహదారుల నిర్మాణం జరుగుతోందని భావదేవరపల్లి గ్రామ సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ తెలిపారు. నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెం ఓ.ఎన్.జీ.సీ ప్లాంట్ నుంచి భావదేవరపల్లి గ్రామం వరకు రూ.కోటీ 80 లక్షలతో 3.2 కిలోమీటర్లు నూతన తారు రోడ్డు నిర్మాణం చేపట్టి, పనులు పూర్తి చేశారు. ఎండీఆర్ ప్లాన్ నిధులు రూ.4.50 కోట్లతో నియోజకవర్గంలో చేపట్టిన మూడు ప్రధాన రహదారుల నిర్మాణంలో భాగంగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఈ పనులను సర్పంచ్ ఉదయ భాస్కర్, ఆర్.అండ్.బీ శాఖ డీఈఈ ఎం.రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయ భాస్కర్ మాట్లాడుతూ నాగాయలంక రోడ్డు నుంచి వక్కపట్లవారిపాలెం ఓ.ఎన్.జీ.సీ ప్లాంట్ వరకు ఓ.ఎన్.జీ.సీ వారు నిర్మిస్తామని ప్రకటించిన తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయించటంతో పాటు మిగిలిన వక్కపట్లవారిపాలెం - భావదేవరపల్లి రోడ్డు నిర్మాణం కూడా ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయించారని తెలిపారు. ఇదే కాకుండా నియోజకవర్గంల్ సాస్కి నిధులు, ఉపాధి నిధులతో అనేక ప్రధాన రహదారులు అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## అమరావతి - ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక: టీడీపీ నేత, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధిఅవనిగడ్డ :



రాజధాని అమరావతి అని ఐదుకోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చారిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంటు వేదిక కావడం చాలా సంతోషంగా ఉందని , ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం అని టీడీపీ నేతలు అన్నారు అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వంతెన సెంటర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూకూటమి ప్రభుత్వం 'ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని' నినాదంతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతోందని కొనియాడారు. గత ప్రభుత్వం వికేంద్రీకరణ పేరుతో చేసిన మూడు ముక్కలాట వల్ల రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిందని విమర్శించారు.అమరావతి నిర్మాణం కోసం వేలాది ఎకరాల భూములను త్యాగం చేసిన 29 వేల మంది రైతుల పోరాటం నేడు ఫలించిందని, వారి కన్నీళ్లే ఈ రాజధానికి పునాది అని పేర్కొన్నారు.రాజధాని నిర్మాణం ఇక అప్రతిహతంగా కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పవన్ కళ్యాణ్ ల సమర్థవంతమైన సారథ్యంలో అమరావతి తెలుగువారి ఆత్మగౌరవానికి చిరునామాగా మారుతుందని, ఇది ఐదు కోట్ల ఆంధ్రుల కలల సాకారమని నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో, బండే రాఘవ, పర్చూరు దుర్గాప్రసాద్, ఘంటసాల రాజమోహన్రావు, మండలి రామ్మోహన్రావు, దాసినేని శ్రీనివాసరావు, కొల్లూరు ఇమ్మానియేల్, బచ్చు రమణ, గుంటూరు వినయ్, మెగా వత్తు గోపి, మైల హరిబాబు, నాగిడి రాంబాబు, కమిలి సుబ్రహ్మణ్యం, చెన్ను బాబురావు, చిన్న శివాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



బుధవారం నిర్వహించిన ఓ ఎస్ ఎస్ సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్ టు ఒకేషనల్ కోర్స్ థియరీ పరీక్షల సందర్భంగా కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.మచి లీపట్నం మండలంలోని శ్రీ వెంకటేశ్వర హై స్కూల్, సిపిఎం హైస్కూల్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.మొత్తం పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన అనంతరం పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు భద్రతా ఏర్పాట్లను సమీక్షించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించామన్నారు.

## రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు

జిల్లా ప్రత్యేక అధికారి చొరవతో ఊహించని రీతిలో పురోగతి

నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం నగరపాలక సంస్థ మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో పన్నువసూలు చేసి చరిత్ర కెక్కిందని, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తీసుకున్న చొరవ వల్ల ఈ ఘనత సాధించామని నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు తెలియజేశారు. 2025 -26 మార్చి 31వ తేదీ నాటికి మునుపెన్నడూ లేని విధంగా 1,30,00,000/- రూపాయలు పన్ను వసూలు చేసి నగర పాలక సంస్థ చరిత్ర సృష్టించిందని కమిషనర్ బాపిరాజు తెలిపారు. జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల ఈ ఘనత సాధించాం అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం తాను అసిస్టెంట్ కమిషనర్ గోపాల రావు రెవెన్యూ అధికారి వెంకటేష్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి బకాయి దారుల నుండి సామరస్యంగా పన్ను వసూలు చేశా మన్నారు. నగర ప్రజల ప్రయోజనార్థం 365 రోజులు పన్ను వసూలు కేంద్రాలు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిరంతరా యంగా తెరిచి ఉంచడం జరిగిందన్నారు. దీని ఫలితమే పన్ను వసూళ్లలో రికార్డు స్థాయిలో పురోగతి సాధించిందన్నారు. 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిమాండ్ నోటీసులు జనరేట్ చేయడంలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు సర్వీసులు నిలిపి ఉంచడం జరుగుతుం దని, ఆరవ తేదీ నుండి పన్ను వసూలు కేంద్రాలు యథావిధిగా తెరిచి ఉంటాయని బాపిరాజు తెలిపారు.

## జడ్పీ చైర్ పర్సన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సీఈవో



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ని పదోన్నతి పై జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అరుణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## కోడూరులో ప్రమాద స్థాయికి అంచున ఉన్న కరెంటు స్తంభం



.అవనిగడ్డ/ కోడూరు ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు1వార్డులోని.ఈ బీసీ కాలనీ లో కరెంటు స్తంభం ఎప్పుడు ఇరిగి పోతుందో తెలియదు నిత్యం కాలనీలోని ప్రజలు కాకుండా పక్క కాలనీలోని ప్రజలు కూడా ఆ రోడ్డు మార్గంగా తిరుగుతూ ఉంటారు .ఈ రోడ్డు మార్గంగా కాలేజీలు స్కూల్స్ విద్యార్థులు బ్యాంకులకు వెళ్లేవాళ్లు ఆ రోడ్డు మార్గంగా వెళ్లాలంటే స్తంభం చూసి ప్రజలుభయపడుతున్నారు .కరెంట్ ఆఫీస్ వారు స్పందించి కరెంటు స్తంభం వెయ్యాలి అని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎ.తమీమ్ అన్సారియా

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి



పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ గా ఎ.తమీమ్ అన్సారియా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన ఈమెను ప్రభుత్వం బదిలీ చేస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుగా నియమించింది. ఈ సందర్భంగా మంగళగిరిలోని విద్యా భవన్ లో పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు తమీమ్ ను పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్గా తమీమ్ బాధ్యతలను తీసుకున్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## ఆగిరిపల్లిలో రూ.5.71 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



ప్రజా భూమి ప్రతినిధి -- ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని ఆగిరిపల్లి, తోటపల్లి గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలను బుధవారం మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొత్తం రూ.5.71 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో ప్రజలను కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్ర మాలు వేగవంతం అవుతున్నా యని పేర్కొన్నారు. పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పాత పథకాల పునరుద్ధరణ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నక్కన బోయిన వేణు, పామర్తి నరసింహారావు, మడిపల్లి గోపాల్, సర్పంచి లక్ష్మి మరియు వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఒకే రోజులో పెన్షన్ పెంపు.. పేదల ముఖాల్లో చిరునవ్వులు



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

కూటమి ప్రభుత్వం ఒకే రోజు ఫించన్లు పెంపు నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక స్థాయిలో పింఛన్లు పెంచి అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచం మీద ఉన్న వారికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు పెంపు చేసి అందిస్తున్నామని తెలిపారు. పేదల సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా తీసుకెళ్తున్నామన్నారు. అనంతరం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో బుధవారం "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పింఛన్లను మంత్రి కొలుసు పార్థసారథి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, గ్రామ సమస్యలను కూడా తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 2,56,935 మందికి రూ.112.89 కోట్ల పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ అబ్దుల్ సలాం నక్కనబోయిన వేణు పామర్తి నరసయ్య మడుపల్లి గోపాల్ సర్పంచ్ లక్ష్మి అధికారులు, ప్రతినిధులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఎండిఓ అబ్దుల్ సలాం మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం 90% పూర్తయిందని కొంతమంది గ్రామాంతరం వెళ్లడం వల్ల గురువారం పంపిణీ చేస్తామని, స్వచ్ఛ రథాన్ని ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు ప్రారంభించారని తెలిపారు.

## ప్రతి నెల1న పెన్షన్ పంపిణీకి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి - ఏలూరు

ప్రతి నెల 1వ తారీకు తప్పకుండా లబ్ధిదారులందరికీ పెన్షన్ అందించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అందుకే గత 20 నెలలుగా క్రమం తప్పకుండా లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్నామని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తెలియజేశారు. స్థానిక 38వ డివిజన్ నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ప్రతినెల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలనేది ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమని అలాగే కూటమి ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని అలాగే ప్రతి డివిజన్లో శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎ ఎం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకట రత్నం, ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు,డివిజన్ ఇంచార్జ్ ఈతకోట శ్రీను, డివిజన్ కో ఇంచార్జ్ శీలా దుర్గాప్రసాద్,డివిజన్ ప్రెసిడెంట్ కె వి ఎస్ చౌదరి, స్థానిక నాయకులు పాలడుగు నాగమణి, డొక్కు రవీంద్ర, ఆంధ్ర ఠాగూర్, బిజెపి నాయకులు నడపన భాస్కర్ రావు, జనసేన నాయకులు వీరంకి పండుగ, సరిది రాజేష్ వివిధ హోదాలలో ఉన్న కూటమిపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే లక్ష్యం

- సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్లో 'శక్తి బృందం' అవగాహన సదస్సు.



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

మహిళలు, విద్యార్థినుల భద్రతపై అవగాహన కల్పించడంలో భాగంగా ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల బాలికల హాస్టల్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు శక్తి బృందం సభ్యులు పాల్గొని విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. మహిళలు, విద్యార్థిను ల రక్షణ కోసం నిరంతరం అందుబాటులో ఉండే శక్తి బృందం విధుల గురించి వివరించారు. ఈ బృందం సభ్యులు గస్తీ ద్వారా ఆకతాయిల నుండి రక్షణ కల్పిస్తారని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచు కోవద్దని, సైబర్ వేధింపులకు గురైతే వెనకాడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కళాశాలల్లో మరియు హాస్టల్స్ లో ర్యాగింగ్ చట్ట విరుద్ధమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జిల్లాలో 2,56,935 మందికి రూ.112.89 కోట్ల రూపాయల పెన్షన్ల పంపిణీ

ఏలూరు 35వ డివిజన్లో సామజిక పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో ఏప్రిల్ నెలకు గాను 2 లక్షల 56 వేల 935 మందికి 112. 89 కోట్ల రూపాయలను సామజిక పెన్షన్లుగా పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక 35వ డివిజన్ లోని కంకణాల వీధిలోని పేదలకు బుధవారం సామజిక పెన్షన్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద జిల్లా లోని 2,56,935 మందికి రూ 112.89 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తు న్నామని, ఇందుకు జిల్లాలో 5016 మంది వార్డు, గ్రామ సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బందితో పింఛన్లు పంపిణీ పక్కా ఏర్పాట్లు చెయ్యడం జరిగిందన్నారు. 1వ తేదీనే నూరుశాతం పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకున్నామన్నారు. పింఛన్లు పొందేందుకు లబ్ధిదారులు వారి ఇండ్లలో అందుబాటులో ఉండేలా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో ముందస్తు సమాచారం అందించామని తెలిపారు. కదలలేని వృద్దులు, దివ్యంగులకు వారి ఇంటివద్దనే పెన్షన్లు అందిస్తున్నా మన్నారు. డిఆర్ డిఏ పీడీ విజయలక్ష్మి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, తహసీల్దార్ గాయత్రీదేవి, స్థానిక ప్రముఖులు అలజంగి శ్రీనివాసరావు, కొల్లేపల్లి రాజు, భీమవరపు పాపారావు, ఈదుపిల్లి దుర్గాప్రసాద్, చలమాల నాగు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగిగా సత్యనారాయణ సేవలు అభినందనీయం : మున్సిపల్ కమిషనర్ విజయ సారథి



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మున్సిపల్ కార్యాలయ ఉద్యోగిగా చెరకువాడ సత్యనారాయణ ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమైనవి అని మున్సిపల్ కమిషనర్ బి విజయ సారథి అన్నారు. పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో 1984లో ఎంఎంఆర్ గా ఉద్యోగ ప్రవేశం చేసి, అంచలంచెలుగా ఎదుగుతూ కార్యాలయ సభార్డినేట్ ఉద్యోగ స్థాయికి చేరుకుని మంగళవారం సాయంత్రం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన పదవీ విరమణ అభినందన సభకు మున్సిపల్ కమిషనర్ విజయ సారథి అధ్యక్షత వహించి మాట్లాడారు. సత్యనారాయణ తన విధి నిర్వహణలో ఎవరిని నొప్పించకుండా, తన 39 ఏళ్ల సర్వీసులో ప్రజల మన్నలను పొందారని మాజీ కౌన్సిలర్లు టిడిపి నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చెట్టి బాబుతో సహా పలువురు వక్తలు సత్యనారాయణ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ,వీర వెంకటలక్ష్మి తాయారు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సత్యనారాయణ మాట్లాడుతూ తన విధి నిర్వహణలో తనకు సహకారం అందించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనాన్ని ప్రకాష్, బేరం రాంబాబు, బత్తుల కుమారి, కొరగింజలు రవి, సిరిగినీడి శివాజీ, టిపిఓ వీరబ్రహ్మం, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని బాధితులకు వ్యాపారి కర్పూరపు గోపాలకృష్ణ సహాయం



ప్రజాభూమిప్రతినిధి - వేలేరుపాడు

మండలంలోని చిగురుమామిడి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన నాలుగు కుటుంబాలకు ప్రముఖ వ్యాపారి కర్పూరపు గోపాలకృష్ణ పలు రకాల సహాయాలను అందించారు. కుటుంబం ఒక్కంటికి 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.

## చిగురుమామిడి అగ్ని ప్రమాద కుటుంబాలకు సిపిఐ సహాయం



ప్రజా భూమి ప్రతినిధి - వేలేరుపాడు

మండలంలోని చిగురుమామిడి గ్రామంలో అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన కుటుంబా లను బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో సిపిఐ నాయ కుల బృందం పరామర్శించి, ప్రతి కుటుంబా నికి వెయ్యి రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం అందించారు. ఊహించని అగ్ని ప్రమాదం వలన నాలుగు కుటుంబాలు కట్టు బట్టలతో రోడ్డున పడడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు అమ్మడం వలన వచ్చిన నగదు, ఇంట్లో వస్తువులతో సహా కాలి బూడిదవడంతో బాధిత కుటుం బాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. అగ్నిమా పక కేంద్రం అందుబాటులో లేకపోవడం ప్రమాదానికి మరింత కారణమైందన్నారు. పూరిల్లు ఎక్కువగా ఉన్న ఈ మండలంలో అగ్నిమాపక కేంద్రం ఎంతో అవసరం అన్నారు. ఇంత ప్రమాదం సంభవించిన ప్రభుత్వం నుండి నేటికీ ఎటువంటి సహాయం అందకపోవటం సరైన విధానం కాదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆయా కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్, మండల కార్యదర్శి బాడిశ రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, కొప్పుల నాగరాజు, బేతి కిషోర్, తాటి దుర్గారావు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు డిమాండ్




ప్రజా భూమి ప్రతినిధి - బుట్టాయగూడెం

కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామికంగా అమలుకు పూనుకున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా బుట్టాయిగూడెంలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాల అమలు చేయాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ, 36 కోట్ల మంది కార్మిక వర్గం ఫిబ్రవరి 12న సమ్మె చేపట్టినప్పటికీ, లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి తేదీ నుండి అమలు చేయాలనే కేంద్రప్రభుత్వ నిర్ణయం చాలా బాధాకరం అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి, నాలుగు లేబర్ కోడ్లగా మార్చి, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక వర్గానికి నష్టం కలిగించే విధానాలను అనుసరిస్తుందని మండిపడ్డారు. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా 2026 ఫిబ్రవరి 12న 36 కోట్ల మంది కార్మిక వర్గ సమ్మె చేశారని అన్నారు. కనీసం కార్మిక సంఘాలతో సంప్రదింపులు చేయకుండా ప్రజాస్వామిక పద్ధతులు పాటించకుండా, కోట్లాదిమంది కార్మికుల నిరసన గళన్ని పట్టించుకోకుండా నియంతృత్వ పోకడతో ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు లేబర్ కోట్లను అమలుకు పూనుకోవడం దుర్మార్గం అని అన్నారు. చరిత్రలో కార్మిక హక్కులను కాల రాసిన వారు చరిత్రహీనులయ్యారని గుర్తు చేశారు. వెంటనే లేబర్ కాడ్స్ లను రద్దు చేసి,29 కార్మిక చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులు పని ప్రదేశాలలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమనికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ మద్దతు పలికారు. సిఐటియు మండల కన్వీనర్ తెల్లం రామలక్ష్మి, కె.పుష్ప, వెంకాయమ్మ, మంగతాయారు, తులసి, సుధ తదితరులు హాజరయ్యారు.

## అపరాల రైతులు ఆందోళన

- కొనుగోలు నిబంధనల పట్ల రైతులు ఆగ్రహం..
- రైతుల నుండి పెసర, మినుములు వెంటనే కొనుగోలు చేయాలి.
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్..



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

అపరాలు కొనుగోలు నిబంధనల పట్ల, కొనుగోలు ఆలస్యం పట్ల బుధవారం ఏలూరు శివారు సుంకరివారి తోట రైతు సేవా కేంద్రం వద్ద అపరాల రైతులు ఆందోళన చేశారు. అధికారుల తీరు పట్ల ఆగ్రహం చేశారు. రైతు సేవా కేంద్రం వద్దకు తీసుకువచ్చిన పంట రోజులు తరబడి ఇక్కడే ఉండిపోవడం వలన ఆ పంటను కాపలాకు రాత్రులు,పగలు ఇక్కడే పడిగాపులు పడాల్సి వస్తోందని, రైతుల ఇబ్బందులు అర్థం చేసుకోకుండా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోందని అపరాల రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం ముందు ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. రైతు సేవా కేంద్రం వద్దకు తీసుకు వచ్చిన పంటను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం అక్కడికి వచ్చిన మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తో సంప్రదింపులు జరుపగా పెసర పంటను వెంటనే గోడౌన్స్ కు తరలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకవైపు కొనుగోలు టార్గెట్ పూర్తయిందని గత కొన్ని రోజులుగా కొనుగోలు నిలిపివేయడంతో అపరాల రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతులు పండించిన పెసర,మినుము పంటలను పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు నిబంధనలతో రైతులను ఇబ్బందులు గురి చేయడం తగదన్నారు. ఇప్పటికే తగిన దిగుబడులు రాక, పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి అపరాల రైతులు నష్టపోయారని చెప్పారు. అపరాల కొనుగోలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శిక్షణా కార్యక్రమంకు అందరూ హాజరు కావాలి

### సంఘ అధ్యక్షులు బసవరాజు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు ఆడియో వీడియో టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు మానెం బసవ రాజు అధ్యక్షతన ఈరోజు స్థానిక లాకు దిగువ కొత్త పేటలోని గోడౌన్ వద్ద జరిగింది. బసవరాజు మాట్లాడుతూ టెక్నాలజీ పరంగా రోజురోజుకు పెరుగుతున్న పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ముందుండాలి అని అలాగే విధిగా ట్రైనింగ్ ప్రోగ్రామ్లకు సమయం కేటాయించాలని, ఈనెల 16, 17 తేదీలలో ప్రభుత్వం వారిచే పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరంలో జరిగే స్కిల్ డెవలప్మెంట్ వారి టీవీ టెక్నీషియన్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం కు అందరూ హాజరువాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వట్టి శ్రీనివాస్ ట్రెజరర్ బత్తుల నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు, కేదారేశ్వర రావు, నంబూరి పుల్లయ్య, ఎన్ వెంకటరత్నం బాండింగ్ శంకర్, ఐరెడ్డి ఏసుబాబు, బ్రహ్మాజీ, మిక్సీ నాగరాజు, బండి కృష్ణ, శక్తేశ్వరరావు, కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలపై కట్టుదిట్టమైన చర్యలు



ప్రజా భూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడు డివిజన్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టినట్లు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న తెలిపారు. డివిజన్లోని అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు గమనించినట్లయితే సంబంధిత మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్కు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అందిన ఫిర్యాదులపై తక్షణ స్పందనతో సంబంధిత అధికారుల ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనంగా, సబ్ కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నం. 08656-232717 కు కూడా సమాచారం అందించవచ్చని పేర్కొన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు పర్యావరణానికి మరియు ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నందున ప్రజలు బాధ్యతతో వ్యవహరించి వాటి నియంత్రణలో సహకరించాలని కోరారు.

## చిత్రలేఖనంలో గోల్డ్, సిల్వర్ పతకాలతో ఆగిరిపల్లి విద్యార్థుల ఘనత



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

డ్రీమ్ యంగ్ ఆర్ట్ సంస్థ నిర్వహించిన 13వ జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని గౌరవాన్ని సాధించారు. ఈ పోటీలలో ఐదుగురు విద్యార్థులు బంగారు పతకాలు, నలుగురు విద్యార్థులు వెండి పతకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పులి పుష్పలత విజేతలకు పతకాలు మరియు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. డ్రాయింగ్ ఉపాధ్యాయులు కె.ఎస్. రవికుమార్ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించగా, ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని రవికుమార్‌తో పాటు విద్యార్థులను అభినందించారు.

## బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ కట్టుబాటు

–మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు పట్టణంలోని గొడుగువారి గూడెంలో చేనేత కార్మికులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమానికి రూ.150 కోట్లతో 6.40 లక్షల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. మగ్గం కార్మికులకు 200 యూనిట్లు, హ్యాండ్లూమ్ కార్మికులకు 500 యూనిట్ల విద్యుత్ రాయితీలు కల్పిస్తున్నామని చెప్పారు. బీసీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, వివిధ వృత్తుల వారికి రాయితీలు, పెన్షన్లు పెంచుతూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజల జీవనోపాధి మెరుగుపర్చడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రఘునాథ స్వామి సన్నిధిలో నితిన్ కృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలోని స్వయంభు శ్రీశ్రీ రఘునాథ స్వామి వారి ఆలయంలో నితిన్ సాయి కన్స్ట్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ప్రశాంతంగా జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలు మేరకు మరియు రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష భాస్కర్ సూచనల మేరకు పెన్షన్ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ జమాల్ ఖాన్ .బుధవారం చింతూరు మండలం చింతూరు సచివాలయం నందు, నిమ్మలగూడెం,శబరీ ఒడ్డు,వేగితోట(బండారిగూడెం), పోతనపల్లి, రత్నపురం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసాస పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పెన్షన్ దారులు, వికలాంగులు, వృద్ధులు వితంతువులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జీ ఓబిళ్ళనేని నర్సింహారావు, షేక్ జానీ,కట్ట శంకర్ వైస్ ప్రెసిడెంట్ పొదిలి రామారావు కో క్లస్టర్ ఎంపీడీవో శ్రీనివాస్ దొర సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం సత్యదేవుని దర్శించుకున్న కాకినాడ జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి–అన్నవరం



కాకినాడ జిల్లా కలెక్టర్ హరింధర్ ప్రసాద్ బుధవారం అన్నవరం పుణ్య క్షేత్రాన్ని సందర్శిం చారు. తన సతీమణితో క్షేత్రానికి చేరుకున్న కలెక్టర్ దంపతులకు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వెంద్ర త్రినాధరావు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ దంపతులు శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మంటపంలో వేద పండితులు కలెక్టర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ వెంద్ర త్రినాధరావు కలెక్టర్‌ను దుశ్శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదాలను అందజేశారు.

# నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ప్రజాభూమి, ప్రతినిధి–విఆర్.పురం.

మండలంలోని పలు గ్రామాల్లో నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని, అధికారులు కూటమి నాయకుల చేతుల మీదుగా బుధవారం లబ్ధిదారులకు అందించారు. మండలంలోని విఆర్ పురం గ్రామం దారా కుమారి కి కొత్తగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరు అయిన పేంక్షన్ని టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయి కృష్ణ, ఎంపీడీవో ఇమ్మానియేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా తుమ్మిలేరు,



పోచవరం గ్రామంలో నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే రేకపల్లి పంచాయతీ శుద్ధగూడెం, ఉమ్మడివరం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, వాణిజ్యవిబాగాపు అధ్యక్షులు బిరక సూర్యప్రకాష్, పంచాయతీ అధ్యక్షులు సోడి. వెంకటరమణ మూర్తి, సచివాలయం సిబ్బంది మల్లం వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ విహెచ్ఓ పీసం నాగరాజు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాయం రామారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అచ్చిరాజు, సీనియర్ నాయకులు గంగరాజు, అప్పాజీ, రాము, అంజన్ రావు, పండు, వినోద్, సచివాలయం కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు చేయూత.. మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

చేనేతకు చేయూతనిచ్చి మామూలు మగ్గాలకు 200 యూనిట్లు ఎలక్ట్రిక్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . ఈమేరకు బుధవారం పేదలకు సేవలో భాగంగా స్వామి నగర్ గంగనాపల్లి కొవ్వాడ తదితర గ్రామాల్లో పెన్షన్ పంపిణీ



కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రలో చేనేత కార్మికులకు ఏ విధమైన భరోసా ఇచ్చారో దాన్ని ఇప్పుడు కచ్చితంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిందని తెలియజేశారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి దివ్యాంగులకు బాసటగా నిలిచారని, చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ సారిధ్యంలో అనేక పంచాయతీ సంస్కరణలు తీసుకురావటం సుమారు రెండు లక్షల 50 వేల ఇల్లు నిర్మించి పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చారని తెలియజేశారు .ఎంతోమందికి లబ్ధి చేకూరేలా సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంఅమలు చేస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలియజేశారు కార్యక్రమంలో రమణ రాజీవ్ నాగబాబు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం సబ్ డివిజన్లో సెక్షన్ 30 అమలు.

## రామచంద్రపురం ఇంచార్జి డిఎస్పీ ప్రసాద్.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లుగా రామచంద్రపురం ఇంచార్జి డిఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ పేర్కొన్నారు.ఈమేరకు విషయాన్ని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఎప్రిల్ 1 వ తేది నుండి 30వ తేదీ వరకు అమల్లో ఉంటుందని అన్నారు.రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు పోలీస్ స్టేషన్ల పరిధిలో గల ప్రాంతాలకు ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు.వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలు లేదని, అటువంటివి జరపడానికి రామచంద్రపురం పోలీసు సబ్ డివిజన్ ఎస్ డిపివో వద్ద ముందుగా అనుమతి పొందాలని పేర్కొన్నారు.ఈ విషయాన్ని ఆయా చోట్ల అందరూ గమనించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ఎప్పటిలాగే అందరూ సహకరించాలని డిఎస్పీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.




# పన్నుల వసూళ్లలో అమలాపురం సరికొత్త రికార్డు

## కమిషనర్ నిర్మల్ కుమార్‌ను ఘనంగా సత్కరించిన కాంట్రాక్టర్ అల్లాడి వెంకటరమణ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం మున్సిపాలిటీ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. పన్నుల వసూళ్లలో జిల్లాలోనే నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ సమర్థవంతమైన నాయకత్వంలో, యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో ఈ అరుదైన విజయం సాధ్యమైంది. అమలాపురం మున్సిపాలిటీని ప్రగతి పథంలో నిలుపుతూ, వసూళ్లలో అగ్రస్థానంలో నిలబెట్టిన కమిషనర్ నిర్మల్ కుమార్ ని క్లాస్–1 కాంట్రాక్టర్ అల్లాడి వెంకటరమణ ఘనంగా




సత్కరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసిన ఆయనను, దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా అల్లాడి వెంకటరమణ మాట్లాడుతూ.ఒక మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే ఆదాయ వనరులు పటిష్టంగా ఉండాలి. కమిషనర్ నిర్మల్ కుమార్ పర్య వేక్షణలో అమలాపురం మున్సిపాలిటీ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణం. అధికారుల అంకిత భావం, ప్రజల సహకారం వల్లే ఈ ఘనత దక్కింది. మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకుంటున్నానని ఆయన కొనియడుతూ అమలాపురం పట్టణ అభివృద్ధికి అధిక ఆదాయం తోడ్పడు తుందని, ఇదే ఉత్సాహంతో మున్సిపల్ సిబ్బంది మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు,

## కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు ఈ నెల 10 వరకు గడువు పెంపు

–సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

ప్రజా భూమి ప్రతినిధి–అమరావతి

రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2026 -- 27 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరణ ఏప్రిల్ 1వ తేదీతో ముగిసిందని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈ నెల 10 వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేయనివాళ్లు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తున్నట్లు తెలిపారు. https://apkgbv.apcfss.in/ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 7993329115, 7075039990 నంబర్లు పని వేళల్లో సంప్రదించాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించాలని కోరారు.

## రాష్ట్ర అభివృద్ధి తో పాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వం...

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్తిపాడు మండలం, ఒమ్మంగి గ్రామంలో వృద్ధులకు, వితంతువులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ కొద్దిసేపు లబ్దిదారులతో మాట్లాడారు. సకాలంలో పింఛన్లు అందుతున్నాయా అని వారిని అడిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాకు అన్ని సక్రమంగా అందుతున్నాయని అందరూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఆంధ్ర ప్రదేశ్‌కు శాశ్వత రాజధాని

- భవిష్యత్తులోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం.
- రాష్ట్రం పట్ల, రాష్ట్ర ప్రజల పట్ల జగన్ కు ఏమాత్రం అవగాహన లేదు
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సవరణ చట్టం లోక్ సభలో ఆమోదం పొందడంతో రాజధాని రైతుల త్యాగాలకు సరైన న్యాయం జరిగిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వాడపాలెంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. అమరావతి విషయంలో జగన్ విధానాలను తూర్పారబట్టారు. ప్రపంచంలో ఎక్కడైనా రాజధాని అవసరం లేదన్న నాయకుడు ఉన్నాడా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పై ఉన్న నమ్మకంతో రాజధానికి ఒక్క రూపాయి కూడా పెట్టుబడి లేకుండా వేల మంది రైతులు స్వచ్ఛందంగా భూమిని అందించారని, వైసిపి హయాంలో పాడు పెట్టకుండా ఆ భూమిని అభివృద్ధి చేసి ఉంటే ఎన్నో కంపెనీలు వచ్చే ఉండేవని, యువతకు ఉపాధి దక్కేదన్నారు. నాడు రాష్ట్రానికి బంగారు బాతులాంటి అమరావతిని చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మరలా ఆ రాజధానికి పునరుద్ధరణ చేసి అభివృద్ధి చేస్తుంటే పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. జగన్ మాటలు వింటుంటే అతన్ని అర్జెంటుగా మానసిక వైద్యులకు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో పొరపాటున పిచ్చి తుగ్లక్ లు ఎవరు వచ్చినా అమరావతికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మరింత పటిష్టమైన చట్టబద్ధత కల్పించాలని మల్టీ నేషనల్ కంపెనీలు సైతం కోరుతున్నాయని దానికి తగినట్లుగా నేడు బిల్లు పాస్ అయిందన్నారు. రాజధాని మరలా మార్చలేమా? అసెంబ్లీలో తీర్మానం



పెట్టలేమా? అంటూ జగన్ మాట్లాడుతున్నారని, జగన్‌కు అసలు రాష్ట్ర ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల ఏమాత్రం అయినా బాధ్యత ఉందా? అని ప్రశ్నించారు. మావిగన్ పెట్టాలని ఏదేదో పనికిమాలిన ప్రతిపాదనలు తేవడం చూస్తుంటే ఇక భవిష్యత్తులో ఎన్నటికీ అధికారంలోకి రాలేమని, ప్రజలు అధికారంలోకి రానివ్వరని తెలిసి మతిభ్రమించి ఈ విధంగా మాట్లాడుతున్నారని అర్థమవుతుందన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ నేతృత్వంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో అమరావతిలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, 16 జాతీయ సంస్థలకు శంకుస్థాపన జరిగి హడ్కో,కాగ్, పోస్టల్ వంటి కేంద్ర సంస్థలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. రేపు రాజ్యసభలో అమరావతి చట్ట సవరణ బిల్లు పాసయ్యాక రాష్ట్రపతి సంతకం చేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశాక అమరావతిని ఎవ్వరూ కదల్చలేరని తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి మాత్రమే ఉంటుందని అమరావతి శాశ్వత రాజధాని అని నొక్కి వక్కాణించారు. భవిష్యత్తులో సైతం కూటమి ప్రభుత్వం మరలా మరలా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలకు ఇప్పటికే వైసీపీ విధానాలు అర్థమయ్యే అని గత చేదు అనుభవాల్ని వారు ఎన్నటికీ మర్చిపోరన్నారు.

# నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

- ఉచిత విద్యుత్తుతో నేతన్నలకు మేలు.
- ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం.
- రూ.150 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 1,04,488 చేనేత కుటుంబాలకు చేయూత.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

నేతన్నల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపే విధంగా, చేనేత మగ్గాల వారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సరఫరా చేయడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో నేతన్నలకు ఎంతో మేలు కలుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే బండారు కేతరాజుపల్లిలో చేనేత కార్మికుల ఇంటికి వెళ్లి వారితో మాట్లాడారు. ఈ పథకంతో రాష్ట్రవ్యాప్తంగా రూ.150 కోట్లతో లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. మరమగ్గాల వారికి నెలకు రూ.1800 వరకు ఆదా అవుతుందన్నారు. కొత్తపేట



నియోజకవర్గంలో సుమారు 16 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. నేతన్నల నేస్తం కూడా త్వరలో అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారని ఆయన అన్నారు. వృత్తినే నమ్ముకుని పనిచేస్తున్న పేద చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ఈనాడు ఉచిత విద్యుత్, ఇతరత్రా సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా వారి పురోభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. ఇటువంటి మంచి పథకాలతో నేతన్నలకు అండగా నిలుస్తున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**ప్రజభూమి :పీలేరు**



గుర్రంకొండ మండలం తరిగొండ గ్రామం నందు పీలేరు శాసనసభలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. తరిగొండ గ్రామంలో ఇంటింటికి వెళ్లి దివ్యాంగులు, పక్షపాత బాధితులు, వితంతువులు, వృద్ధులకు పింఛన్లు అందజేశారు.కార్యక్రమంలో గుర్రంకొండ ఎంపీడీవో ,సచివాలయ సిబ్బంది మరియు టిడిపి మండల అధ్యక్షుడు నాయిని జగదీష్, మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్, ఐటీడీపీ రంజిత్, చలమారెడ్డి, ఎల్లుట్ల మురళి, తరిగొండ నౌషాద్ అహ్మద్, కొత్తపల్లి శేఖర ,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## ఏకల పల్లె క్వారీ వద్ద ఈతకు వెళ్లి 10వ తరగతి విద్యార్థి అదృశ్యం




**విద్యార్థి కోసం గాలింపు చర్యలు చేపడుతున్న లక్కిరెడ్డిపల్లె అగ్నిమాపక సిబ్బంది**

**ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య**

రాయచోటి పట్టణం మాసాపేటకు చెందిన జాబిద్ అనే 10 వ తరగతి విద్యార్తి ఉదయం 10వ తరగతి పరీక్ష అనంతరం తోటి విద్యార్థులతో కలసి రాయచోటి వేంపల్లి జాతీయ రహదారి మార్గంలోని ఏకిలపల్లె పై భాగంలో ఉన్న క్వారి వద్ద ఈతకు వెళ్లిన జాబిద్ అనే విద్యార్థి గల్లంతయినట్లు తోటి విద్యార్థులు, స్థానికులు తెలిపారు. ఫైరోజ్, మాబోర్ఘున్ ల కు ముగ్గురు పిల్లలు మధ్యలో పిల్లవాడు జాబిద్.మాసాపేట ఎస్ ఆర్ ఆర్ జడ్పీ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. పిల్లవాడి ఆచూకీ కోసం గాలింపు చర్యలో అగ్నిమాక సిబ్బంది తలమునకలై ఉన్నారు. తల్లిదండ్రులు బంధువులు పిల్లవాడి ఆచూకీ కనిపించకపోవడంతో శోక సంద్రంలో మునిగిపోయారు.

## మండల సర్వసభ్య సమావేశం

**– ప్రజా సమస్యలపై చర్చ**

**ప్రజాభూమి, వేంపల్లె**



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని వైఎస్సార్ సభాభవనంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని జడ్పీటీసీ మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి, ఎంపీడీవో కుళాయమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. ఎంపీటీసీలు మణిగోపాల్ రెడ్డి, కటిక చంద్ర, రహంతుల్లా ఖాన్, భారతి తదితరులు తాగునీటి కొరత, పట్టణంలోని రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ అంతరాయం వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై స్పందించిన అధికారులు త్వరితగతిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి పట్టణానికి పాపాఘ్ని నది నుంచి తాగునీటిని సరఫరా చేయడానికి ప్రణాళిక రూపొందించబడినట్లు. సుమారు 300 పైపులు, 40 గేటువాల్వులు అవసరమని సాంకేతిక నిపుణులు సూచించినట్లు తెలిపారు. ఈ పనులకు దాదాపు రూ.10 లక్షల వ్యయం అవుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అంచనా వేశారని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో త్వరలోనే పనులు ప్రారంభించి తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సూచించారు. సభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షురాలు షేక్ మెహతాజ్, రమణమ్మతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ పనులు వేగవంతం చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి

**కలెక్టర్ నిశాంత్ కుమార్**

**ప్రజాభూమి బ్యూరో మదనపల్లి**



అన్నమయ్య జిల్లాలో రూ.2370 కోట్ల వ్యయంతో జలజీవన్ మిషన్ పథకం కింద అమలవుతున్న మొదటి దశ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించి పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా పెద్దమండెం మండలం కలిచెర్ల గ్రామం వద్ద నిర్మాణంలో ఉన్న 24 వేల కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ గ్రిడ్ సంపు (రిజర్వాయర్) పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ నాణ్యత, పనుల వేగం, సాంకేతిక ప్రమాణాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగుతున్నాయా లేదా అన్న దానిపై ప్రత్యేక దృష్టి సారించారు.అధికారులు కలెక్టర్‌కు వివరించిన ప్రకారం, కడప జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకుని గుర్రంకొండ వరకు సరఫరా చేయడం జరుగుతుందని, అక్కడ శుద్ధి చేసి పీలేరు నియోజకవర్గానికి పంపిణీ చేస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రాజెక్టులో భాగంగా వెలుగులు రిజర్వాయర్ నుంచి రాయచోటి నియోజకవర్గానికి నీటి సరఫరా జరుగుతుందని వివరించారు. రెండవ దశలో మదనపల్లి, పుంగనూరు నియోజకవర్గాలకు కూడా తాగునీటి సరఫరా విస్తరించబడుతుందని తెలియజేశారు.ఇప్పటివరకు దాదాపు 100 కిలోమీటర్ల పైప్‌లైన్ కొనుగోలు (ప్రొక్యూర్‌మెంట్) పూర్తయ్యిందని, తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలో 45 కిలోమీటర్ల పైప్‌లైన్ వేయడం పూర్తయిందని అధికారులు తెలిపారు. గాలివీడు వద్దనే పైపుల తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల పనులు మరింత వేగవంతం అవుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టులోని అన్ని పనులను సమాంతరంగా పూర్తి చేయాలని, ఎక్కడా ఆలస్యం జరగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా మౌలిక వసతులు కల్పించాలన్నారు.ప్రాజెక్టు నిర్దేశించిన కాలపరిమితిలోగా పూర్తయ్యేలా చర్యలను వేగవంతం చేయాలని, ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి ఇంటికి కులాయి ద్వారా శుద్ధి చేసిన తాగునీరు అందించే సంకల్పం నెరవేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సతీష్ కుమార్, డిఈలు, ఏఈలు, తహసీల్దార్, ఎంపీడీవో మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా ఎంపీ అవినాష్ రెడ్డి

### ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయం

**– ఉప మండలాధ్యక్షుడు బాబాషరీఫ్**

**ప్రజాభూమి, వేంపల్లె**



పార్లమెంటు ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయమని వేంపల్లి ఉప మండలాధ్యక్షుడు బాబా షరీఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాబాషరీఫ్ మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి సేవలు ప్రజల అభివృద్ధి దిశగా మరింత ప్రభావవంతంగా కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా సమర్థంగా ప్రస్తావిస్తూ, జిల్లాకు అవసరమైన నిధులు మరియు అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా అవినాష్ రెడ్డి ఎన్నిక కావడం జిల్లాకు గర్వకారణమని, దీనివల్ల అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, రైతులు, విద్యార్థులు, యువత, పేద ప్రజల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని బాబాషరీఫ్ ఆకాంక్షించారు.

## జిల్లాలో 2,53,336 మందికి రూ.107.75 కోట్లు విడుదల

**ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**ప్రజాభూమి ప్రతినిధి:-అనకాపల్లి:**



ప్రతి లబ్దిదారునికి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు సక్రమంగా అందేలా పంపిణీ పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం ఉదయం అనకాపల్లి మండలం, 84వ వార్డ్, పెరుగు బజారులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని లబ్దిదారుల ఇంటికి వెళ్లి పించన్లు అందించారు. పెన్షన్లు పంపిణీ విధానంపై ఆరా తీసి సక్రమంగా సకాలంలో అందుతున్నది, లేనిది లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న పెన్షన్లు పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో మొత్తం 2,53,336 మంది లబ్ధిదారులకు రూ.107,75,70,500 పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనకాపల్లి జోన్‌తో పాటు రెండు మున్సిపాలిటీలు మరియు 24 గ్రామీణ మండలాల్లో ఉదయం 5 గంటల నుంచే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. శతశాతం పెన్షన్లు పంపిణీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రోజెక్టు డైరెక్టరు కె.శచీదేవి, జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి, 84 వ వార్డు కార్పొరేటర్ నీలంశెట్టి చిన్న తల్లి తదితరులు పాల్గొన్నారు.

## కడపలో పారిశుద్ధ్య కార్యక్రమాలను స్వయంగా పరిశీలించిన కమిషనర్

**కమిషనర్ రాకేష్ చంద్ర**

**ప్రజా భూమి, కడప సిటీ :**



కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నేడు ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు విచ్చేస్తున్న భక్తుల సౌకర్యార్థం నగరంలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈసందర్భంగా ఎయిర్‌పోర్ట్ నుండి కడప నగర శివారు వరకు ప్రధాన రహదారులు, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రత, చెత్త తొలగింపు, తాగునీటి సదుపాయాలు వంటి అంశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. పండుగ సందర్భంగా నగరాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.అదేవిధంగా నేడు నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కమిషనర్,స్థానికశాసనసభ్యులు ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి తో కలిసికడపనగరపరిధిలోని 2వ డివిజన్ ఉక్కాయిపల్లి వార్డులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా, సమయానికిపెన్షన్లుఅందిస్తున్నామని తెలియజేసారు
నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

## కడప నగరంలోని ముత్తురాస్ పల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే మాధవి రెడ్డిఆకస్మిక తనిఖీ..

**ప్రజా భూమి, కడప సిటీ**



కడప విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు కడప నగరంలోని ముత్తురాస్ పల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌ను ఆమెఆకస్మికంగాసందర్శించారు.ఈసందర్భంగాపాఠశాలలో అమలవుతున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' ఆమె స్వయంగా పరిశీలించారు. వంట గదిని, భోజన నాణ్యతను ఆమె తనిఖీచేసిఎమ్మెల్యేవిద్యార్థులతో మాట్లాడి. భోజనం ఎలా ఉంది,మెనూ ప్రకారం పెడుతున్నారా,అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన ఆమె, విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం, పరిశుభ్రత లోపించడంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, తాగునీటి వసతిపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడి అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు.ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు.

## ఎన్‌హెచ్-71 ఫ్లైఓవర్ సమస్యపై స్పందించిన ఎంపీ మిధున్ రెడ్డి

**-కృతజ్ఞతలు తెలిపిన మండల వైసీపీ నాయకులు**

**ప్రజాభూమి :పీలేరు**




కలికిరి సమీపంలో ఉన్న ఎన్‌హెచ్-71 ఫ్లైఓవర్ వద్ద పట్టణానికి తగిన ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు లేక స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిధున్ రెడ్డి కి మండల వైసీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ కు కలికిరి పట్టణం వెళ్లడానికి రావడానికి కనెక్టివిటీ రోడ్డు లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక నాయకుల ప్రజల అభ్యర్థన మేరకు ఎంపీ మిధున రెడ్డి కలికిరి ప్రజల సమస్యలను సమర్థంగా పరిష్కరించేందుకు కేంద్ర రహదారి మరియు రవాణా శాఖ మంత్రి గట్కారికి అధికారికంగా విజ్ఞప్తి చేయడం హర్షనీయమని అన్నారు.ఈ సందర్భంగా గుట్టపాలెం సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ కలికిరి ప్రజల రాకపోకలకు అత్యవసరమైన ఈ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకునేలా కృషి చేసిన ఎంపీ కి మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని, ఎంపీ మిధున్ రెడ్డి చొరవతో కలికిరి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించుకోవాలి

**– శ్రీవర్షిత ఎంటర్ ప్రైజెస్ ని ప్రారంభించిన జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి**


**ప్రజాభూమి, వేంపల్లె**



వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక గండిరోడ్డులో శ్రీవర్షిత ఎంటర్ ప్రైజెస్ (ఎరువుల అంగడి)ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన ఎరువుల అమ్మకాలను చేపట్టాలని, ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు విక్రయించాలని, పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీవర్షిత ఎంటర్ ప్రైజెస్ యజమానులు సతీష్ కుమార్ రెడ్డి, శివారెడ్డి లు జడ్పీటీసీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణా రెడ్డి, సింగిల్ విండో సొసైటీ మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసి ప్రదీప్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట నారాయణ రెడ్డి, గంగాధర్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బేతపూరి గాయత్రీ కి నివాళులు అర్పించినచింతల

**ప్రజభూమి :పీలేరు**



బుధవారం పీలేరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి కె.వి పల్లి మండలం తూపల్లి గ్రామం కొత్తపల్లి నందు బేతపూరి గాయత్రి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఅయన వెంట మండల కన్వీనర్ ముప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి,సర్పంచ్ ఆనందరెడ్డి మాజీ సర్పంచ్ పోతిరెడ్డి ఆనందరెడ్డి కార్యకర్తలు ఉన్నారు

## ముల్లేటి వెంకటరావు సేవలు భేష్

**ప్రజాభూమి ప్రతినిధి,విజయనగరం**



విజయనగరం జిల్లా..ఎల్. కోట ప్రభుత్వం ఏర్పాటు చేసిన ౫4 మార్గదర్శ ఎల్ కోట లో జరిగిన ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్.కోట ఎమ్మెల్యే....... జాయింట్ కలెక్టర్.... ఇప్పటివరకు స్వచ్ఛందంగా రాష్ట్రవ్యాప్తంగా చేతివృత్తులు అంతరించిపోకుండా కాపాడుతూ మహిళలకు చేతి పనుల పై శిక్షణ కల్పించి వారి ఇంటి వద్దనే ఉపాధి పనులు కల్పిస్తున్నందుకు. ఎంవిఆర్ మాట్లాడుతూ ఇలా చేయడం వల్ల రాష్ట్రంలో కొంత జీవనోపాధి సమస్యను కాపాడుకోవచ్చు, ఇలా రాష్ట్రంలో కొంత పేదరికం నివారించుకోవచ్చు అని తెలియజేశారు. ఇందుకు గాను ఎస్ కోట ఎమ్మెల్యే ఖ. లలిత కుమారి , జాయింట్ కలెక్టర్, ప్రభుత్ అధికారులు, గ్రామ పెద్దలు ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్స్ అధినేత మొల్లేటి వెంకటరావుని అభినందిస్తూ సన్మానించి ప్రోత్సహించడం జరిగింది.

## విశాఖ అభివృద్ధికి.. ప్రజల సంక్షేమానికి కంకణబద్ధుడినై పనిచేస్తా...

**జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం**



జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కంకణబద్ధుడినై పని చేస్తానని, ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా, అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. నూతన కలెక్టర్ గా బుధవారం మధ్యాహ్నం తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధి తన ప్రాధాన్యతగా ఉంటుందని స్పష్టం చేశారు. విశాఖపట్నం రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశానికి కూడా కీలకమైన ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నగరమని అన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కట్టుబడి ఉన్నానన్నారు. ముఖ్యంగా ఐటీ, పరిశ్రమలు, డేటా సెంటర్లు, టూరిజం రంగాల్లో మరింత పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమతుల్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా శాయశక్తులా పని చేస్తానని ఉద్ఘాటించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని వేగంగా పరిష్కరించడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ప్రాంతాన్ని సందర్శించి, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తానని చెప్పారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం, పోర్టు ఆధారిత అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ వంటి అంశాలు విశాఖపట్నం అభివృద్ధికి కొత్త దిశను తీసుకువస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాలను సమర్థంగా వినియోగించుకుని జిల్లాను రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో పనిచేస్తూ పారదర్శకత, సమర్థతతో పరిపాలన అందించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, అందరూ కలిసి విశాఖపట్నాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.తాను ఆంధ్రావాడినేనని, తన స్వస్థలం నెల్లూరు అని, అమ్మానాన్నా ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే అని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు వివిధ హోదాల్లో సేవలందించానని, తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో సబ్ కలెక్టర్ గా, ఐటీడీఏ పీవోగా, మున్సిపల్ కమిషనర్ గా, జాయింట్ కలెక్టర్ గా పని చేసినట్లు వివరించారు. అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా, ఫైనాన్స్, కమిర్షియల్ టాక్స్, ఇండస్ట్రీస్ విభాగాల్లో సేవలందించానని చెప్పారు. విశాఖ జిల్లాకు రావటం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా అని అభిషిక్త్ కిశోర్ అన్నారు.నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**సీఎంఓ కార్యాలయం మరియు పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలి**

**రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**ప్రజా భూమి ప్రతినిధి:-అనకాపల్లి**

జిల్లాలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను




జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భూముల తాలూక తాజా పరిస్థితులను తెలుపుతూ నివేదికలు సమర్పించాలని, సంక్లిష్ట పరిస్థితులకు సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీ, రీ సర్వే, వెబ్ ల్యాండింగ్ పోర్టింగ్, తదితర అంశాలపై నిర్వహించాల్సిన విధి విధానాల గురించి ప్రస్తావించారు. మ్యుటేషన్ల ప్రక్రియలో జాప్యాన్ని నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 30 ప్రకారం అందరికీ ఇల్లు కార్యక్రమంపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సీఎంఓ కార్యాలయం నుండి మరియు పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులపై అధికారులు స్వయంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. 22–ఊ పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చీఎ-5 నకు ఆనుకొని ఉన్న భూములను గుర్తించాలని తెలిపారు. కోర్టు కేసుల విషయంలో అధికారుల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చౌక ధరల దుకాణాలు, పెట్రోలు బంకులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చౌక ధరల దుకాణాలకు మహిళలు పిల్లలు వచ్చినట్లయితే ముందుగా వారికి సరుకులు పంపిణీ చేయాలని, మంచి నీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని, గ్యాస్ ఏజెన్సీలలో ముందస్తు బుకింగ్స్ లేకుండా చూడాలని, గ్యాస్ సిలిండర్లను డోర్ డెలివరీ ద్వారా మాత్రమే అందజేయాలని, గ్యాస్ గోడౌన్ వద్ద ఎటువంటి డెలివరీలు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గనులు క్వారీలపై అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో ఫైర్ క్రాకర్ యూనిట్ల కు సంబంధించిన తనిఖీ నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, అనకాపల్లి నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారులు వివి రమణ, షేక్ ఆయేషా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సర్వే శాఖ ఏడీ, డీఎస్ఓ, పలువురు తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, పలువురు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.